ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
16-8-2023 బుధవారం సంపుటి : 29 సంచిక : 197, పేజీలు : 12 వెల : 6.50

పెట్రోలు స్టేషన్‌లో పేలుడు: 276మంది మృతి 9లో
టిటిడి ఉద్యోగులకు త్వరలో ఇళ్ల స్థలాలు 11లో



అశేష జనసందోహాన్ని ఉద్దేశించి ఎర్రకోటనుంచి స్వాతంత్ర్యదినోత్సవ ప్రసంగం చేస్తున్న ప్రధాని మోడీ

## మళ్లీ వస్తా.. భారత్ 'పవర్' చూపిస్తా

2047కు అభివృద్ధి చెందిన దేశంగా ఇండియా

రూ. 15 లక్షలకు చేరనున్న తలసరి ఆదాయం

కొవిడ్ కాలంలో ప్రపంచానికే స్నేహితుడయ్యాం

వచ్చే ఐదేళ్లు స్వర్ణకాలం

అమృత్ కాల్ ఇక కర్తవ్య కాల్..

ఎర్రకోట స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రజల ఆశీస్సులతో మళ్లీ అధికారంలోకి వస్తామని, భారత్‌ను ప్రపంచంలోని మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా నిలిపేందుకు ఖచ్చితంగా కృషిచేస్తామని ప్రధానిమోడీపేర్కొన్నారు. 2014లో మార్పు తెస్తామన్న హామీతో గెలిపించారని, పనితీరు ఆధారంగా 2019లో మళ్లీ గెలిపించారని, ఇపుడు ప్రగతి నివేదికతో 2024లో మళ్లీ అధికారంలోకివస్తామని మోడీ అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎర్రకోట బురుజునుంచి ప్రధానిమోడీ జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆర్థికవ్యవస్థను పరిపుష్టిచేయడంతోపాటు ఈశాన్యరాష్ట్రం మణిపూర్‌లోజరిగిన అల్లర్లను సైతం కట్టడిచేస్తామని, మణిపూర్‌లో శాంతియుత వాతావరణం తెస్తామని అన్నారు. అంతేకాకుండా పట్టణ ప్రాంత నిరుపేదలు, చేతివృత్తులు, మహిళలకు కొత్త పథకాలను కూడా ప్రకటించారు. ≫2

గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్త పథకం 'మాతృత్వ వందన యోజన' 10లో

సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం కొత్త పథకం 'విశ్వకర్మ యోజన' 10లో

పంద్రాగస్టు ప్రధాని ప్రసంగానికి వెళ్లని ఖర్గే 11లో



మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రసంగిస్తున్న సిఎం జగన్

## గ్రామస్వరాజ్య దిశలో సాగుతున్న ఏపి

స్వాతంత్ర్య సమరమే అందుకు స్ఫూర్తి

పెత్తందారీ వర్గాలపై పేదల విజయం సాధించేదాకా యుద్ధమే

నాలుగేళ్లలో డిబిటి ద్వారా రూ.2.31కోట్ల లబ్ధి

వైద్య, ఆరోగ్యశాఖలో విప్లవాత్మక సంస్కరణలు

2025 జూన్‌కల్లా పోలవరం పూర్తి

77వ స్వాతంత్ర్య వేడుకల్లో సిఎం జగన్

**విజయవాడ, ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** పేదరికాన్ని, అంటరాని తనాన్ని ప్రోత్సహించే పెత్తందారీ వర్గాలపై స్వాతంత్రోద్యమ స్ఫూర్తి యుద్ధం సాగిస్తూనే ఉంటామని ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా అడ్డుకోవడం, వారికి మంచి విద్యా అవకాశాలు కల్పించడం. సంక్షేమ పథకాలను అందించడం వంటి కార్యక్రమాలను అడ్డుకోవడం అంటరానితనంగానే భావించాలన్నారు. ఆ రకంగా వ్యవహరిస్తున్న కుటిలశక్తులపై పేదలు గెలిచే వరకు తమ పోరాటం సాగుతుందన్నారు. పేదరిక నిర్మూలన దిశలో తమ అడుగులు ముందుకు పడుతూనే ఉంటాయన్నారు 2025 జూన్‌నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తామన్నారు. భావస్వేచ్ఛలేనిదే స్వాతంత్ర్యానికి అర్థం లేదన్న రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ అత్యంత భారీ విగ్రహం విజయవాడలో ఆవిష్కరిస్తామన్నారు. రాజ్యాంగ నిర్మాణ ఆవిర్భావం రోజున అంబేద్కర్ విగ్రహం ఆవిష్కృతమవుతుందన్నారు. భారత స్వాతంత్ర్యదినోత్సవ 77వ వేడుకలు మంగళవారం విజయవాడ ఇందిరాగాంధీ నగరపాలక క్రీడామైదానంలో వేడుకగా జరిగాయి. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముఖ్యమంత్రి సాయుధ దళాల గౌరవ వందనం స్వీకరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించే శకటాలను తిలకించారు. స్వాతంత్ర్య సమరయోధులను గుర్తు చేసుకున్నారు. స్వాతంత్ర్యానికి, ప్రజాస్వామానికి, రాజ్యాంగానికి సమానత్వానికి ఆచరణలో అర్థం చెపుతూ రాష్ట్ర అభివృద్ధిపథంతో ముందడుగు వేస్తున్నామని సగర్వంగా చెబుతున్నామని ముఖ్యమంత్రి జగన్ అన్నారు. రాజ్యాంగం పట్ల అపారగౌరవంతో నాలుగేళ్ళలో తమ పరిపాలనలో పేదరిక నిర్మూలన లక్ష్యంగా అన్ని వర్గాలకు సమన్యాయం చేసేవిధంగా ముందుకు సాగుతున్నామన్నారు. ఎన్నికల ప్రణాళికను పవిత్ర గ్రంథంగా తమ ప్రభుత్వం భావించిందన్నారు. 99.05శాతం హామీలను అమలు చేసామన్నారు. 50నెలల్లో డీబీటీ ద్వారా రూ. 2.31 కోట్లు లబ్ధిచేసామన్నారు. 2.6లక్షల మందికిపైగా శాశ్వత ఉద్యోగాలు భర్తీ చేశా ≫2



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అభివాదం చేస్తున్న సిఎం జగన్



## సుప్రీం 'ప్రాంతీయ' తీర్పులు భేష్

సిజెఐ చంద్రచూడ్‌ను అభినందించిన ప్రధాని

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి జాతినుద్దేశించి ప్రసంగించిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై ప్రశంసలు కురిపించారు. తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి అనువాదం చేస్తూ కోర్టు తీసుకున్న నిర్ణయాన్ని కొనియాడారు. ఈ వేడుకలకు అతిథిగా హాజరైన భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ మోడీ ప్రశంసలకు స్పందించారు. అభినందనపూర్వకంగాప్రధానికి నమస్కారం ≫2

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా 'ఎట్ హోమ్'

స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా గవర్నర్ ఇచ్చిన తేనీటి విందుకు హాజరైన సిఎం జగన్, హైకోర్టు సిజె జస్టిస్ ధీరజ్‌సింగ్, డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి, తదితరులు

హాజరు కాని చంద్రబాబు, పవన్

**విజయవాడ.ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీం తేనీటి విందును ఏర్పాటు చేసారు. మంగళవారం సాయంత్రం రాజభవన్‌లో ఎట్‌హోమ్ పేరిట జరిగిన ఈ కార్యక్రమానికి ఏపీ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి హాజయ్యారు. సతీమణి భారతీరెడ్డితో కలిసి వచ్చిన సీఎం దంపతులకు గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ సాధారంగా స్వాగతం పలికారు. గవర్నర్ అబ్దుల్ నజీరు గవర్నర్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మొదటిసారి నిర్వహించిన ఈ తేనేటి విందు కార్యక్రమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యన్నారాయణ, రాష్ట్రమంత్రులు ధర్మాన ప్రసాదరావు, జోగి రమేష్, చెల్లుబోయిన వేణు, ఎంపీ బాలశౌరి, ఎంఎల్ఏ మల్లాది విష్ణు, భారతీయ జనతాపార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధ్రేశ్వరి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విశాఖ పర్యటన కారణంగా ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ఈ కార్యక్రమానికి హాజరుకాలేకసోయారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ వస్తారని ప్రచారంజరిగినా ఆయన రాలేదు. వైకాంగ్రెస్ ఎంఎల్ఏలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి, డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి సమాచారశాఖ కమిషనర్ తుమ్మా విజయకుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టర్ కస్తూరిబాబు, అధికార భాషా సంఘం అధ్యక్షుడు పి. విజయబాబు, ఏపీ మీడియా అకాడమీ అధ్యక్షుడు కొమ్మినేని శ్రీనివాస్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సీఎం జగన్‌తో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ కొద్దిసేపు ముచ్చటించిన తరువాత గవర్నర్ తేనీటి విందు ≫2



ఎట్ హోమ్‌లో సీఎం జగన్,గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, హైకోర్టు చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ హైకోర్టు ఆవరణలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యారు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 77ఏళ్ళ సుదీర్ఘకాలంలో స్వేచ్ఛా భారతం అనేక విజయాలు సాధించిందన్నారు. భారత రాజ్యాంగం భారత స్వాతంత్ర్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. రాజ్యాంగంలో వివిధ నిబంధనలు, ప్రాథమిక హక్కులు మన ప్రజా స్వామ్య వ్యవస్థ మనుగడకు ఆధారంగా నిలిచాయన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో మన న్యాయ వ్యవస్థ నుండి అనేక మంది తమ వంతు పాత్రను పోషించారన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థ పరిపుష్టం కావడానికి న్యాయవ్యవస్థ కీలక పాత్ర వహిస్తుందన్నారు. రాజ్యాంగాన్ని గౌరవించుకోవడాన్ని మనం లక్ష్యంగా పెట్టుకోవాల్సిన అవసరం గుర్తించాలన్నారు. ప్రజల హక్కుల పరిరక్షణ న్యాయవ్యవస్థ కీలంకంశంగా స్వీకరించాలన్నారు. స్వాతంత్ర్య ఉద్యమం స్ఫూరితో నేటి యువత శక్తివంతమై భారత్ నిర్మాణానికి సంసిద్ధం కావాలన్నారు. హైకోర్టు అడ్వకేట్ జనరల్ ఎస్. శ్రీరామ్, బార్ కౌన్సిల్ అధ్యక్షులు ఘంటా రామారావు తదితరులు ఈ కార్యక్రమంలో ≫2

## త్వరలో జనసేన 'ప్రజాకోర్టు'



అధికారంలోకి రాగానే కొత్తపథకాలకు జాతీయ నాయకుల పేర్లు పెడతాం

రాజ్యాంగ సూత్రాలు పాటించని సిఎం జగన్

స్వాతంత్ర్య వేడుకల్లో పవన్ కల్యాణ్

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వచ్చే ఎన్నికల్లో జగన్‌రాకపోతే పథకాలు ఆగిపోతాయేమో. సంక్షేమం నిలిచిపోతుందేమో అనుకోవద్దని, ఇంతకంటే అద్భుతమైన సంక్షేమ పథకాలు ఉంటాయని తప్ప ఏ పథకం ఆగిపోదని, జాతినాయకులు పేర్లతో సరికొత్త పథకాలు అములు చేస్తామని జనసేన అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అమరావతిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ వీరమహిళల మావేశంలో పవన్ ప్రసగించారు. విశాఖ పర్యటనలో ఉండగా ఓ 60 ఏళ్ల ఒంటిరి మహిళ ఓ కాగితం పట్టుకుని తన వద్దకు వచ్చారని, ఆమె రెల్లి సామాజికవర్గానికి చెందిన మహిళ అని చెప్పిందన్నారు. ఇంటికి దిక్కుగా ఉన్న కొడుకును అన్యాయంగా హత్యచేశారంటే కొన్ని చిత్రాలు చూపించారని పేర్కొన్నారు. దీనిపై పోలీసులు పట్టించుకోవటంలేదని, మరోపక్క స్పందన కార్యక్రమంలో ఫిర్యాదుచేసిన జిల్లా అధికారులు ఎవరూ స్పందించలేదని చెప్పిందన్నారు. అలా ఓ తల్లి వేదన తీర్చలేని అధికారం ఉన్నా ఒక్కటే, లేకున్నా ఒక్కటే అన్పించిందన్నారు. మీకు 151 సీట్లు 22ఎంపి స్థానాలు ప్రజలు ఇచ్చినా ఓ తల్లి గుండె ఘోష వినపడనపుడు అధికారం ఉండి ఎందుకు దండగ అన్పించిందన్నారు.

**ఎక్కడికి వెళ్లినా జగన్‌లాంటివాళ్లు ఉంటారు:** కవి శ్రీ కేశవరెడ్డి కథలో రాము రాముడుండాడు. రాజ్యముండాది అన్నట్టుగా దేశంలో ఎక్కడికి వెళ్లినా జగన్‌లాంటి మనుషులు కన్పిస్తూనే ఉంటారన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగన్ వస్తే మేం ఇక్కడి నుంచి పారిపోతాం..ఉండలేం అని నాకు చెప్పుకుని బాధపడేవారే ఎక్కువ కన్పిస్తారని అన్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు, డాక్టర్లు, ఇలాభిన్న వర్గాల వారు జగన్ పరిపాన అస్తవ్యస్థంగాఉందని, బతకటానికి భయపడే పరిస్థితులు వచ్చేస్తాయని మదనపడుతుంటారని అన్నారు. ఓ నది ఈ నేల విడిచి ≫2

## బెజవాడలో 144 సెక్షన్

ఛలో విజయవాడకు అనుమతి లేదన్న వైనం

హాజరైన వారిపై కేసులు నమోదు

**విజయవాడ క్రైం,ఆగస్టు 15,ప్రభాతవార్త:** బెజవాడలో 144వ సెక్షన్ అమల్లో ఉందని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఈ నెల17న విద్యుత్ ఉద్యోగుల పోరాట కమిటీ ఛలో విజయవాడకు పిలునిచ్చిందని దానికి అనుమతిలేదని, ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని, ఎస్మా చట్టప్రకారంచర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. మీడియాసమావేశంలో ఆయన మాట్లాడుతూ బెజవాడలో 144వ సెక్షన్, పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని, విద్యుత్ సౌధ, బిఆర్టీఎస్ రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక సిసి కెమేరాలను ఏర్పాటు చేసామన్నారు. నగర వ్యాప్తంగా 3వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసామని, ఇప్పటికే విద్యుత్ సంఘ నేతలకు నోటీసులు అందచేసామన్నారు.

## భారత్ వృద్ధికి ఐదు వ్యూహాలు

మాజీ సిఎం చంద్రబాబు

**విశాఖపట్నం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఐదు వ్యూహాలు అవలంభిస్తే ప్రపంచాన్ని భారతదేశం ముందుండి నడిపించగలదని, ప్రపంచాభివృద్ధిలో తెలుగువారు ప్రధానపాత్ర పోషిస్తారని మాజీ ముఖ్యమంత్రి, టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు బలంగా విశ్వసించారు. స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖపట్నం పోర్టు సిటీలోని ఎంజిఎం పార్క్‌లో యువత, మేధావులు, మహాసభల సమక్షంలో తనకు ఇష్టమైన విన్-2047 డాక్యుమెంట్‌ను ఆవిష్కరించిన చంద్రబాబు భారతదేశం ప్రపంచంలోనే మూడో అతిపెద్ద దేశంగా అవతరించనుందని అభిప్రాయడ్డారు. ఆర్థికవృద్ధిలో ఇతర రంగాలలో ≫2





రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మంగళవారం న్యూఢిల్లీలోని నేషనల్ వార్ మెమోరియల్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం


ప్రధాని మోడీ మంగళవారం న్యూఢిల్లీలోని మహాత్మా గాంధీ సమాధి రాజ్‌ఘాట్‌వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

# గ్రామస్వరాజ్య దిశలో సాగుతున్న ఏపి

>> మన్నారు.ఆక్వా జోన్లలో ఉన్న రైతులకు రూపాయిన్నరకే విద్యుత్తు ఇస్తున్నామన్నారు.పాలరైతుల కోసం పాలవెల్లువ కార్యక్రమం తీసుకొచ్చామన్నారు.పాలధర లీటరుకు రూ.10 నుంచి రూ.22 వరకు పెంచినట్లు తెలిపారు.పేదలకు అసైన్డ్‌భూములు,లంకభూములు అందించామన్నారు.పరిపాలనలో అట్టడుగు సామాజిక వర్గాలకు అవకాశాలు కల్పించామన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాలకు 72శాతం వరకు మంత్రి పదవులు ఇచ్చామన్నారు.స్పీకరుగా బీసీకి,శాసనమండలి ఛైర్మన్‌గా ఎస్సీని నియమించినట్లు చెప్పారు. గాంధీజీ ఇచ్చిన అహింస,శాంతి సందేశాన్ని భగత్‌సింగ్,సుభాష్ చంద్రబోస్ సాహసాన్ని, టంగుటూరి,అల్లూరి,పింగళి త్యాగ నిరతిని,లక్షలాది మంది సమరయోధుల బలిదానాన్ని గుర్తు చేస్తూ మన జాతీయ జెండా ఎగురుతుందన్నారు.ఈ జెండాకు రాష్ట్ర ప్రజల తరుపున సెల్యూట్ చేస్తున్నామన్నారు..స్వాతంత్ర పోరాటానికి నిలువెత్తు రూపం జాతీయ జెండా అన్నారు.మన తెలుగువారు పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ జెండా భారతీయులగుండె అన్నారు..జాతీయ జెండా మన స్వాతంత్రానికి.అతి పెద్ద ప్రజాస్వామ్యానికి ప్రతీక అన్నారు. సార్వభౌమత్వానికి, ఏకత్వానికి,దేశభక్తికి,మన ఆత్మగౌరవానికి చిహ్నమన్నారు.అలీనవాదం, మితవాదం,విప్లవవాదం, అహింస విధానంతో వాదాలకు భిన్నంగా నేతలంతా జాతీయ స్ఫూర్తితో దేశ స్వేచ్ఛ కోసం శ్రమించారన్నారు. వారందరికి స్మరించుకోవాలన్నారు.శాంతియుత పోరాటం భారత దేశానికి కాకుండా ప్రపంచ మానవాళికి మహోన్నత చరి త్రగా,తిరుగులేని స్ఫూర్తిగా కలకాలం నిలిచే ఉంటుందని చెప్పారు.ఇంత సుదీర్ఘ స్ఫూర్తిదాయక ఉద్యమం అనంతరం కుడా రా ష్ట్రంలో ఇంత పూర్వం వ్యక్తి స్వామ్యం,ఆందుకు అను కూల మాధ్యమాలు వ్యవహరించాయన్నారు.మంచి చేయాల్సిన నేతలు,ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన మాధ్యమాలు గతి తప్పాయన్నారు.నదేవ్వరు ఊహించనిదన్నారు.అణచివేత, శ్రమదోపిడి, ప్రశ్నించే హక్కు లేకుండా చేయడం రాష్ట్రంలో గతంలో చోటు చేసుకున్నాయి.అయితే గత నాలుగేళ్లలో ప్రశ్నించే హక్కును,అవసరత కోరే అవకాశం కల్పించిందన్నారు.పెత్తందారితనాన్ని నియంత్రించడం జరిగిందన్నారు. ప్రతి గడప.గడపకు సంక్షేమాన్ని అందిస్తున్నారు.అవినీతి లేని పారదర్శక పరిపాలన ప్రజలకు మరింత దగ్గరకు తీసుకుని వెళ్ళేందుకు రాష్ట్ర స్థాయిలో పరిపాలన వికేంద్రీకరణ తమ లక్ష్యమని సీఎం జగన్ స్పష్టం చేశారు.ప్రజాస్వామ్య కల్పించిన హక్కులకు అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ రాష్ట్రంలో సుపరిపాలనను అందిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.వ్యవసాయరంగానికి 1.27లక్షలకోట్లు వ్యయం చేస్తున్నామన్నారు. నాలుగేళ్ల క్ష గ్రామ సచివాలయాల్లోగాని,ఇతర ప్రభుత్వరంగ సంస్థల్లోగాని భారీగా శాశ్వత ఉద్యోగాలను ఇచ్చామన్నారు. ఔట్‌సోర్సింగ్,కాంట్రాక్ట్ పద్దతిలో భారీగా ఉద్యోగాలను అందించామన్నారు.వైద్యఆరోగ్యశాఖలో 50వేల వరకు ఉద్యోగాలు ఇచ్చామన్నారు. రాష్ట్రంలో పరిపాలనా సౌలభ్యం కోసం జిల్లాల పునర్విభజన చేసి అనేక ఫలితాలను సాధిస్తున్నామన్నారు. ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల సంక్షేమమే ధ్యేయంగా మూడేళ్లపాలన సాగిందన్నారు.హక్కులు అందరికి సమానంగా ఉండాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామన్నారు. అనేక కారణాలతో ఆర్థికంగా,సామాజికంగా వెనుకబడిన ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ వర్గాల వారు మంచి భవిష్యత్తు ఉండాలని,వారిలో ఆత్మవిశ్వాసం నింపాలని కోరుకున్నారన్నారు. న్యాయబద్ధంగా రావాల్సిన వాటా రావాలని కోరుకున్నారన్నారు.గత ప్రభుత్వ బకాయిలన్ని చిరునవ్వుతో చెల్లించా మన్నారు..స్వాతంత్ర్యం ప్రాణావాయువులాంటిదని మహాత్మాగాంధీ గాంధీజీ తెలిపారన్నారు. నామినేటేడ్ పదవులు ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ మహిళలకు కేటాయించామన్నారు. వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకుని వచ్చామన్నారు.రూ.అయిదు లక్షలలోపు ఆదాయం వున్న అందరికి ఆరోగ్యశ్రీ వర్తింపజేసామన్నారు.నిత్యావసర వస్తువులు సెపె ్టంబరు నుంచి పోర్టిఫైడ్ బియ్యం రాష్ట్ర మంతటా డోర్‌డెలవరీ చేస్తామన్నారు.రాష్ట్ర నీటి ప్రయోజనాల విషయంలో రాజీపడడం జరుగదన్నారు.ఉత్తరాంధ్ర సుజల స్రవంతి,పల్నాడు కరువు నివారణ పథకం,రాయలసీమ కరువు నివారణ ప్రాజెక్టులు త్వరలో ప్రారంభిస్తామన్నారు.ఈ సంవత్సరం ఆరు ప్రధాన ప్రాజెక్టులు వంశధార ఫేజ్-2,వంశధార,నాగావళి అనుసంధానం చేస్తామన్నారు.వెలుగొండ ఫేజ్-1,అవుకు టన్నెల్-2,సంగం బ్యారేజీ,నెల్లూరు బ్యారేజ్‌లను త్వరలో పూర్తి చేస్తామన్నారు.పరిపాలనా వ్యవస్థలో పూర్తిగా మార్పులు తీసుకుని రావడం ద్వారా రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం అమలు మంచిఫలితాలను ఇస్తోందన్నారు.. అనుహ్యంగా గ్రామీణ ప్రాంత స్వరూపం మారుతుందనా న్నరు.ప్రజల అవసరతలకు అనుగుణంగా అన్ని సేవలు,సదుపాయాలు అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయన్నారు.పరిపాలనా వ్యవస్థను ప్రజల వద్దకే తీసుకుని వెళా ్ళమనా న్నరు.ప్రతి రెండువేల జనభా కలిగిన గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేసామన్నారు.ప్రభుత్వ పథకాలు,అన్ని రకాల సంక్షేమ సేవలను ప్రజల గడపవద్దకే తీసుకుని వెళ్ళా మన్నారు.అవినీతిలేని, పారదర్శకత ఉన్న ఓ గొప్ప వ్యవస్థను సృష్టించామన్నారు.అర్హులైన అందరికి సంతృప్త స్థాయిలో ప్రభుత్వ పథకాలు,సేవలు అందిస్తున్నామన్నారు..ఏడాది తిరుగక ముందే దాదాపు నాలుగు లక్షల ఉద్యోగాలు కల్పించామన్నారు.గ్రామ సచివాలయాల్లో 500ల వరకు కీలక సేవలు అందుతున్నాయన్నారు. ఆరోగ్యశ్రీ నెట్ వర్క్ ఆస్పత్రులకు గత ప్రభుత్వం చెల్లించాల్సి బకాయిలన్నింటిని చెల్లించామన్నారు.పొరుగు రాష్ట్రాల ఆస్పత్రుల్లోను ఆరోగ్యశ్రీ సేవలను అందించే విధంగా చర్యలు తీసుకున్నామన్నారు.ఒక అడుగు ముందుకు వేసి,దేశచరిత్రలో ఎక్కడా లేని విధంగా ఆరోగ్య ఆసరా కార్యక్రమం ద్వారా ఆరోగ్యశ్రీ కార్యక్రమం ద్వారా చికిత్స పొంది ఇళ్ళకు వెళ్ళిన రోగులకు రూ.అయిదువేలు ఆర్థిక చేయూతను అందిస్తున్నామన్నారు.దీర్ఘకాలిక రోగులకు రూ.10వేలు ఇస్తున్నామన్నారు.గ్రామాల్లో,వార్డుల్లో విలేజీ/వార్డు క్లినిక్‌లను అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు.ఈ క్లినిక్కులో నిరంతరం వైద్యసేవలు అందుబాటులో వుంటాయన్నారు.24గంటల పాటు ఇక్కడ ఒక ఎఎన్ఎం అందుబాటులో ఉంటారన్నారు.ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యుల పర్యవేక్షణలో ఉండే ఈ క్లినిక్‌లో 56రకాల మందులు అందుబాటులో ఉండటమేకాకుండా,ఇవి రిఫరల్ ఆస్పత్రులుగాను వ్యవహరిస్తాయన్నారు.రాష్ట్రంలో


ఉత్తమసేవలకు పోలీసు అధికారికి పతకం అందిస్తున్న సిఎం జగన్

టెలిమెడిసిన్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచా ్చమన్నారు.దీని ద్వారా ప్రజలకు ఇంటి వద్దకే మందులు అందుబాటులోకి వస్తాయన్నారు.చిన్న మిస్ట్‌కాల్ టెలిమెడిసిన్ సెంటరు నెంబరు 14410కి ఇస్తే చాలు తిరిగి అక్కడ వైద్యబృందం ఫోన్ చేసి అవసరమైన వైద్య సలహాలు ఇస్తారన్నారు.24గంటల లోపుగా అవసరమైన మందులను అందజేస్తారన్నారు.మహిళల భద్రత కోసం దిశ చట్టాన్ని తీసుకొచ్చామన్నారు.18 దిశ పోలీసు స్టేషన్లను ఏర్పాటు చేసామన్నారు కేవలం 21రోజుల వ్యవధిలో దిశచట్ట ్టం కింద స్త్రీలకు వ్యతిరేకంగా జరిగే నేరాలను నియంత్రించేందుకు వీలుగా నిందితులపై చర్యలు తీసుకుంటున్నామన్నారు. దిశ యాప్‌పే 1.25లక్షల మంది అక్కచెల్లెమ్మలు డౌన్‌లోడ్81వేల మం చేసుకున్నారు,31వేలకుపైగా కేసులు ఈ యాప్‌ద్వారా పరిష్కారం అయ్యాయన్నారు,చేనేత కార్మికులకు రూ.24వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు.82లక్షలమంది విద్యార్థులకు చేయూతగా 45లక్షల మందికిపైగా తల్లులకు అమ్మఒడి పథకం వారి బ్యాంకు ఖాతాల్లో రూ.15వేలు చొప్పున జమచేసామన్నారు. భారత్ ఏర్పడిన కొత్తలో ఆహర కొరతను ఎదుర్కొందన్నారు.ఇప్పుడు వాటిని అధిగమించి 150 దేశాలకు ఆహర ధాన్యాలు అందిస్తోందన్నారు.స్వాతం త్ర్యం నాటికి 18శాతం సాగుభూమికి నీరందితే ఇప్పుడు 49 శాతం సాగుభూమికి నీరందుతుందన్నారు.రాష్ట్రంలో గత నాలుగేళ్ళ సమగ్ర,సమ్మిళిత అభివృద్దిని సాధించిందన్నారు.50 నెలల తమ ప్రభుత్వ పాలనలో గ్రామ స్వరాజా ్యనికి అర్ధంతెచ్చామన్నారు. గ్రామ,వార్డు సచివాలయ వ్యవస్థను తీసుకుని వచ్చామన్నారు. మూత పడిన చిత్తూరు డెయిరీతో పాటు సహకార సంఘాలకు జీవం పోసామన్నారు, భూవివాదాలకు ఆస్కారం లేకుండా రైతన్నకు మంచి చేస్తున్నామన్నారు1.54 లక్షల ఎస్టీ రైతులకు 3.23 లక్షల ఎకరాల్లో పట్టాలు ఇచ్చామన్నారు.పరిపాలన వికేంద్రీకరణ మంచిఫలితాలను అందిస్తుందన్నారు.జిల్లాల విభజన ప్రజలకు మంచి చేస్తుందన్నారు.రాజధానుల విషయంలోను మూడు ప్రాంతాలకు హక్కుదారులుగా చేస్తామన్నారు.ఈ జాతీయ ఉత్స వాల్లో అగ్నిమాపకదళ సిబ్బంది ప్రదర్శన పత్యేక ఆకర ్షణగా నిలిచింది.సాయుధ దళాల విన్యాసాలు,విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.ఉత్స వాల్లో భాగంగా ప్రత్యేకంగా అలకరించిన వాహనంలో జాతీయ పతాక ఉత్స వాలు జరిగిన ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో సీఎం జగన్ పర్యటించి ప్రజలను ఉత్తేజ పరిచారు.

# భారత్ 'పవర్' చూపిస్తా

>> మళ్లీ వచ్చే ఆగస్టు 15రోజున ఇదే ప్రాంతంనుంచి తమ ప్రభుత్వం చేపట్టిన ప్రగతి నివేదికను దేశప్రజలకు వివరిస్తామని మోడీ పేర్కొన్నారు. దేశంలో 140 కోట్లమంది తనను ప్రేమించారని, తన హామీలు సంస్కరణలు, పనితీరు, పరివర్తనం ద్వారా 2019లోనే చూపించామన్నారు. మార్పుతెస్తానన్న హామీతోనే మీముందుకు వచ్చానని అన్నారు. వచ్చే ఐదేళ్లపాటు స్వర్ణకాలమని 2047 నాటికి భారత్‌ను అభివృద్ధిచెందిన దేశంగా మార్చేందుకు ఇదే మంచి యుగమని మోడీ పేర్కొన్నారు. భౌగోళిక స్వరూపం, ప్రజాస్వామ్యం, భిన్న వైవిధ్యం సమిష్టిగా దేశ కలలను సాకారంచేస్తాయని, భారత్ ప్రజల కలలు నిజంచేసేందుకు ఈ మూడు కీలకమైనవన్నారు. పేదరిక నిర్మూలనలో తమ ప్రభుత్వం అవిరళ కృషిచేయడంవల్లనే 13.5 కోట్లమంది నిరుపేదలకు విముక్తి లభించిందని అన్నారు.

2047లో దేశం వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునేవేళ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందన్నారు. నేటి అమృత్‌కాల్ ఇకపై కర్తవ్యకాల్ అని బాధ్యతలను గుర్తుచేసే కాలమని పేర్కొన్నారు. వచ్చే ఐదేళ్లు మరింత కీలకమైనవని దేశ ఆకాంక్షలను నెరవేర్చేందుకు సరైన సమయమన్నారు. తమ ప్రభుత్వం కీలక నిర్ణయాల్లో దేశం ఫస్ట్ నినాదంతోనే ముందుకువచ్చిందన్నారు. పన్నుచెల్లింపుదారులు చెల్లించే ప్రతి సొమ్మును వారి సంక్షేమానికే ఖర్చుచేసేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. అవినీతి, వంశపారంపర్యం, బుజ్జగింపుధోరణులకు దూరంగా ఈ మూడు దుష్టశక్తులను దరిచేరనీయకుండా పాలించామని ఆయన పేర్కొన్నారు. ప్రధాని తన ప్రసంగంలో మూడు గ్యారంటీలనుప్రకటించారు.

వచ్చే ఏడాదికి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారతామని, ఇళ్లనిర్మా ణానికి సులువుగా రుణపరపతి, 25 వేల జన ఔషధి కేంద్రాల ఏర్పాటు వంటివాటికి హామీ ఇచ్చారు. స్వయంసహాయక బృందాల్లోని మహిళలు మరింత ఆర్థిక స్వయం సమృద్ధిసాధించేవిధంగా మారుమూల గ్రామాలకుసైతం అభివృద్ధి, సంక్షేమ కార్యాచరణను తీసుకువెళుతు న్నామని, రెండుకోట్లమంది అక్కాచెల్లెళ్లలో ఆర్థిక సాధికారత కల్పించేదిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుంద న్నారు. తమ విధానాలు స్పష్టమని, స్వచ్ఛమైన పారదర్శకమైన సర్వతోముఖాభివృద్ధి మాకర్తవ్యమని అన్నారు. ప్రాంతీయ భాషలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తామని ఉన్నత విద్యను కూడా ప్రాంతీయభాషల్లో భోధించేందుకు వీలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. సుప్రీంకోర్టు తన తీర్పులను ప్రాంతీయ భాషల్లోకి తర్జుమా చేయడం ఎంతో అభినందించాల్సిన అంశంఅని ప్రశంసించారు. తమ ప్రభుత్వం ఇప్పటికే సహకార మంత్రిత్వ శాఖను ఏర్పాటుచేసిందని, సమిష్టితత్వంతోనే సహకారం వస్తుందన్నారు. విశ్వకర్మల సంక్షేమానికి గాను వచ్చేనెలలోనే విశ్వకర్మ యోజన పేరిట 13 వేల కోట్లతో కొత్తపథకం ప్రారంభిస్తున్నామన్నారు. వారిలో సాంప్రదాయ నైపుణ్యాన్ని మరింత మెరుగుపరుస్తామన్నారు. క్షురకులు, స్వర్ణకారులు, రజకులు వంటి వారి కులవృత్తుల్లో స్వయం సమృద్ధి సాధన దిశగా కృషిచేస్తామన్నారు. కొవిడ్‌కాలంలో ఇతర దేశాలకు సైతం సహాయకారిగా నిలిచిందని భారత్ ప్రపంచదేశాల మిత్రుడని పేర్కొన్నారు. సొంతదేశంపైనే కాకుండా కొవిడ్ తర్వాత అందరిదీ ప్రపంచం అందరికీ ఆరోగ్యం అన్నధోరణితో ముందుకువెళ్లిందని, కొవిడ్‌కాలంలో ప్రపంచానికి మిత్రుడుగా పనిచేసిందని గుర్తుచేసారు. 2047 నాటికి ప్రపంచంలోనే అభివృద్ధిచెందిన దేశంగా మారడంతోపాటు వందవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలనాటికి దేశంలో తలసరి ఆదాయం 15 లక్షలకుపెరిగేవిధంగా భారత్ కార్యాచరణను అమలుచేస్తుందని ప్రకటించారు.




మంగళవారం స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా పోలీసుల గౌరవ వందనం స్వీకరిస్తున్న సిఎం జగన్

## ఉల్లాసంగా.. ఉత్సాహంగా 'ఎట్ హోమ్'

>> కు హాజరైన ప్రతి ఒక్కరిని దగ్గరకు వచ్చి పలుకరించారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా కూర్చుకున్నారు. గవర ్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు పుష్పగుచ్ఛాని ్న అందించి అభినందనలు తెలిపారు. అనంతరం సీఎం జగన్, చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాగూర్ దంపతులతో కలిసి విందుకు ఉపక్రమించారు. జాతీయ గేయాలాపనతో ఆరంభమైన ఎట్‌హోమ్ కార్యక్రమం జాతీయగీతాలాపనతోనే ముగిసింది. ఎట్ హోమ్‌లో సీఎం జగన్, విపక్షనేతలు పరస్పరం పలుకరించుకుంటారని భావించారు. సీఎం జగన్ గవర్నర్‌తో ఉంటే. మిగిలిన వారంతా వేర్వేరుగానే కూర్చున్నారు.

## తీర్పులు భేష్

>> చేశారు. ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవి ష్కరించిన తర్వాత ప్రధాని మోడీ దేశ ప్రజల నుద్దేశించి సుదీర్ఘ ప్రసంగంచేశారు. ఈ సంద ర్భంగా ప్రాంతీయ భాషల ప్రాముఖ్యతను గురు ్తచేస్తూ సుప్రీంకోర్టు నిర్ణయాన్ని ప్రస్తావించారు. 'ప్రాంతీయ భాషల ప్రాముఖ్యత పెరుగుతోంది. మా తృభాషలో బోధనకు మా ప్రభుత్వం ప్రాధాన్యమి స్తోంది. సుప్రీంకోర్టు కూడా తమ తీర్పు ప్రతులను ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంచేందుకు నిర్ణయం తీసుకుంది. ఇందుకు సుప్రీంకోర్టుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నా' అని మోడీ సర్వోన్నత న్యాయస్థానంపై ప్రశంసలు కురిపించారు. ప్రధాని వ్యాఖ్యలకు అక్కడే ఉన్న సిజెఐ స్పందిస్తూ, అభినందన పూర్వకంగా నమస్కారం చేశారు. సుప్రీంకోర్టులో తీర్పు ప్రతులు ఇక ప్రాంతీయ భాషల్లోనూ అందుబాటులో ఉంటాయని ఈ యేడాది ఆరంభంలో సిజెఐ జస్టిస్ డి.వై. చంద్రచూడ్ ప్రకటించిన విషయం తెలిసిందే. కృత్రిమ మేధ సాయంతో ఇంగ్లీష్‌లోఉన్న తీర్పు కాపీలను ప్రాంతీయ భాషల్లోకి అనువదిస్తున్నారు. అలా ఇప్పటివరకు దాదాపు 9500 కాపీలను హిందీ సహా పలు భాషల్లోకి అనువదించారు. సుప్రీంకోర్టు ఇప్పటివరకు ఇచ్చిన దాదాపు 35వేల తీర్పు కాపీలను ఇతర భాషల్లోనూ అందుబాటులోకి తేవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు గతంలో సిజెఐ వెల్లడించారు. ప్రస్తుతం హిందీతో పాటు ఒడియా, గుజరాతీ, హిందీ, తెలుగు, అస్సామీ, పంజాబీ, నేపాలీ తదితర భాషల్లోకి అనువదిస్తున్నారు.

## హైకోర్టులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

>> ప్రసంగించారు. వారు తమ ఉపన్యాసాల్లో సుస్థిర భారత ప్రజాస్వామ్య వ్యవస్థకు న్యాయ వ్యవస్థ అందిస్తున్న సహకారం అపూర్వ మైన ద న్నారు. జాతీయ పతాక ఆవిష్క రణకు ముందు జస్టిస్ దీరజ్ సింగ్ ఠాకూర్ పోలీసులు గౌరవ వందనం చేసారు.

# భారత్ వృద్ధికి ఐదు వ్యూహాలు

>> దేశ దశాబ్దమని నిపుణులు అంటున్నారు. మనం దానిని భారతదేశ శతాబ్దంగా మార్చాలి' అని చంద్రబాబునాయుడు డాక్యుమెంట్‌లో అభిప్రాయపడ్డారు. 2047 వృద్ధికోసం భారతదేశం, భారతీయులు, ఆంధ్రప్రదేశ్, తెలుగువారికోసం మరో ఐదు ముఖ్యమైన వ్యూహాలను అవలంబిచాల్సి న అవసరం ఉందనీ, ఇందులో పి-4 మోడల్‌తో పాటు విజన్‌ఉన్న నాయకుడిగా దేశవ్యాప్తంగా పేరున్న మాజీ ముఖ్యమంత్రి అన్నారు. మంగళవారం ఆయన ఆవిష్కరించిన విజన్-2047 డాక్యుమెంట్‌లో ఈ ఐదు వ్యూహాల గురించి వివరిస్తూ, మొదటి వ్యూహం శక్తిపై ఉందని, ఇది గేమ్ చేంజర్‌గా భావిస్తున్నానని చంద్రబాబు అన్నారు. వివరంగా వివరిస్తూ, 90వ దేశకం చివరలో విద్యుత్ రంగ సంస్కరణలను అవలంబించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రగామిగా ఉందన్నారు. రాష్ట్రం అనుసరించిన సోలార్ విండ్, పంప్డ్ ఎనర్జీ ఉత్పాదక వ్యవస్థతో సౌర విద్యుత్ ధర యూనిట్‌కు రూ.8 నుండి రూ.2కి పడిపోయింది. ఇప్పుడుకూడా రాష్ట్రంలోని పలుప్రాంతాల్లో పరిశోధనా కేంద్రాలతోపాటు హైడ్రోజన్, అమ్మోనియా హబ్‌లను ఏర్పాటుచేసి విద్యుత్ చార్జీలను 30 శాతం తగ్గించేందుకు ప్రయత్నిస్తాం..అని చంద్రబాబు నాయుడు వివరించారు. నీటి సురక్షిత భారత్‌ను సాధించడం రెండోవ్యూహమని ఆయన అన్నారు. జనాభా విపరీతంగా పెరుగుతోందని, పారిశ్రామికీకరణతోపాటు పట్టణీకరణ కూడా శరవేగంగా ముందుకు సాగుతున్నందున నీటికి ఎక్కువ డిమాండ్ ఉందని అంచనా వేసిన చంద్రబాబు, నదుల అనుసంధానంతో ఈ సమస్యను సులువుగా అధిగమించవచ్చని,ఇందుకు ఆంధ్రప్రదేశ్ ఆదర్శంగా నిలుస్తుందని చెప్పారు. రాష్ట్రం అప్పటి ప్రధానమంత్రి దివంగత అటల్‌బిహారీవాజ్‌పేయినదుల అనుసంధానంపై కమిటీనిఏర్పాటుచేశారని గుర్తుచేసిన మాజీ ముఖ్యమంత్రి , పట్టిసీమ ఎత్తిపోత పథకం ద్వారా రికార్డు సమయంలో గోదావరి,కృష్ణాఅనుసంధానాన్ని అంధ్రప్రదేశ మాత్రమే పూర్తి చేయగలదని అన్నారు. నదుల అనుసంధానంచేపడితే కరువు పీడితరాయలసీమను పోతిరెడ్డి పాడు రెగ్యులేటర్ ద్వారా సారవంతమైన భూమిగా మారుస్తామని, అలాగే రాష్ట్ర ంలోని మారుమూల ప్రాంతాలకు కూడా సీజనల్‌గా వచ్చే పంటలన్నింటికి సాగునీరు అందించవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. ఇక మూడో వ్యూహంలోకి వస్తే, దేశప్రగతిలో డిజిటల్ టెక్నాలజీ ఖశ్చితంగా ప్రధానపాత్ర పోషిస్తుందని చంద్రబాబు భావిస్తున్నారు. ఆధార్, బ్యాంకు ఖాతాలు, యూపిఐ, హెల్త్, వ్యాక్సిన్, మొబైల్‌ఫోన్లు ఈ రూపాయి వంటి డిజిటల్ ప్రజావసరాల వల్లదేశానికి ప్రయోజనం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ ప్రజావసరాల వల్ల దేశానికి ప్రయోజనగం ఉందని గమనించిన టిడిపి అధిష్టానం డిజిటల్ టెక్నాలజీని అన్నిరంగాల్లోను తీసుకురావచ్చని అభిప్రాయపడింది. ప్రధానవ్యూహమైన పి-4 విషయానికి వస్తే, లక్ష్యాలను చేరుకోవడంలో జనాభా నిర్వహణ ప్రధాన పాత్ర పోషిస్తుందని చంద్రబాబునాయుడు విజన్ డాక్యుమెంట్‌లో వివరించారు. భారతదేశంలో ఆధారపడిన జనాభా కంటే శ్రామిక జనాభా ఎక్కువగా ఉందని గమనించిన మాజీ ముఖ్యమంత్రి, 15న నుంచి 59 సంవత్స రాల వయస్సు గల సంపాదన జనాభా వేగంగా తగ్గుతోందని, ప్రత్యేకించి కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అదేవయస్సు లో జనాభా ఉందన్నారు. బీహార్, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ వంటి రాష్ట్రాల్లో ఈ సంఖ్య పెరుగుతుంది. వివిధ దేశాలు , భారతదేధంలోనివివిధ రాష్ట్రాల్లోని మధ్యస్థ వయస్సు, మరియు వృద్ధుల జనాభా గణాంకాలను తెలియచేస్తూ, జనాభా ప్రతికూలతపై యూరప్, జపాన్ మరియు యునైటెడ్‌స్టేట్స్ ఎదుర్కొంటున్న సమస్యల నుండి దేశం నేర్చుకోవాలని చంద్రబాబునాయుడు అన్నారు. దేశంలో 20-25ఏళ్ళ వయస్సు లో పెద్ద జనాభా ఉన్నందున అది వెంటనే ప్రారంభించాలని అతను గట్టి ్గా భావిస్తున్నాడు. ప్రజలు, పబ్లిక్, ప్రైవేట పార్టనర్‌షిప్‌ను పి-4గా పిలుస్తామని, ప్రతి కుటుంబానికి అందుబాటులో ఉన్న ఉత్తమ అవకాశాలను పొందేందుకు అధికారం ఇవ్వాలని శ్రీచంద్రబాబు అన్నారు. ఐదవ వ్యూ ్యహం గురించి,దేశ పౌరులు మరియు ప్రపంచపౌరులు భారతదేశ ఆర్థిక వ్యవస్థ ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ఉదాహరణగా ఎదగగలదని ఆశాభావం వ్యక్తం చేసారు. ప్రపంవ్యాప్తంగా దాదాపు 1.8 కోట్ల మంది భారతీయులు అతిపెద్ద డయాస్పోరా అని ఎత్తిచూపిన ఆయన, యుఎస్‌లో నివసిస్తున్న ప్రవాస భారతీయులు ప్రపంచంలోనే అత్యంత ధనవంతులని అన్నారు. భారతదేశం ప్రస్తుతం ఉన్న 1.8 కోట్ల నుండి 10 కోట్లకు చేరుకునేలా ప్రవాసులనులక్ష్యంగా చేసుకోవాలని చంద్రబాబునాయుడు అభిప్రాయపడ్డారు.అందువల్ల ప్రపంచవ్యాప్తంగా వారిపెట్టుబడులు కూడా భారీగా పెరుగుతాయి. దేశంలో తిరిగి పెట్టుబడులు పెట్టడానికి, పి-4లో పాల్గొనడానికి, అన్ని రంగాల్లో వారి మాతృభూమికి మద్దతుఇవ్వడానికివారిని నిర్దేశించాలి.ప్రపంచంలోనే అగ్రగామి దేశంగా ఎదగాలనిచంద్రబాబు ఆకాంక్షించారు.

# త్వరలో జనసేన 'ప్రజాకోర్టు'

>> ఎలా పరిపోలేదో మనం కూడా ఈ నేలను విడిచి పారిపోవాల్సి న అవసరం లేదన్నారు. సమిష్టిగా, ఉమ్మడిగా పోరాడి జగన్‌లాంటి వారిని తరిమికొట్టాల్సి న అవసరంఉందన్నారు. వచ్చే ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధం ఉపయోగించి జగన్ వంటి వ్యక్తులను తరిమికొడదాం అని పిలుపునిచ్చారు.

**సిఎం నివాసం ఉండే ప్రాంతంలోనే క్రైం రేటు ఎక్కువ:** సిఎం నివాసం ఉండే తాడేపల్లి పోలీసుస్టేషన్ పరిధిలోనే నేరాల రేటు ఎక్కువగా ఉందన్నారు. సిఎం నివాసానికి కూతవేటు దూరంలో ఓ అంధురాలిపై వేధింపులకు దిగి హత్యచేస్తే ఈసిఎం, మంత్రులు నుంచి స్పందన ఉండదన్నారు. నన్ను తిట్టటానికి లేచే నోర్లు అపుడు మూతపడతాయని అన్నారు. రేపల్లె తన సోదరిని వేధించినవారిని ప్రశ్నించిన అమర్నాధ్ అనే బాలుడిని పెట్రోల్ పోసి తగులబెట్టి హత్యచేస్తే, ఈ వైకాపా నాయకులు రాజీ చేయటానికి వెళ్తారన్నారు.. ప్రభుత్వ విధానాలపై ధైర్యంగా మాట్లాడే జనసేన అధికార ప్రతినిధి కీర్తనపై వైకాపా ప్రతినిధులు అనుచితంగా మట్లాడతారని అన్నారు. ఎలా ఉండాలి? ఏం చేయాలి? అనేది నిర్ణయించటానికి వైకాపా నాయకులకు ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. 30వేల మంది మహిళలు అదృశ్యం అయిపోయారని నేను చెబితే.. తప్పుడు సమాచారం అన్నారని, సాక్షాత్తూ పార్లమెంట్‌లోనే అది నిర్ధారణ అయ్యాక అయినా, కనీసం సమీక్ష పెట్ట లేదన్నారు. సిఎంకు ఆ సమయం కూడా లేదన్నారు. శాంతిభద్రతల రక్షణకు జనసేన ప్రభుత్వంలో మొదటిప్రాధాన్యం ఉంటుందని, మహిళల భద్రతను మేం అనునిత్యం కాపాడేందుకు వ్యవస్థలను పనిచేసేలా చేస్తామన్నారు.

**రౌడీయిజానికి పన్నువేస్తే...** ప్రజలపై లేనిపోని పన్నులు, వడ్డింపులుచేస్తున్న వైకాపా ప్రభత్వం చివరికి చెత్తపై కూడ పన్నువేసిందన్నారు. రాష్ట్రంలో రౌడీయిజం చేసే వారిపై పన్నులు వేస్తే., ప్రజలను పట్టి పీడిస్తూ రౌడీయిజం, గూండాగిరిని నమ్ముకున్న వైకాపా నాయకులు చెల్లించే పన్నులతోనే ప్రభుత్వ ఖజానా నిడిపోతుందన్నారు. ప్రభుత్వ రెవెన్యూ లోటు తీరిపోతుందన్నారు. అంతటి దారుణాలను వైకాపా నేతలు చేస్తున్నారని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో వైకాపా నేతల దాష్టీకాలను, దుర్మార్గాలను చూసి ప్రజల్లో విపరీతమైన కోపం ఉందని, అది కచ్చితంగా వైకాపా నేతలకు నామరూపాల్లేకుండా వచ్చే ఎన్నికల్లో చేస్తుందన్నారు.

**జనసేన ప్రజాకోర్టులో నిలబెడతాం:** ప్రజాస్వామ్య దేశంలో బలమైన చట్టాలు, న్యాయవ్యవస్థ ఉన్నప్పటికీ నేటి పరిస్థితుల్లో ప్రతి చిన్న అంశానికి సామాన్యుడు కోర్టుల చుట్టూ తిరగలేని పరిస్థితి ఉందన్నారు. జనసేన త్వరలోనే వైకాపా నాయకులు చేస్తున్న అక్రమాలు, దోపిడీలపై ప్రజాకోర్టు నిర్వహిస్తుందన్నారు. దీన్ని ఎలా ప్రజలకు చేరువ చేయాలనేది నిర్ణయిస్తామ న్నారు. క్షేత్రస్థాయిలో జరుగుతున్న తప్పులకు న్యాయస్థానాలు అయితే ఎలాంటి శిక్షలు వేస్తాయి? అసలు వైకాపా నాయకుల తప్పులకు న్యాయపరంగా ఎలా స్పందించాలి? అనే విషయాలను ప్రజాకోర్టులోతేలుస్తామన్నారు. వైకాపా నాయకుల తప్పులకుప్పలు ఎక్కడికి వెళ్లినా అంతలేకుండా కన్పిస్తున్నాయని అన్నారు. వారిని కచ్చితంగా ప్రజాకోర్టులో నిలబెడతామని, వారు చేస్తున్న తప్పులు రాజ్యాంగానికి ఎంత విరుద్ధమైనవో తెలియజేస్తామన్నారు.

**చుట్టూ కేసులున్నా న్యాయస్థానాలను నిందిస్తున్న జగన్:** రాజ్యాంగం చెప్పిన ఏ ఒక్క అంశాన్ని జగన్ పట్టించుకోరని, రాష్ట్రంలోప్రాథమిక హక్కుల ఉల్లంఘనే కాదు, రాష్ట్రాలు నిర్వర్తించుకోవాల్సి న అంశాలపై రాజ్యాంగంలో పొందుపరిచిన వాటిని సైతం సిఎం పట్టించుకోరని అన్నారు. ఆర్థిక అవకతవకలు చేసి 38 కేసుల్లో 16 నెలలు జైలులో ఉన్న వ్యక్తి రాజ్యాంగ పరిరక్షణ చేసే న్యాయస్థానాలపై నిందలు వేసే స్థాయికి వెళ్లారన్నారు. ఈయన నిర్ణయాలను ఎన్నిసార్లు కోర్టులు తప్పుపట్టినా, మొట్టికాయలు వేసినా వినరని అన్నారు.

**మహిళలు సర్వసత్తాకులుగా ఎదగాలి:** మహిళలు ఆర్థికంగా, సామాజికంగానే కాదు రాజకీయంగా కూడ సర్వసత్తాకులుగ ఎదగాలని పవన్ అన్నారు. దీనికి జనసేన కట్టుబడి ఉందన్నారు. రాజ్యాధికారంలోనూ మహిళలకు మూడోవంతు భాగం ఉండాలన్నారు. గొప్పగా పోరాడే శక్తి ఉన్నవారు మహిళలే అన్నారు. సమాజంలో బలమైన మార్పు తీసుకుని రాగల ధైర్యం మహిళలకు మాత్రమే ఉందన్నారు. ఆ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా మూర్తులంతా తీసుకోవాలని అన్నారు.

## వారం - వర్జ్యం

**16-8-2023 బుధవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, కృష్ణ పక్షం, కార్తె ఆశ్లేష
అమావాస్య మ.01-21; ఆశ్లేష సా.04-29
వర్జ్యం తె.05-48 ల
రా.కా. మ.12-00 ల 1-30
యమగండం ఉ.7-30 ల 9-00 వ
దుర్ముహూర్తం ఉ.11-36 ల 12-24 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబంలో మనస్పర్థలు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**వృషభం:** వ్యాపారులకు సామాన్యం. స్త్రీలకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**మిథునం:** ఉద్యోగాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**కర్కాటకం:** రుణాలు తీరుస్తారు. భూ, గృహ వసతులు ఏర్పాటు చేసుకుంటారు.

**సింహం:** ఆచి తూచి మాట్లాడటం మంచిది. సంయమనం పాటించండి.

**కన్య:** ఆదాయానికి తగిన ఖర్చులుంటాయి. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

**తుల:** రుణాలు తీరుస్తారు. స్థిరాస్తులు ఏర్పరచుకుంటారు.స్త్రీలకు శుభ యోగం.

**వృశ్చికం:** ఉద్యోగులకు బాగుంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**ధనుస్సు:** క్రయ-విక్రయాలు సామాన్యం. విద్యార్థులకు శుభ యోగం.

**మకరం:** భాగస్వామ్య వ్యాపారులకు బాగుంటుంది. వివాదాలు పరిష్కారం.

**కుంభం:** ఉద్యోగులకు స్థాన చలనం. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. విందు-వినోదాల్లో పాల్గొంటారు.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



మంగళవారం జాతీయ పతాకానికి అభివాదం చేస్తున్న స్పీకరు తమ్మినేని, ఆవిష్కరిస్తున్న శాసనమండలి చైర్మన్ కోయ్య మోషేన్ రాజు

# అసెంబ్లీ ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రశాసనసభ వద్ద ఘనంగా స్వాతంత్ర్యవేడుకలు ఘనంగా జరిగాయి.ఇక్కడ జాతిపిత చిత్రపటానికి నివాళులు అర్పించిన అనంతరం శాసన స్పీకరు తమ్మినేని సీతారామ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అభివాదం చేసారు.స్వాతంత్ర్య ఉద్యమస్పూర్తి చట్టసభల ప్రాధాన్యతను వివరిస్తూ స్పీకరు తమ్మినేని ప్రసంగించారు.అనంతరం ఆయన సిబ్బందికలిసి వేడుకల్లో పాల్గొన్నారు.శాసనమండలి వద్ద మండలి చైర్మన్ కోయ్యమోషేన్ రాజు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, అభివాదం తెలిపారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ భారతీయ ప్రజాస్వామికవిధానం, రాజ్యాంగం విశ్వజనీయంగా ఉందన్నారు.76యేళ్ల ప్రజాస్వామిక రాజ్యంలో అనేక మైలురాళ్ళు దాటి ప్రగతిపథంలో ముందుకు సాగుతున్నా మన్నారు.సచివాలయ ప్రాంగణంలో జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవ హర్‌రెడ్డిజాతీయ పతాకాన్నిఆవిష్కరించారు.సీఎంవో ప్రాంగణంలో సీఎం జగన్ ముఖ్యసలహాదారు అజెయ్‌కల్లం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా అన్ని జిల్లా కేంద్రాల్లోజరిగాయి. ఆయా ప్రాంత మంత్రులు,ఎంఎల్ఏలు, కలెక్టర్లు ఈవేడుకల్లో పాల్గొని ఉత్తమసేవలు అందించిన ఉద్యో గులు,ఉపాధ్యాయులు, సామాజికవేత్తలు, ఇతరులకు అవార్డులు అందించారు.



హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చంద్రబాబు,బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేసిన ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ

## మహనీయుల త్యాగఫలం మన స్వాతంత్ర్య భారతం

### జాతీయ జెండా ఆవిష్కరణలో చంద్రబాబు

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్య భారతం, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు అన్నా పునరంకితమవ్వాలి దేశ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు.. అసమానతలు తొలగించి పేదరికాన్ని రూపుమాపి తిరుగులేని శక్తిగా భారతీను తీర్చిదిద్దేదుకు సృష్టిస్తున్న విజన్‌తో ప్రయాణం చేయాల్సి అవసరం ఉందన్నారు.తద్వారా 2047నాటికి భారత్‌ప్రపంచశక్తిగా ఆవిర్భవిస్తుందన్నారు. ఈసందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేశారు.

## అవినీతి, అలసత్వం, మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాటం

### స్వాతంత్ర్య వేడుకల్లో నందమూరి బాలకృష్ణ పిలుపు

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశంలో నెలకొన్న జాఢ్యాలైన అవినీతి,యువతలో పెరుగుతున్న అలసత్వం, మాదక ద్రవ్యాల వినియోగంపై పోరాడాలని ప్రముఖ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ , రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగానిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ నందమూరి బాలకృష్ణ మాట్లాడారు.. భారత దేశ సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఎందరో మహనుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారని, వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేచ్ఛావాయువులు లభించాయని అన్నారు.. స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజుల్లో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుండి నేడు చంద్రునిపై స్వయంగా కాలునే మోపే స్థాయికి భారతదేశం ఎదిగిందని అన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని, వారిలో ఒకరైన తన తండ్రి ఎన్టీఆర్ స్థాపించిన ఈ సంస్థ గత 23 సంవత్సరాలుగా ఎందరో పేద క్యాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తోందని అన్నారు. భవిష్యత్తులో కూడా ఈ వంశాకొనసాగాలనికి తనవంతు కృషి చేస్తానని అన్నారు.. అనంతరం క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలిసి మూడు రంగుల బెలూన్లను గాలిలో ఎగురవేశారు. చిన్నారులకు, రోగులకు మిఠాయిలు పంచిపెట్టారు. సంస్థ ఆర్వీ డాక్టర్ ఆర్ ప్రభాకరరావు, సిఇఒ డాక్టర్ టిఎస్ రావు, మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కల్పనా రఘునాథ్, అసోసియేట్ డైరెక్టర్, యాడ్ లైఫ్, అకడమిక్స్ డాక్టర్ ఫణికోటేశ్వరరావు, మెడికల్ సూపరింటెండెంట్‌ల తోపాటు పలువురు మెడికల్ విభాగాధిపతులు, వైద్యులు, వైద్యేతర సిబ్బంది, నర్సింగ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

# బిజెపి రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు



**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్తప్రతినిధి:** బిజెపి రాష్ట్ర కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు దగ్గుబాటి పురంద్రేశ్వరి ఆవిష్కరిం చారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ లక్ష్యాలకు అనుగుణంగా దేశాన్ని ప్రగతి పథంలో ప్రధాని నరేంద్ర మోడీ నడిపిస్తున్నారన్నారు.అన్ని వర్గాల సంక్షేమానికి ఆయన చేపట్టిన కార్యక్రమాలు మంచి ఫలి తాలు ఇస్తున్నాయన్నారు.ప్రపంచంలో ఆర్థికంగా సుస్థిరమైన దేశంగా భారత్ నిలిచిందన్నారు. విద్యా, వైద్యం, వ్యవసాయరంగాల్లో దేశం అనుహ్య ప్రగతిని సాధించిందన్నారు.ప్రపంచంలో అగ్రదేశాల సరసన భారత్ నిలించిందన్నారు. సామాజికంగా ప్రజల మనోభావాలకు అనుగుణంగా కేంద్రంలో బిజెపి ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. భిన్నత్వంలో ఏకత్వం అన్న భారతీయ మూల సంస్కృతిని మనం గౌరవించాలన్నారు.కేంద్రం అందిస్తున్న సంక్షేమం పేదరిక నిర్మూలనదిశలో ముందుకు సాగుతుం దన్నారు. దేశం మరింత ప్రగతిని సాధించ డానికి వీలుగా ప్రజలు ప్రధాని మోడీకి అండగా నిలవాలన్నారు.

**కాంగ్రెస్ కార్యాలయంలో..** విజయవాడలోని ఏపీ కాంగ్రెస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు,వర్కింగ్ ప్రెసి డెంట్ సుంకర పద్మావతి, నగర కాంగ్రెస్ అధ్యక్షుడు నరహరిశెట్టి నరసింహరావు తదితరులు ఈ సందర్భంగా దేశంలో రాహుల్‌గాంధీ నాయకత్వంలో సుస్థిర ప్రజాస్వామ్య, లౌకిక రాజ్యం రానున్నదన్నారు.స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లౌకికరాజ్య పరిరక్షణ కోసం నగరంలో కాంగ్రెస్‌శాంతి ప్రదర్శన నిర్వహించింది. కొత్తపేట,చిట్టినగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి.

# చంద్రునితో పాటు సూర్య పరిశోధనలకూ సిద్ధం

### షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్

### షార్‌లో ఘనంగా 77వ స్వాతంత్ర్య వేడుకలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 15 ప్రభాతవార్త:** శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి ఇటీవల చంద్రయాన్-3ని ప్రయోగించామని, వచ్చే నెల మొదటి వారంలోనే ఆదిత్య ఎల్1ను ప్రయోగిస్తున్నామని షార్ డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ పేర్కొన్నారు. మంగళవారం శ్రీహరికోటలోని కేంద్రీయ పాఠశాల ఆవరణలో ఆయన జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని అమృత్ మహోత్సవంలో భాగంగా జరుపుకుంటున్నట్లు డైరెక్టర్ చెప్పారు. ఎంతో మంది త్యాగాలకు గుర్తుగా స్వాతంత్ర్యం వచ్చిందని, అయితే మనం ఎంతో గర్వపడేలా అన్ని రంగాల్లోనూ మన దేశం దూసుకుపోతోందని ఆయన అన్నారు. అంతరిక్ష రంగంలో కూడా ఎన్నో గర్వపడే రాకెట్ ప్రయోగాలను శ్రీహరికోట నుంచి చేపట్టామని గుర్తు చేశారు. గత స్వాతంత్ర్య దినోత్సవం నుంచి ఈ ఆగస్టు 15దాకా 8 రాకెట్ ప్రయోగాలను శ్రీహరికోటలోని ప్రయోగ వేదికల నుంచి అంతరిక్షంలోకి ప్రయోగించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం చంద్రయాన్-3 ఉపగ్రహం చంద్రుని చుట్టూ పరిభ్రమిస్తూ జాబిల్లిపై దిగడానికి సిద్ధంగా ఉందని ఆయన పేర్కొన్నారు. అదేవిధంగా సూర్య పరిశోధనల కోసం ఆదిత్య ఎల్1 పేరుతో వచ్చే నెల మొదటి వారం శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామన్నారు. అంతరిక్ష ప్రయోగాలు ఎప్పటికప్పుడు విజయవంతం కావడానికి శ్రీహరికోటలోని షార్ ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు కారణమని ఆయన కొనియాడారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మీరంతా ఒక ప్రతిజ్ఞ చేయాల్సి వస్తుందని, సమాజానికి ఉపయోగపడేలా మీ భవిష్యత్ ఉండాలని ఆయన చెప్పారు. సిఐఎస్ఎఫ్ కమాండెంట్ రేఖానంబియార్, షార్ కంట్రోలర్ శ్రీనివాసులురెడ్డి, ఎంఎస్ఎ గ్రూప్ డైరెక్టర్ గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



శ్రీహరికోటలో మాట్లాడుతున్న షార్ డైరెక్టర్ ఎ.రాజరాజన్

# భక్తుడు మధురస్మృతులతో వెళ్లేలా సేవలు

### సౌకర్యవంతమైన దర్శనం కల్పించడమే ధ్యేయం

### స్వాతంత్ర్య వేడుకల్లో టిటిడి ఇఒ ధర్మారెడ్డి



**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్న భక్తులు మధురస్మృతులతో తిరిగి వెళ్ళేలా తిరుమల తిరుపతి దేవస్థానం ఉద్యోగులు సేవలందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. భక్తులకు టిటిడి ఉద్యోగులు అంకితభావంతో మరింత మెరుగైన,సౌకర్యవంతమైన సేవలందించాలని ఇఒ ఉద్ఘాటించారు. 77వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో మంగళవారం ఉదయం తిరుమలలోని గోకులం విశ్రాంతి భవనం ఆవరణలో మువ్వెన్నల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఇఒ ధర్మారెడ్డి భద్రత సిబ్బంది నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భక్తులే మా ఆరాధ్యదైవంలా భావించి ఉద్యోగులు సేవలందించాలన్నారు. భక్తులకు వీలైనంత వరకు స్వామివారి దర్శనం సులభతరంగా అందించే దిశగా చూస్తున్నామన్నారు. శ్రీవారి భక్తులు సమర్పించిన హుండీ కానుకలు లెక్కింపుకు ఆలయం వెలుపల నూతన పరకామణి భవనాన్ని అత్యాధునిక భద్రతతో ఏర్పాటుచేసినట్లు తెలిపారు.దేవదేవుని అనుగ్రహంతో హుండీలను సులభంగా పరకామణి భవనం లోనికి తరలిస్తున్నట్లు చెప్పారు. దీంతో ఆలయంలోపల ఇదివరకు పరకామణి నిర్వహిస్తున్న మండపంలో వేలాది మంది భక్తులు కూర్చుని స్వామివారిని ప్రార్థిస్తున్నారన్నారు. పరకామణిని మరింత సులభతరం చేసేందుకు కాయిన్స్‌వేరు చేసే మిషన్, కరెన్సీ లెక్కింపు, ప్యాకింగ్ యంత్రాలను తీసుకువస్తున్నామని, త్వరలోనే ఏర్పాటుచేస్తామన్నారు. టిటిడి అన్నప్రసాదం ద్వారా ప్రతిరోజూ 2లక్షలమంది వరకు భక్తులకు రుచికరమైన అన్నప్రసాదాలు స్వీకరిస్తున్నారని ఇఒ తెలిపారు. 1985లో రెండు వేలమందితో ఈ కార్యక్రమం ప్రారంభించి నేడు ఎంతమంది భక్తులకైనా అన్నప్రసాదాలు అందించేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. తిరుమలలో భక్తులకు వసతి కల్పించే విషయంలో ఐదు అతిధిగృహాల నిర్మాణం పూర్తిచేసి భక్తులకు అందుబాటులోనికి తీసుకు వచ్చినట్లు తెలిపారు. తిరుమలలో వసతి గదులు నిర్మించి దాదాపు 40 సంవత్సరాలు అయ్యిందని, 120కోట్ల రూపాయలతో భక్తులకు అవసరమైన అత్యాధునిక సౌకర్యాలతో వీటిని ఆధునీకరించినట్లు చెప్పారు. తిరుమలలో మరో 10వేలమందిభక్తులకు వసతి సౌకర్యాన్ని కల్పించేందుకు 100కోట్లరూపాయలతో పిఎసి 5 నిర్మాణం ప్రారంభించినట్లు ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండి అలిపిరి,శ్రీవారిమెట్టుమార్గాల్లో దివ్యదర్శనం టోకెన్లు జారీచేసే ప్రక్రియ ప్రారంభించామన్నారు. నడకమార్గాల్లో క్రూరమృగాల వల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా గట్టి భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తిరుమలలోయాత్రికుల రద్దీ కొనసాగుతున్నా అన్నప్రసాదం, ఆరోగ్యం, విజిలెన్స్, కల్యాణకట్ట,వసతి కల్పన,ఆలయ విభాగాల ఉద్యోగులు అద్భుతంగా సేవలందిస్తున్నారని ఇఒ ధర్మారెడ్డి కితాబిచ్చారు. అనంతరం పిల్లలకు,ఉపాధ్యాయులకు స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఎస్ఇ2 జగదీశ్వర్‌రెడ్డి, విజిఒలు బాలిరెడ్డి, గిరిధర్, డిప్యూటీ ఇఒలు లోకనాథమ్, భాస్కర్,సెల్వం, రాజేంద్ర, ఇఇ సురేంద్రరెడ్డి, డిఇ ఎలక్ట్రికల్ రవిశంకర్‌రెడ్డి, ఏవిఎస్ఒలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఇండిపెండెన్స్‌డే రోజున విషాదం: నిండు ప్రాణాన్ని బలగొన్న అధికారుల నిర్లక్ష్యం



ప్రమాదానికి కారణమైన దిమ్మె వద్ద కేంద్ర బృందం(ఫైల్)

**ఓబుళదేవరచెరువు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా పండుగ జరుపుకునే స్వాతంత్ర దినోత్సవం రోజున ఆ ఇంట విషాదం నెలకొంది. ఎంతో సంబరంగా ఉత్సాహంగా జెండా పండుగను జరుపుకుందామన్న ఆత్రుతతో ఉపాధి హామీ కూలీ తన ప్రాణాల మీదకు తెచ్చుకున్న సంఘటన శ్రీ సత్యసాయిజిల్లా ఓడీచెరువు మండలం వెంకటాపురం గ్రామం నల్లగుట్లపల్లిలో మంగళవారం చోటుచేసుకుంది. ఉపాధి హామీ పథకం అధికారుల నిర్లక్ష్య ఫలితంగా బోయ ఆంజనేయులు(38) అనే వ్యక్తి నిండుప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. వెరసీ ఆ కుటుంబం స్వాతంత్ర దినోత్సవం రోజున యజమానిని కోల్పోవాల్సిన స్థితికి అధికారులు కారణ భూతంగా నిలిచారంటే అతిశయోక్తి కాదేమో. ఇందుకు సంబంధించిన వివరాలు. ఎంతో అట్టహాసంగా ఉదయం 8 గంటల ప్రాంతంలో ఉపాధి హామీ పథకం కూలీలు, అధికారులు మువ్వన్నెల జెండా ఎగురవేయడానికి సిద్ధమయ్యారు. ఈ సందర్భంలో గ్రామసమీపంలో జెండా ఎగురవేయడానికి మృతి చెందిన దొన్నికోటవారిపల్లికి చెందిన ఆంజనేయులు, బోగానిపల్లికి చెందిన శంకర్‌రెడ్డిలు తమ వంతు సహాయంగా భాగంగా దిమ్మెకు జెండా అమర్చేందుకు ఇనుపపైపును సిద్ధంచేశారు. జెండా దిమ్మెకు అమర్చిన ఆ ఇనుపపైపు గాలికి వరిగి అత్యంత సమీపంలో ఉన్న 11కేవి విద్యుత్ తీగలపై వాలడంతో ఇనుపపైపుకు విద్యుత్ ప్రవాహించి కరెంట్‌షాక్‌కు గురై శంకర్‌రెడ్డి స్వల్ప గాయాలతో బయటపడగా ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. జెండా దిమ్మెను 11కేవి విద్యుత్ లైన్ అత్యంత సమీపంలో అమర్చడంతోనే ఈ ప్రమాదం జరిగిందని ఎన్‌ఆర్ ఈజీఎస్ అధికారులు జెండా దిమ్మెను మరో చోట నిర్మించి ఉంటే ప్రమాదం జరిగి ఉండేది కాదన్నారు. మే 1న కేంద్ర బృందం పర్యటించినా జెండా దిమ్మె 11కేవి విద్యుత్‌లైన్‌ను గమనించకపోవడం కొసమెరుపు. ఎస్సై గోపి సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి కల కారణాలను తెలుకు న్నారు. మృతుడు భార్య లీలావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# స్వాతంత్ర్యదినోత్సవాన కరీంనగర్‌వాసి ఆత్మహత్యాయత్నం

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** దేవుని దర్శనానికి వచ్చిన ఓ భక్తుడు కుటుంబకలహాల కారణంగా బ్లేడుతో గొంతుకోసుకుని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఈ సంఘటన మంగళవారం సాయంత్రం తిరుమలలోని రింగురోడ్డు వద్ద జరిగింది, స్వాతంత్ర్యదినోత్సవాన ఈ అఘాయిత్యానికి పాల్పడ్డాడు. కరీంనగర్‌కు చెందిన తులసీరామ్(45) మద్యానికి బానిసయ్యాడు. కుటుంబకలహాలతో బాధపడుతూ దేవుని దర్శనానికి మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చాడు. తిరుమలలోని రింగురోడ్డుప్రాంతంలో మంగళవారం సాయంత్రం బ్లేడుతో గొంతుకోసుకున్నాడు. తీవ్రరక్తపుమడుగులో పడిన అతనిని స్థానికులు 108లో అశ్వనీకి తరలించారు. ఇక్కడ వైద్యులు ప్రథమచికిత్స చేసి తిరుపతి స్విమ్స్‌కు తరలించారు. కాగా స్విమ్స్‌లో ఉన్న అతను మద్యానికి బానిసై మద్యం లేకపోవడంతోనే ఇలా జరిగిందని,కుటుంబకలహాలు కారణమని చెబుతున్నాడు. మొత్తంమీద ప్రాణాపాయంనుంచి బయటపడ్డాడని వైద్యులు తెలిపారు. తిరుమల 2టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఏఎన్‌యులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

### యువత భుజస్కంధాలపైనే దేశాభివృద్ధి: విసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్



అల్లూరి సీతారామరాజు విగ్రహానికి పూలమాలలు వేస్తున్న విసి ఆచార్య రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆగస్టు 15, ప్రభాతవార్త :** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు యూనివర్సిటీలో మంగళవారం ఘనంగా జరిగాయి.ఈ వేడుకల్లో విశ్వవిద్యాల యంలో జాతీయ నాయకుల, స్వాతంత్ర్య పోరాటయోధుల విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన్న విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య పి.రాజశేఖర్ మాట్లాడుతూ ఎందరో మహనీయుల జీవితాల త్యాగఫలం నేటి స్వతంత్ర్య భారతం అని ప్రపంచాన భిన్నత్వంలో ఏకత్వం చాటే ఏకైక దేశం మన భారతదేశం అని పేర్కొన్నారు.ప్రపంచ అగ్రపథాన భారతదేశం ఉండాలని ఆకాంక్షించారు. యువశక్తే భారతదేశ అసలైన 'ఆస్తి' అని యువత భుజస్కంధాల పైనే దేశ అభివృద్ధి ఆధారపడి ఉందని తెలిపారు.విద్య ఏ వర్గానికిపరిమితం కాదని విద్యార్థులంతా విద్యావేత్తలుగా ఎదగాలని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసంక్షేమం కోసం దేశాభివృద్ధి కోసం విద్యారంగాన్ని బలోపేతం చేస్తున్నాయని,విద్యార్థులు సద్విని యోగం చేసుకోవాలని విసి సూచించారు.ప్రత్యేక అతిధిగా పాల్గొన్న డాక్టర్ పి.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో ఆనాడు ఎంతోమంది తమ జీవితాలను ఫణంగా పెట్టి నేడు మనకు స్వేచ్ఛా స్వాతంత్రాలను ఫలాలుగా అందించారని వారి స్పూర్తితో నేటి యువత దేశ ప్రగతికైకృషి చేయాలని సూచించారు.మన భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా 'నా భూమినా దేశం"అనే మంచి కార్యక్రమాన్ని ఇందులో సమ్మిళతం చేయడం శుభపరిణామం అని తెలిపారు.ఈ వేడుకల్లో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాద్‌మూర్తి,రిజిస్ట్రార్ ఆచార్య కరుణ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.తదనంతరం విశ్వవిద్యాలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు.కార్యక్రమానికి విశ్వవిద్యాలయ ఎన్ఎస్ఎస్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్‌రెడ్డి సభాధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ కో-ఆర్డినేటర్లు,విభాగాధిపతులు,ఆచార్యులు, విద్యార్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయాలు,మసీదుల వద్ద రెపరెపలాడిన 'తిరంగా జెండా'

### సైకిల్ ర్యాలీ నిర్వహించిన ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం మంగళవారం ఆలయాలు, మసీదుల వద్ద తిరంగాఝుండా ఊంచా రహే హమారా'అన్నట్లు మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. అలాగే పుణ్యక్షేత్రంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసుల సారధ్యంలో మోటార్‌సైకిల్ ర్యాలి కార్యకర్తలతో కలసి ఆనందోత్సా హాలతో నిర్వహించారు.గతంలో ఎన్నడూ లేని విధంగా మసీదుల వద్ద జమియతుల్ ఉలమ సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. ఉలమనాయకుడు ముఫ్తీనయిం సాహెబ్ వారం రోజులుగా విద్యావంతులతో సమావేశాలు జరిపికార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు పట్టణంలోని 15 మసీదుల వద్ద జాతీయ జెండా రెప రెప లాడింది. వారం రోజుల పాటు జమియతుల ఉలమ సేవా సమాజం తరఫున నిర్వాహకులు ముఫ్తీనయిం సాహెబ్ ప్రతి మసీదు వద్ద జాతీయ జెండాను ఎగురవేయాలని సూచించారు. సమయం సూచించారు. తరువాత జామియా మస్‌జిద్ వద్ద కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహిస్తామని అక్కడకు అన్ని మసీదుల ముస్లింలు హాజరు కావాలని సూచించారు.ఈ మేరకు పట్టణంలోని గాంధీవీధిలో వెలసిన నూర్ మసీదు వద్ద ఎస్ ఆర్ రఫీ,మున్నాల సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసారు. రామచంద్రాపురంలోని మదరసాలో నిర్వాహకులు హాఫీజే ఖుర్ ఆన్ నసీం అఖ్తర్ సారధ్యంలో జాతీయ జెండాను ఎగురు వేసి వందన స్వీకారం చేసారు. ఈ కార్యక్రమాలకు జిల్లా సదర్ మౌలానా హుసేన్ అహమ్మద్ సాహెబ్,ముఫ్తీ నయిం సాహెబ్‌లు పర్యవేక్షణలో జెండా ఎగురవేసారు.ఈ ప్రాంతం మువ్వన్నెల జెండాలతో,బెలూన్‌లతో రెప రెప లాడించారు.ఈ కార్యక్రమాల్లో మౌలాన ఖైజర్‌ముహమ్మద్‌సాహెబ్, జామియా మస్‌జిద్ అధ్యక్షులు బిఎస్ అక్రమ్‌సాహెబ్,శ్రీకాళహస్తి ఖాజీ సాహెబ్ మొహిద్దీన్ షరీఫ్ మౌలానా రైహాన్‌సాహెబ్ మౌలాన మహబూబ్‌బాషాసాహెబ్ మౌలానముహమ్మద్ అలి,అంజద్‌సాహెబ్,అబ్దుల్ కలాంల సారధ్యంలో కార్య క్రమాలను నిర్వహించారు.

**శ్రీకాళహస్తీశ్వరాలయంలో . . .** పుణ్యక్షేత్రంలో వెలసిన వాయులింగేశ్వరుని పరిపాలనా భవనాల వద్ద ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ముఖ్యఅతిధిగా పాల్గొనగా ఆలయ ఇఓ కెవి సాగర్‌బాబు సారధ్యంలో జాతీయ జెండాను ఎగురవేసి వందన స్వీకారం చేసారు.ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు సారధ్యంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలను ఏర్పాటు చేసారు. ఇఓ వికె సాగర్‌బాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి పూజలతో కార్యక్రమాల్ని ఏర్పాటు చేసారు. స్వాతంత్ర్యం సాధించి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ ప్రపంచానికి చాటిచెప్పటానికి హర్ ఘర్‌పే తిరంగా కార్యక్రమం రూపొందించంటం ఆయన దేశ భక్తికి నిదర్శనం అన్నారు.ఈనేపథ్యంలో రాష్ట్రంలో కార్యక్రమాల నిర్వహణకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి పిలుపు నివ్వటం మహానేతలకు ఇస్తున్న గౌరవం అన్నారు.నేడు దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందంటే మనం పరాయి పాలన నుంచి విముక్తి పొందటమే అన్నారు.ఈ సందర్భంగా ఆయన ఉద్వేగ భరిత ప్రసంగాన్ని చేసారు.కాగా శ్రీకాళహస్తి ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ఆర్‌డిఓ కె.యస్ రామారావు సారధ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ముఖ్యఅతిధిగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి హాజరై పలు శాఖల్లో సేవలందించిన వారికి ప్రసంసా పత్రాలను అందించారు. శ్రీకాళహస్తి మున్సిపల్ కార్యాలయం వద్ద కమిషనర్ రమేష్‌బాబు సారధ్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



# మానసికవికలాంగ విద్యార్థులకు అందిస్తున్న సేవలు అభినందనీయం: రాష్ట్ర బాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతి

**ఒంగోలు, ప్రభాతవార్త:** ఇండియన్ క్రిస్టియన్ మినిస్ట్రీస్ ఎక్స్పోజర్ ఆధ్వర్యంలో 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో కేర్ లెవెల్ గ్రాడ్యుయేషన్ అత్యంత వైభంగా జరిగింది. హేనా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఐసియం ప్రెసిడెంట్ రెబ్బవరపు జెస్సిపాల్, విశిష్ట అధితిగా రాష్ట్రబాలల హక్కు పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి పద్మావతిలు పాల్గొన్నారు. కార్యక్రమంలో బి పద్మావతి మాట్లాడుతూ సారా కవనెంట్ హోమ్స్ వ్యవస్థాపకులు దెబ్బవరపు శారాను వారి సేవలను కొనియాడారు. శారా హోమ్‌తో తనకు అనుబంధం ఎన్నో ఏళ్లనాటిదని, శారా హోమ్‌ను సందర్శించినప్పుడు తనకు కలిగే అనుభూతి వర్ణించలేదన్నారు. తల్లి ప్రేమ కంటేమించిన ప్రేమను శారాహోమ్‌లో పిల్లలకు అందిస్తున్నారన్నారు. శారా హోమ్‌లో చిన్న వయసు నుండి పునరావాసం పొందుతున్న భాస్కర్, నవీన్ అనే 23 ఏళ్ళ యువకులు వివిధ రకాల వైకల్యాలతో శారా హోమ్‌లో పెరిగి చదువు పూర్తిచేసుకుని బెంగుళూరు ఏపిపి నందు వృత్తి విద్యా శిక్షణా పూర్తి చేసుకున్నారని శారా హోమ్ సభ్యులు తెలిపారు. ప్రస్తుతం ఈ యువకులు ఒంగోలు ట్రెండ్స్, కళానికేతన్ షాపింగ్ మాల్స్‌లో పనిచేస్తు వేతనం పొందుతూ వారికాళ్ళపై వారు నిబలబడుతున్నందుకు హోమ్ నిర్వాహకులు సంతోషాన్ని వ్యక్తంచేశారు. 18 సంవత్సరాలు నిండిన యువకులు కనుక బాలల సంరక్షణ పరిరక్షణ సిహెచ్‌ఐసి సూచనల మేరకు వారిని సూర్య దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు నిర్వాహకురాలు సయ్యద్ షాహనాజ్‌కు అప్పగించారు. అనంతరం శారా హోం నిర్వాహకులు అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిసి ఛైర్పర్సన్ బాలల సంక్షేమశాఖరామాంజ నేయులు, నీలిమవంశీ, ఐసిఎం హెూప్ ప్రాజెక్ట్ మేనేజర్ కొడవటికంటి జోనతాన్ సూర్యశ్రీ దివ్యాంగుల చారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ సైయ్యద్ షాహనాజ్ సలహాదారులు మారెళ్ళ సుబ్బారావు పాల్గొన్నారు.



వార్త


ప్రముఖ రాజకీయపక్షాలు ఫలితాలకుగాక, విధానాలకు ప్రాధాన్యమిస్తాయి.

-డి. టోక్విల్లి

# ఆరోగ్యాన్ని కాటేస్తున్న కల్తీపాలు

మానవుడికే కాదు పశుపక్ష్యాదుల ఆరోగ్యానికి సంకటంగా మారుతున్న కల్తీని నిరోధించేందుకు పాలకులు చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. దేశంలో రానురాను కల్తీ పెరుగుతున్నది. తాగేనీటిలో కల్తీ, పప్పులో కల్తీ, ప్రాణాపాయం నుండి కాపాడే మందుల్లో కల్తీ, చివరకు పౌష్టికాహారంగా వయసుతో ప్రమేయం లేకుండా పసిపిల్లల నుండి వృద్ధుల వరకు సేవించే పాలల్లో కల్తీ. ఇదీ అది అని తేడా లేకుండా మొత్తం కల్తీమయంగా మారిపోతున్నది. అన్నింటికంటే ముఖ్యంగా పాలల్లో కల్తీ రానురాను ప్రమాదకరంగా మారుతున్నది. మనిషి మనుగడనే ప్రశ్నార్థకంగా చేసే సూచనలు కన్పిస్తున్నాయి. ఇంత ప్రమాదకరంగా మారుతున్నా, పొగమంచులా అంతటా విస్తరిస్తున్నా అడిగేవారు, అడ్డగించేవారు కరవైపోతున్నారు. ఒక రకంగా చెప్పాలంటే అవినీతికి,కల్తీకి అవినాభావ సంబంధం ఉంది. పెరుగుతున్న అవినీతికి రెట్టింపు స్థాయిలో కల్తీ జరుగుతున్నది. దీనిని అరికట్టేందుకు చట్టాలున్నాయి. ఆ చట్టాలు అమలు చేసి కల్తీ జరగకుండా నిరోధించేందుకు కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నారు. కానీ కల్తీని సమగ్రంగా, సమర్థవంతంగా అడ్డుకోలేకపోతున్నారు. భారతదేశంలోనే కాదు ప్రపంచవ్యాప్తంగా ఈ కల్తీ మానవ జీవనానికి సవాల్‌గా మారుతున్నా భారత్‌లో అత్యంత ప్రమాదకరంగా పరిణమిస్తున్నదన్న సంకేతాలు వెలువడుతున్నాయి. ఇదేమీ మూడోకంటికి తెలియకుండా జరగడం లేదు. బహిరంగ వ్యాపారమే. యూరియా లాంటి రసాయనిక ఎరువులను కలిపి తయారు చేసి పాలను అమ్ముకుంటున్నారు. అసలు స్వచ్ఛమైన పాల లభ్యత అనేది సమస్యగా మారిపోయింది. విచ్చలవిడిగా సాగుతున్న పాలకల్తీ ప్రజారోగ్యానికి సవాల్‌గా పరిణమిస్తున్నది. ప్రపంచంలో అనేక దేశాల్లో పాల కల్తీలు ప్రమాదకర స్థాయికి చేరుకున్నాయనే చెప్పొచ్చు. భారతదేశానికి సంబంధించి కూడా ఎన్నో సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకోవాల్సిన పరిస్థితులు కూడా వచ్చాయి. దేశ ప్రజలకు విక్రయించే పాలల్లో అరవై శాతంపైగా కల్తీయేనన్న వాస్తవాన్ని సాక్ష్యాత్తు జాతీయ ఆహార భద్రతా ప్రమాణాల మండలి ఏనాడో వెల్లడించింది. అప్పట్లో దేశంలో వివిధ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహిస్తే అధికశాతం శాంపిల్స్‌లో కల్తీ బయటపడింది. ఇలాంటి సందర్భాల్లో సర్వోన్నత న్యాయస్థానం కల్పించుకొని ఇంతపెద్ద సమస్యపై పాలకులు ఏం చేస్తున్నారో చెప్పాలంటూ నిగ్గుతీసి అడిగింది. దీనిని నిలువరించడంలో విఫలమవుతున్న అధికారగణంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారంటూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను సుప్రీంకోర్టు ప్రశ్నించిన సందర్భాలున్నాయి. యేడాది యేడాదికి పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా పాల వినియోగం అంతకంతకు పెరిగిపోతున్నది. కానీ ఉత్పత్తులు ఆ స్థాయిలో జరగడం లేదు. ప్రస్తుతం లెక్కల ప్రకారం దాదాపు ముప్పైశాతంపైగా లోటు ఉన్నట్లు అధికార వర్గాలే అంగీకరిస్తున్నాయి. హోటళ్లల్లో విక్రయించే పన్నీర్ బటర్ మసాల వంటి కూరల్లో సింథటిక్ పాలను అధికంగా వాడుతున్నట్లు బయటపడింది. బీహార్, ఒడిశా, ఉత్తర ప్రదేశ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాల్లో భారీ ఎత్తున కల్తీ జరుగుతున్నట్లు వెలుగు చూసింది. తెలుగు రాష్ట్రాల్లో కూడా కల్తీ చేస్తున్న వ్యాపారులు ఎన్నోసార్లు పట్టుబడ్డారు. ఒక పాల వ్యాపారి ఇంటిపై దాడిచేసి యూరియా, డిటర్జెంట్ వంటి రసాయనికాలతో తయారు చేసినకృత్రిమ పాలను గతంలో కనుగొన్నారు. గ్రామాల నుంచి వచ్చే పాల అమ్మకందార్లు ఎక్కడపడితే అక్కడ ఏ నీళ్లంటే ఆ నీళ్లను పాలల్లో కలుపుతున్నారు. ఫ్లోరైడ్ తదితర రసాయనికాలు ఉన్న నీళ్లను కలపడంతో ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. పాల ఉత్పత్తిని పెంచేందుకు పాలకులు ప్రవేశపెడుతున్న పథకాలు అంతగా సఫలీకృతం కావడం లేదు. భారీ ఎత్తు చిన్న,సన్నకారురైతులకు సమృద్ధిగా పాలిచ్చే సంకరజాతి ఆవులను, గేదెలను సరఫరా చేశారు. కానీ అందుకు అవసరమైన మౌలిక వసతులు కల్పించకపోవడంతో గిట్టుబాటుకాక అధికశాతం మంది రైతులు పాడిపశువులను అమ్ముకున్నారు. ముఖ్యంగా గతంలో ఉన్న ఖాళీ భూములు, మైదానాలు లేకపోవడం, ఉన్న భూములను ఎవరికివారు కంచెలు ఏర్పాటు చేసుకోవడంతో పశువులను మేపడం భూమిలేని వారికి కష్టతరంగా మారిపోయింది. దీంతో గిట్టుబాటుకాక సన్నకారు, చిన్నకారురైతులు పాలవ్యాపారానికి మంగళం పాడారు. గ్రామాల నుంచి కాకుండా పట్టణాలు, నగరాల నుంచి పాలు గ్రామాలకు వచ్చే దురదృష్టపు పరిస్థితులు దాపురించాయి. ప్రభుత్వ ఆధీనంలో నడుస్తున్న డయిరీలు నష్టాలబాటలో మూసివేతకు దగ్గరవుతున్నాయి. పాలకుల వద్ద నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడం, పాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని చర్యలు తీసుకోకపోవడం వల్ల ఈపరిస్థితులు ఏర్పడుతున్నాయి. మహాత్ముడు కూడా వ్యవసాయ అనుబంధ రాబడి పెంచితే తప్ప కోట్లాది గ్రామీణ పేదలపరిస్థితి మెరుగుపడదని ఎన్నోసార్లు వక్కాణించారు. పాల ఉత్పత్తి అందుకు ఒక మార్గం. కానీ ఆ కోణంలో పాలకులు ఆలోచించి పథకాలు ప్రవేశపెడుతున్నారు కానీ అవి ఏ మేరకు ఆచరణయోగ్యమో రైతులకు ఎంతవరకు ప్రయోజనకరంగా ఉంటాయో ఆచరణలో చూపించలేకపోతున్నారు. ఫలితంగా రానురాను చిన్నసన్న కారు రైతులు పాడిపశువుల పెంపకానికి ఇష్టపడకపోవడంతో పాలఉత్పత్తులు గణనీయంగా తగ్గిపోతున్నాయి. వర్షాకాలంలోనే ఈ పరిస్థితులు ఉంటే వేసవిలో పాల కొరత మరింత పెరిగే అవకాశముంది. ఆ కొరతను భర్తీ చేసేందుకు కొందరు దళారులు పెద్దఎత్తున కల్తీపాలను ప్రవేశపెడతారు. ఈ కల్తీ పాలు ప్రజారోగ్యాన్ని కాటువేయక మానవు.

> గొప్పగొప్ప వివాదాలను పరిష్కరించగలిగేది సమర్థులు లేదా వ్యతిరేకులు మాత్రమే. తటస్థులు కాదు.
>
> సిసిరో



> మనలో లోపాలే లేవనుకోవడానికి మించిన తప్పిదం మరొకటి లేదు.
>
> కార్లైల్



## ప్రజావాక్కు



### సంస్కృతానికి తిలోదకాలు

భారతదేశానికి గుర్తింపును,ఉనికిని ప్రపంచదేశాలకు చాటి చెప్పింది సంస్కృత భాష అటువంటి అతి ప్రాచీన భాష అయిన సంస్కృతానికి రాష్ట్ర ప్రభుత్వం తిలోదకాలు ఇస్తూ అమల్లోకి తీసుకురానున్న నిర్ణయం తీవ్ర విమర్శలకు, వ్యతిరేకతకు దారి తీస్తోంది. కాగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో పనిచేస్తోన్న దాదాపు ఐదువేల మంది సంస్కృత భాషోపాధ్యాయులకు ఉద్యోగభద్రతకుగండిపడుతోంది. ప్రస్తుత విద్యాసంవత్సరంలో పదో తరగతి చదువుతూ వచ్చే యేడాది మార్చి నెలల్లో పబ్లిక్ పరీక్షలురాయనున్న విద్యార్థులకు కాంపోజిట్ సంస్కృతం పరీక్షను ఎత్తివేయనున్నట్లు ప్రభుత్వం కొద్ది రోజుల క్రితం సంకేతాలు ఇచ్చింది. దానితో అటు విద్యార్థుల్లోను, ఇటు సంస్కృతం బోధించే ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళన ప్రారంభమైంది. ఇక సంస్కృతం బోధించే టీచర్ల అవసరం లేకపోవడంతో వీరందరి ఉపాధి రోడ్డునపడే ప్రమాదం ఏర్పడింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### బకాయిలు చెల్లించాలి

నిత్యవసర, విద్యుత్, రవాణా, గ్యాస్ వంటి మానవ వినియోగ వస్తువుల ధరలు గత రెండేళ్లలో విపరీతంగా పెరిగాయి. ప్రభుత్వ ఉద్యోగ, పింఛన్‌దారులకు చెల్లించవలసిన కరవు భత్యం (డిఎ) చెల్లించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుంది. వేతన సవరణ బకాయిలు, సరెండర్ లీవ్, జిపిఎఫ్, ఎపిజిఎల్ ఐ రుణాలు, రవాణా ఛార్జీలు, అలాగే మరణించిన ఉద్యోగులకు చెల్లించవలసిన రాయితీలు గత మూడేళ్లుగా చెల్లించకపోవడంతో తీసుకునే వేతనానికి ఖర్చులకు పొంతన లేక దర్జాగా బతికిన ఉద్యోగులు అప్పుల పాలైఅవహేళనకు గురై మానసిక వేదనను అనుభవిస్తున్నారు.

-ఎం.ధర్మరాజు, ధవళేశ్వరం

### పెట్రోల్ బంకుల్లో తనిఖీలు చేపట్టాలి

కొన్ని పెట్రోలు బంకులు వాహన వినియోగదారులను వివిధ రకాలుగా మోసంచేస్తున్నాయి. పెట్రోల్‌లోనాప్తా అనే రసాయన మిశ్రమం కలపడం ద్వారా కల్తీకి పాల్పడుతున్నారు. అలాగే ఇంధనం సాంద్రతను చూపకపోవడం, వాస్తవం కంటే ఎక్కువ రీడింగ్ చూపించేటట్లుగా మీటర్‌లను అమర్చడం, పొడవైన పైపుల ద్వారా వాహనాలలోనికి ఇంధనాన్ని నింపడం ద్వారాను, ఇంధనం కొలత సరిచూడటానికి తగిన కొలత పాత్రలను అందుబాటులోఉంచకపోవడం, ఇంధనం నింపేటప్పుడు మీటర్‌ను జీరో చేయకపోవడం వంటిచర్యలతోమోసం చేస్తున్నారు.

-డి.మోహన్, శ్రీకాకుళంజిల్లా

### స్థలాల పంపిణీలో మోసాలు

రాష్ట్ర రాజధానిలో ఇళ్ల స్థలాల పంపిణీకి రాష్ట్రపాలకులు కుటీల ఆలోచనలతో ప్రజాధనం వృధా తప్ప ఎటువంటి ప్రయోజనం లేదు. రాజధాని విశాఖ అంటారు. అమరావతిలో ఎటువంటి మౌలిక వసతులు లేకుండా ఉపాధి లేకుండా సెంటు స్థలం ఇచ్చి ఎవరిని మోసం చేస్తున్నారు. భూములు ఇచ్చిన రైతులకు కౌలు డబ్బులు కూడా ఇవ్వలేని దౌర్భాగ్యస్థితికి రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తీసుకొచ్చారు. రాష్ట్ర హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు కూడా ఏర్పాటుచేయని పాలకులు పేదలకు స్థలం ఇవ్వడం వలన ఎటువంటి ఉపయోగం ఉండదు. నాలుగు సంవత్సరాలుగా దురాలోచనలతోపాలన సాగిస్తున్నారు. ప్రజావేదిక కూలగొట్టారు.కనీసం ఆ వ్యర్థాలనుకూడా తొలగించలేదు. పాలకుల విధ్వంసాన్ని రాష్ట్ర ప్రజలంతా అసహ్యించుకుంటున్నారు.

-కె. కోటేశ్వరరావు, విశాఖపట్నం

### అధికార మార్పిడి జరిగేనా?

వరుస ఓటములతో కృంగికృశించిపోయిన కాంగ్రెస్ పార్టీకి కర్ణాటక గెలుపు వెయ్యి ఏనుగుల బలాన్ని ఇచ్చి ఉంటుంది. ఆ పార్టీ నాయకులలో కొండంత విశ్వాసాన్ని నింపి ఉంటుంది. అయితే ఈ విజయం ఆ పార్టీకి అంత సులభంగా దక్కలేదు. నాయకులు,కార్యకర్తలు ఏకమై ఐకమత్యంతో పనిచేయడం వల్లనే కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించగలిగింది. కర్ణాటకఅనేకాదు గత సంవత్సరం చివరిలో జరిగిన హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల్లోనూ గెలచి కాంగ్రెస్ పార్టీ ఆరాష్ట్రంలోనే అధికారంలోకి రాగలిగింది. రెండు రాష్ట్రాలలో అధికారంలో ఉన్న బిజెపిని మట్టికరిపించగలిగింది. తెలంగాణలోనూ అలాంటి ఘటనే సాధించగలుగుతుందా? అధికార టిఆర్ఎస్‌కి చెక్‌పెట్టి ఇంటికి పంపగలుగుతుందా? ఆపార్టీ హాట్రిక్ ఆశలపై నీళ్ల చల్లగలుగుతుందా? బిజెపిని మరోమారు మూడోస్థానానికి పరిమితం చేయగలుగుతుందా? తెలంగాణలో ఏం జరగబోతోంది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### అక్రమ కట్టడాలను నిరోధించాలి

తెలంగాణ రాష్ట్రంలోని కొన్ని పోలీసు స్టేషన్‌లలో ఇంటి స్థలాల పెండింగ్ కేసులలో అక్రమ నిర్మాణాలు ఇంటి స్థలాల కబ్జాలకు సంబంధించిన కేసులు కొన్ని నెలలుగా పెండింగ్‌లో ఉండి దరఖాస్తుదారులు న్యాయం జరగాలని చాలా ఇబ్బందులు పడుతున్నారు.ఇంటిస్థలాల ఆక్రమణ కబ్జాదారుల కట్టడాలను నిర్మూలించాలి. మహిళలకు వికలాంగులకు తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# రాజకీయాలు తారుమారవుతాయా?

***కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీ ఆప్‌పార్టీ కేజ్రీవాల్, వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి 2024లో వారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లో ఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొనిపోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవడానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి.***



రావులపాటి సీతారాంరావు

బిజెపి, సార్వత్రిక ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ కొత్త రాజకీయానికి తెరదీసింది. సగటు మనిషి ఎంతగా రాజకీయం అర్థం చేసుకున్నా పొర వెనుక పొర, తెర వెనుక తెర తొలగించే ప్రయత్నం చేయడానికి ఓటరుకు సమయమూ, సందర్భమూ అర్థం కావడం లేదు. పాత కాలంలో దాదాపు ఏకపక్షంగా కాంగ్రెసు దేశాన్ని పాలించింది. ఆ పాలనతో అట్టడుగు పేదవాడు ఎంతవరకు పేదరికాన్నించి బయటపడ్డాడో చెప్పడం కష్టం కానీ ఇందిరా గాంధీ ప్రధానమంత్రిగా 'గరీబీ హటావ్' అన్న నినాదంతో పేదరిక నిర్మూలన మీదకు దేశ ప్రజల దృష్టిని మరల్చడంలో కృతకృత్యురాలైంది. జవహర్‌లాల్ నెహ్రూ విదేశాంగ విధానం సరైన బాటలో ఉండే రీతిలో అలీన విధానాన్ని ప్రవేశపెట్టి అంతర్జాతీయంగా భారతదేశం ఒక ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకునే తీరులో వ్యవహరించడంతో ఆయన వేసిన బాటలోనే చాలా సంవత్సరాలు పాలకులు మారినా నడవక తప్పలేదు. మధ్యలో వచ్చిన ప్రధాన మంత్రులు కాలపరిమితుల వల్ల నిర్దిష్టమైన ముద్ర అటు ప్రణాళిక బద్ధపాలనలో కానీ ఇటు రాజకీయంగా దేశాన్ని బలంగా తీర్చిదిద్దడంలో కానీ వేయలేకపోయారు. ఆర్థికంగా బలహీనపడిన దేశానికి ప్రధాన మంత్రి పి.వి నరసింహారావు సంస్కరణలతో ఒక దశ, దిశను కల్పించడంతో దేశం తెప్పరిల్లింది. రాజకీయంగా పార్టీకి బలమైన నాయకత్వాన్ని అనేక కారణాల వల్ల ఇవ్వలేకపోయినాఆయన తలపెట్టిన ఆర్థిక సంస్కరణల వల్ల కాంగ్రెస్ పార్టీ ఒక విధంగా పుంజుకొని తర్వాత కాలంలో సోనియా నాయకత్వంలో దాదాపు పదేళ్ల యు.డి.ఏ పేరుతో దేశాన్ని పాలించింది. అంతకు మునుపు బిజెపి ప్రధాన మంత్రి వాజ్‌పాయి ఎన్డీయే కూటమితో సామరస్య ధోరణిలో, రాష్ట్రాలను సమన్వయపరుస్తూ అభివృద్ధి మీద దృష్టి పెట్టి వ్యక్తిగత ఆర్భాటాలకూ, తానే అన్నీ చేసానని చెప్పుకొనే ప్రచారానికి అతీతంగా పాలనను అందివ్వటంలో విజయాన్ని సాధించారు. కానీ ఎన్నికల్లో విజయం ఆ సమయంలో బిజెపిని వరించలేదు. రెండు సార్వత్రిక ఎన్నికలలో (2014, 2019) వరుసగా విజయాలను సాధించిన బిజెపి ఈసారి హ్యాట్రిక్‌ను వదులుకోదల్చుకోలేదు. అందుకే సామ, దాన, భేద దండోపాయాలను ప్రయోగించడానికి సిద్ధపడింది. మోడీ ఏకైక లక్ష్యం ఈ ఎన్నికలలో గెలుపే! అందుకోసం అనవసరపు ప్రణాళికలను, సిద్ధాంతాలనూ ప్రజల దృష్టికి తేకుండా అత్యంత లాఘవంగా రాజకీయ పార్టీలలో విభేదాలు సృష్టించి బయట ఒక తీరుగా, అంతర్గతంగా మీరో తీరుగా పార్టీలను వశపర్చుకొని విజయాన్ని సాధ్యం చేసుకోవడం ధ్యేయంగా పెట్టుకొని అమిత్ షాతో కలిసి పావులు కదిపే రీతిలో వ్యవహరించడం రాజకీయ పండితులు గమనించారు. మీడియాకు కూడా కేంద్రం, రాష్ట్రాల స్థాయిలో ఏమి జరుగుతున్నదో తెలుసుకానీ, మీడియా అనేక కారణాల వల్ల పార్టీలను, వ్యక్తులను సమర్థించడం సాగిస్తూ, ఏది హితవు, ప్రజలకు ఏది నష్టం చేకూరుస్తుంది అన్న అంశాలను పక్కన పెట్టి, రాజకీయ పార్టీల కొమ్ముకాస్తున్నదేమో అన్న అభిప్రాయం ప్రజలలో కలుగుతున్నది. సర్వేలు, ఎగ్జిట్‌పోల్స్, ఫార్స్‌గా మారాయి. బలమైన ప్రజాభిప్రాయాన్నితమకు అనుకూలంగా మార్చుకొనే పార్టీలు పి.కె. లాంటి వ్యక్తుల ఎన్నికల వ్యూహాలమీద ఆధారపడటం 2014 సంవత్సరం నుంచి బలంగా జరుగుతున్న సంగతిని ఎవరూ కాదనలేకపోతున్నారు. సోషల్ మీడియా కూడా రాజకీయాల తీరుతెన్నులను ప్రభావితం చేసే స్థాయికి ఎదిగింది. ఎవరు సమర్థులు, ఎవరు కాదు అన్నది కాదు. ఎవరు ఏ విధంగా గెలవగలరు అన్నదే గీటురాయిగా మారింది. తమ పార్టీని బలపర్చుకొని ఒడిశా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలలో పాగా వేయడమే కాకుండా తమపార్టీ అధికారంలోకి తెచ్చుకోవాలని ఈ మధ్యకాలంలో బిజెపి వేసిన ఎత్తుగడ ఫలిస్తున్న సంకేతాలు కనపడకపోవడంతో స్ట్రాటజీ మార్చి కొత్త ప్రయోగాన్ని తలపెట్టడం విశేషంగా భావించక తప్పదు. ఇండియా అన్న పేరుతో చాలా రాజకీయ పార్టీలతో కూడుకున్న ప్రతిపక్షాలు గట్టిపోటీని మోడీ నాయకత్వానికి ఇవ్వడానికి సిద్ధపడ్డాయి. ప్రతిపక్ష పార్టీలు ఒక కూటమిగా ఏర్పడలేవని, ఎవరిని ప్రధానమంత్రి





గా ప్రతిపాదించాలో వారుతేల్చుకోలేని విషయమని, కలగూరగంప లాంటి విపక్షాలు తనను,తన పార్టీని ఓడించలేవని ప్రధాన మంత్రి అప్పటి పరిస్థితులను అంచనా వేసుకోవడంలో తప్పులేదు. నిజానికి నెలక్రితం పరిస్థితి ఆ విధంగానే ఉంది. ఇంటాబయటా ప్రధానికి ఎదురే లేదు అన్న రీతిలో పరిస్థితులు కనపడ్డాయి. మమతా బెనర్జీ, నితీష్‌కుమార్, శరద్‌పవార్ లాంటి నాయకులు కాంగ్రెస్‌తో జతకట్టే పరిస్థితే లేదని అప్పుడు విశ్లేషకులు కూడా భావించారు. కానీ రాహుల్ పాదయాత్ర ఏర్పరిచిన సానుకూల వాతావరణంతో పాటు రాహుల్‌కు రెండేళ్లశిక్ష, పరువు నష్టంకేసులో ఇవ్వడంతో పాటు లోక్‌సభ నుంచి అతడిని తొలగించడం, ఉంటున్న అధికార నివాసాన్ని ఖాళీ చేయించడం వంటి సంఘటనలు మోడీ ప్రభుత్వానికి ఎదురుగాలి వీచేటట్లు చేశాయి. అంతేగాదు మణిపూర్, హర్యానా సంఘటనలు, మణిపూర్‌లో కాంగ్రెస్ నేతృత్వంలో సంఘటనా స్థలాలను దర్శించడం,ప్రధానమంత్రి అంత దారుణమైన సంఘటనలో చాలా రోజులు స్పందించలేదని, స్పందించినా కొన్ని సెకడ్లు మాత్రమేనని, పార్లమెంటు సమావేశాల్లో పాల్గొనకుండా, ఇతర నాయకులతో ప్రకటనలు ఇప్పిస్తూ సమావేశాలను కావల్సినంత సీరియస్‌నెస్‌తో ఆ స్థాయిలో తీసుకోకపోవడం ప్రజలకు మింగుడుపడటం లేదని ఇండియా కూటమి దాడికి దిగటంతో బిజెపి సెల్ఫ్ డిఫెన్సులో పడిపోయింది. దీనికి విరుగుడుగా రాబోయే ఎన్నికలలో ఏదో విధంగా అధికారం పోగొట్టుకోకుండా, మరింతగా బలాన్ని పెంచుకోవాలనే తపనతో ప్రధానమంత్రి పని చేయసాగారు. వ్యూహంలో మొదటి భాగంగా ప్రెసిడెన్షియల్ ఫామ్ ఆఫ్ గవర్నమెంట్ అని బయటకు చెప్పకుండా మోడీని ఏకైక నాయకుడిగా హైలైట్ చేస్తూ, రాష్ట్రాలలోని ప్రభుత్వాల ఉనికిని కోల్పోయే విధంగా పార్టీలను తమ చేతులలోకి తీసుకొని గట్టి ప్రభుత్వం దిశగా వచ్చే ఎన్నికలు తర్వాత అధికారాన్ని చెలాయించాలనే ధ్యాసలో ఉన్నట్లు విమర్శనాత్మకంగా రాజకీయాలను చూసేవారు భావిస్తున్నారు. ఎన్డీయేలో చిన్నాచితకా పార్టీలతోపాటు అటు మహారాష్ట్రలో శివసేన పార్టీని, శరద్‌పవార్ పార్టీని చీల్చి కొంతవరకు అనుకున్న రీతిలో బలాన్ని చేకూర్చుకొనే దిశలో బిజెపి విజయవంతం అయిందని భావిస్తున్నారు. అయితే కొన్ని రాష్ట్రాలలో అధికారంలో ఉండటమే కాకుండా కాంగ్రెస్ పెద్దపార్టీగా మిగతా పార్టీలు అంటే నితీష్ కుమార్ పార్టీ, లాలూప్రసాద్, ములాయం సింగ్ యాదవ్ కుమారునిపార్టీ ఇలా అసలైనవారి పార్టీలు బలహీనపడ్డా, బలమైన నాయకులను మళ్లీ అధికారంలోకి తీసుకొని రావడానికి కాంగ్రెస్‌పార్టీ అవసరమైతే నాయకత్వాన్ని వదులుకోనైనా సరే ఇండియానువచ్చే ఎన్నికలలో విజయం సాధించే దిశగా అన్ని ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్న మాటనిజం. తెలంగాణలో బి.ఆర్.యస్, ఆంధ్రప్రదేశ్‌లో వైయస్‌ఆర్‌పార్టీ, ఒడిశాలో పట్నాయక్ పార్టీలను చాకచక్యంగా న్యూట్రల్‌గా ఉండేట్లు చేసి ఎన్నికల తర్వాత లబ్ధిపొందాలని బిజెపి బయటకు చెప్పకుండా ప్రయత్నాలు చేస్తుందని వదంతులు వ్యాపించిన ఈ తరుణంలో ఎంతవరకు ఇలాంటి వ్యూహం బిజెపికి మేలు చేకూరుస్తుందని ఆలోచించినప్పుడు నిజమేనేమో అనేఅనుమానం కలగటంసహజం. కానీ బిజెపి కానీ,ఎన్డీయే కానీ అలాంటి సంకేతాలు ఎక్కడా బయటపెట్టిన దాఖలాలు లేవు. ఒకవేళ అది పథకం ప్రకారం జరుగుతున్న రాజకీయ కార్యక్రమమైతే నిజంగానే విపక్షాలకు ఇబ్బందిగానే మారుతుంది. రాజకీయ ఎత్తుగడలు కనుక్కోవటం కేవలం అస్పష్టంగా నాయకులు ఇచ్చేసంకేతాలను ఆధారం చేసుకొని నిపుణులు అంచనాలకు వస్తారు. తెలంగాణలో లిక్కర్ వ్యవహారం సెన్సేషనల్‌గా మారటం మాత్రమే జరిగింది. కానీ ముఖ్యులు అరెస్టుల పర్వం దాకా వెళ్లిన దాఖలాలు లేవు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా అరెస్టులు జరిగినా, అప్రూవర్ వ్యవహారం నడుస్తున్నది. కాంగ్రెస్ ఓటు బ్యాంకులను ఈ రాష్ట్రాలలో చాలావరకు హస్తగతం చేసుకున్న అధికారంలోని పార్టీలు వారిఅవసరాల మేర కేంద్ర ప్రభుత్వాన్ని అంటే మోడీకి ఎన్నికలలో పరోక్షంగా సహరిస్తూ, బయటకు మాత్రం సమదూరం పాటిస్తున్నట్లు వ్యవహరించేసూచనలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ పుంజుకోకుండా నిర్వీర్యం చేయడం ఒక ఎత్తుగడ. అయితే బిజెపికి చాపకింద నీరులా సహకరించడం మరొక ఎత్తుగడ. ఫలితాలు ఇలా ఉంటాయి అనిచెప్పే అవకాశలు కొంచెంతక్కువగా కనపడుతున్నాయి. కేంద్రంతో ఢీకొట్టే ఢిల్లీఆప్‌పార్టీ కేజ్రీవాల్, వెస్ట్‌బెంగాల్ మమతా బెనర్జీలను రాజకీయంగా అణగద్రొక్కటమే ఏకైకలక్ష్యంగా భావిస్తున్న బిజెపి2024లోవారిని కోలుకోలేని దెబ్బకొట్టి 2029లోఒడిశా, ఎపి తెలంగాణా అధికారపార్టీలోని నాయకుల పనిపట్టే వ్యూహం అమలుపర్చే అవకాశాన్ని కాదనలేం. ఇండియా కూటమి పురోగతి ఇప్పట్లో అంచనా వేయడం కష్టం. ఎదురుగాలి వీస్తున్నా ఎన్డీయే అధికారం నుంచి కొట్టుకొని పోయే ప్రమాదం కనపడటం లేదు. రాజకీయాల్లో ఒక గంటచాలు పూర్తి చిత్రపటం చిన్నాభిన్నం అవ డానికి. అంచనాలకు అందరి ఫలితాలు రావడానికి. ●

# పౌష్టికాహార లోపాన్ని అధిగమించేదెలా?

**యం. సురేష్‌బాబు**

రెండువేల పదమూడు నుండి భారతదేశం జిడిపిలో యాభై శాతం పెరుగుదల ఉన్నప్పటికీ ప్రపంచంలోని పోషకాహార లోపం ఉన్న పిల్లల్లో మూడింట ఒక వంతు కంటే ఎక్కువ మంది భారతదేశంలో నివసిస్తున్నారు. వీరిలో మూడేళ్లలోపు పిల్లల్లో సగం మంది తక్కువ బరువుతో ఉన్నారు. భారతదేశంలో పోషకాహార లోపానికిప్రధాన కారణాలలో ఆర్థిక అసమానత ఒకటి. జనాభాలోని కొన్ని ప్రాంతాల్లో తక్కువ ఆర్థికస్థితి కారణంగా వారి ఆహారం తరచుగా నాణ్యత, పరిమాణం రెండింలోనూ ఉండదు. పోషకాహార లోపం ఉన్న స్త్రీలకు ఆరోగ్యకరమైన పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు సమాజానికి దీర్ఘకాలిక నష్టాన్నికలిగిస్తారు. మంచి ఆహారం తీసుకునే వారితో పోలిస్తే పోషకాహార లోపం ఉన్న వ్యక్తులు న్యుమోనియా క్షయ వంటి అంటు వ్యాధులను కలిగి ఉంటారు. ఇది అధికమరణాల రేటుకు దారితీస్తుంది. అంతేకాకుండా పోషకాహార లోపం ఉన్నవ్యక్తులు పనిలో తక్కువ ఉత్పాదకతను కలిగి ఉంటారు. తక్కువ ఉత్పాదకత వారికి తక్కువ వేతనాన్ని అందించడమే కాకుండా వారిని పోషకాహార లోపం అనే విష వలయంలో బంధిస్తుంది. కానీ సమాజానికి అసమర్థతను తెస్తుంది. ముఖ్యంగా ఆర్థిక ఉత్పత్తికి శ్రమ ప్రధాన ఇన్‌పుట్ కారకంగా ఉన్న భారతదేశంలో మరోవైపు అధిక పోషకాహారం కూడా తీవ్రమైన పరిణామాలను కలిగి ఉంటుంది. భారతదేశంలో 2021లో జాతీయ స్థూలకాయం రేట్లు స్త్రీలలో 15 శాతం పురుషులలో 19 శాతంగా ఉన్నాయి. కొన్ని పట్టణ ప్రాంతాల్లో 40 శాతం కంటే ఎక్కువగా ఉన్నాయి. 2019, 2021 మధ్య నిర్వహించిన ఎన్‌హెచ్‌ఎస్ ఐదవ రౌండ్ ప్రకారం 15-49సంవత్సరాల వయస్సుగల స్త్రీలలో 6.4శాతం పురుషులు 4.0శాతం ఉబకాయంతో ఉన్నారు. అదే వయసులో 17.6 శాతం స్త్రీలు, 18.9 శాతం పురుషులు అధిక బరువు కలిగి ఉన్నారు. కానీ అది ఉబకాయం కాదు. ఉబకాయం హృదయ సంబంధ వ్యాధులు, మధుమేహం, కేన్సర్లు దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు వంటి అనేక నాన్-కమ్యూనికేబుల్ వ్యాధులకు కారణ మవుతుంది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు ముగ్గురిలో ఒకరికి పోషకాహార లోపం ఉందని అంచనా వేయబడింది. పొట్ట తగ్గడం, విటమిన్ లేదా ఖనిజాల లోపం, అధిక బరువు ఉబకాయం లేదా ఆహార సంబంధిత నాన్ కమ్యూనికేబుల్ వ్యాధులు. అభివృద్ధి చెందుతున్న దేశాలలో పోషకాహార లోపం సర్వసాధారణం. గ్రామీణ ప్రాంతాలలో కంటే పట్టణ మురికివాడలలో నివసిస్తున్న వారిలో ఈ లోపం ఎక్కువగా ఉంది. పోషకాహార లోపంపై అధ్యయనాలు జనాభాను శిశువులు, ఐదేళ్లలోపు పిల్లలు, కౌమారదశలు, గర్భిణీ స్త్రీలు, పెద్దలు, వృద్ధ జనాభాతో సహా వివిధ సమూహాలుగా వర్గీకరించారు. పోషకాహార లోపం అనేది పోషకాల కొరత. దీని ఫలితంగా ఎదుగుదల కుంటుపడుతుంది. దీనికి ఉపవాసాలు చేయడం, అనారోగ్య పరిస్థితులు, పేదరికం, మూఢనమ్మకాలు, అవగాహన రాహిత్యం, సాంఘిక, ఆర్థిక కారణాలు, అపరిశుభ్రత ముఖ్యకారకాలు. దీర్ఘకాలంగా పోషకాహారం లోపిస్తే పెరుగుతున్న పిల్లల్లో ఫలితాలు తీవ్రంగా ఉంటాయి. వీరిలో జీవక్రియా రేటు అధికంగా ఉండి తగినంత కార్బోహైడ్రేట్లు, కొవ్వులు నిల్వ ఉండవు. కాబట్టి కొద్ది కాలలంలోనే ఈ నిల్వలు కరిగిపోయి పిల్లలు తమ శరీర ద్రవ్యపదార్థాన్ని కోల్పోతారు. దీనివల్ల వ్యాధి నిరోధక శక్తి తగ్గి అనారోగ్యానికి గురవుతారు. కాలరీ పోషకాహార లోపం శక్తిజనకాలైన కార్బోహైట్రేట్లు, కొవ్వులు తగిన మోతాదులో తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారు. దీనిని శక్తి పోషకాహార లోపంకూడా అంటారు. ప్రోటీన్ పోషకాహార లోపం అంటే ప్రోటీన్లు అమైనో ఆమ్లాలు తక్కువగా ఉన్న ఆహారం తీసుకునే పిల్లల్లో ఈ లోపం కనిపిస్తుంది. ●

# అంతర్జాల చెరలో చిక్కిన యువత

**బి. మధుపాళి**

డిజిటల్ ఇండియాలో 1.2 బిలియన్ మొబైల్ ఫోన్ వినియోగదారులు, 600 మిలియన్లకుపైగా స్మార్ట్ ఫోన్ ఉపయోగించే ప్రజలున్నారు. డెలాయిట్ అధ్యయనం ప్రకారం 2030 నాటికి స్మార్ట్‌ఫోన్ వినియోగదారుల సంఖ్య ఒక బిలియన్ దాటవచ్చని, రాబోయే రోజుల్లో మానవాళి అనుదిన భవిత చరవాణివలలో చిక్కవచ్చని అంచనా వేస్తున్నారు. నేడు స్మార్ట్‌ఫోన్ దూరని ఆవాసంలేదు. చేరనిప్రదేశంలేదు. మనిషికి మరోఅంగమై, నరున్ని బానిసను చేసి ఆడిస్తున్న స్మార్ట్‌ఫోన్ వినియోగం పాఠశాల విద్యార్థుల చేతుల్లోకి చేరి వారిని బందీలుగా మార్చి లేత మనసులపై తీవ్ర ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నదని యునెస్కోతాజా నివేదిక స్పష్టం చేస్తున్నది. వాహనం నడపడానికి డ్రైవింగ్‌లైసెన్స్, ఓటు వేయడానికి కనీస వయసు, బస్సులో టిక్కెట్టు తీసుకోవడానికి వయసు,పెళ్లి చేసుకోవడానికి నిర్దిష్ట వయస్సు ఉండాలని చట్టం స్పష్టం చేస్తున్నప్పటికీ సెల్‌ఫోన్ వాడడానికి ఏ వయోపరిమితులు లేకపోవడమే అసాధారణంగా అసంబద్ధంగా తోస్తున్నది. పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని సార్వత్రికంగా నిషేధించాల్సిన సమయం ఆసన్నమైందని యునెస్కో ఇటీవల వెల్లడించింది. చిన్నారుల ఏకాగ్రతను భంగం చేస్తూ చదువులపై తీవ్ర ప్రభావాన్ని చూపుతూ, సైబర్ బెదిరింపులకు దారి తీస్తూ లేత చిన్నారుల శారీరక మానసిక వికాసాన్ని దెబ్బతీస్తున్నదని తెలుస్తుంది. ఇటీవల ఢిల్లీ ప్రైవేట్ పాఠశాలల విభాగం ప్రకటన ప్రకారం పాఠశాల ఆవరణల్లో స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని కట్టడిచేస్తూ టీచింగ్ లెర్నింగ్ విధానానికి ఊపిరి పోయాలని, ఈ మహాయజ్ఞంలో సంబంధిత విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల నిర్వాహకులు ఒక నిర్ణయానికి రావాలని కోరుతున్నారు. డిజిటల్ టెక్నాలజీ పాఠశాలల్లో కొంత సకారాత్మక మార్పు దారి తీసినా, స్మార్ట్‌ఫోన్ వినియోగంతో దుష్ప్రభావాలే అధికంగా కనిపిస్తున్నాయని చిన్నారులు పెడతోవ పడుతున్నారని మన అనుభవం తెలుపుతున్నది. పిల్లల ఏకాగ్రతకు భంగం కలిగిస్తున్న స్మార్ట్‌ఫోన్లను పాఠశాల ఆవరణలోకి అనుమతించారదని మెజారిటీ ప్రజలు కూడా అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్‌ఫోన్ స్కూల్ బ్యాగులో ఉన్నట్లయితే పిల్లల ఏకాగ్రత దెబ్బతిని,వారి ఆలోచనలు సామాజిక మాధ్యమాలు, నోటిఫికేషన్లు, వీడియో గేమ్స్‌వైపు మళ్లడం జరుగుతున్నది. దీనితో చదువులపై శ్రద్ధతగ్గుతూ, మానసికంగా బానిసలవుతూ, ప్రేమ పేరుతో తమపిల్లల భవితను తమ తల్లిదండ్రులే నాశనం చేస్తున్నారని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారత పాఠశాలల్లో ఫోన్ వినియోగాన్ని నిషేధించినా, అవి క్లాసు రూమ్‌లోకి రాకుండా జాగ్రత్త పడడానికి యాజమాన్యాలు చెమటోడ్చాల్సి



వస్తుందని మరువరాదు. అతిగా స్మార్ట్‌ఫోన్లు వాడితే చదువుల్లో వెనుకబడడం, వ్యసనంగా మారడం, ఏకాగ్రతను ప్రభావితం చేయడం, సామాజిక సంబంధాల్లో ప్రతికూలతలు, మానసికరుగ్మతలు, ఆందోళనలకు దారి తీయడం, భావోద్వేగ సమస్యలు, విచిత్ర ప్రవర్తనలు, నిద్రలేమి లాంటి సమస్యలు జరుగుతున్నాయని మన సత్వవేత్తలు వెల్లడిస్తున్నారు. పాఠశాలలు స్మార్ట్‌ఫోన్ నిషేధిత ప్రదేశాలు కావాలి లేదా ఏఐ యుగంలో వాటి వినియోగానికి స్పష్టమైన పరిమితులు విధించాలి. స్మార్ట్‌ఫోన్లను పిల్లల చేతుల్లో పెడితే అశ్లీల నీలివీడియోల ఉప్పెనలో బాల్యం ఛిద్రం కావచ్చు. పాఠశాలలు సెల్‌ఫోన్లను అనుమతిస్తే పిల్లల మధ్య ఆర్థిక అసమానతలు బయటపడి స్మార్ట్‌ఫోన్ దొంగతనాలు కూడా జరిగే అవకాశం లేకపోలేదు. పిల్లలకు ఫోన్లు,లాబ్‌టాప్‌లు, ట్యాబ్ లాంటి ఉపకరణాలు అనుమతించినప్పుడు వారిని క్షుణ్ణంగా పర్యవేక్షణ చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, పెద్దల మీద పడుతుందని మరువరాదు. విశ్వాన్ని కుగ్రామంగా మార్చిన స్మార్ట్‌ఫోన్ మన జీవితాలను సుఖమయం సౌకర్యవంతం చేసింది. ఆట విడుపుగా పిల్లలచేతికొచ్చిన స్మార్ట్‌ఫోన్ ఆసాంతం లేత మనసులను తనకు బానిసగా మార్చేసుకుంది. ఓటిటిలు, యూట్యూబ్ వీడియోలు, ముఖపుస్తక లైక్‌లు,ఆన్‌లైన్ క్రీడలు,అశ్లీల ఫోర్న్ సమాచారాలు, వాట్సాప్ చాట్‌లు, యువతీయువకులు శారీరక, మానసిక అనారోగ్యాలకు దారి తీస్తున్నాయి. మన దేశీయ పల్లెల్లో సైతం 49 శాతం పిల్లలు స్మార్ట్‌ఫోన్లతో సహవాసం చేస్తున్నారనే చేదు వార్త మనల్ని భయకంపితులను చేస్తున్నది. అంతర్జాల మత్తులో పడిన పిల్లలు ఆత్మహత్యలు, నేరాలకుసైతం వెనుకాడడం లేదు. నట్టింట్లోకి దూరిన అంతర్జాల సౌకర్యంతో బాలలు, కౌమార యువత నెట్టింటి విషవలలో చిక్కిఛిద్రం అవుతున్నారు. కరోనా విపత్తుకు ముందు స్మార్ట్‌ఫోన్లను పిల్లలకు దూరంగా ఉంచినతల్లిదండ్రులే ఆన్‌లైన్ క్లాసుల కారణంగా బతిమిలాడి వారిచేతికి ఫోన్లు ఇవ్వాల్సిన గతి పట్టడం చూశాం. అభివృద్ధి చెందిన ఫిన్‌లాండ్, ఆస్ట్రేలియా, యూకె లాంటి దేశాల్లో పిల్లలు విరివిగా ఫోన్లను ముందు నుంచే వాడుతున్నారు. విద్యాబోధనలో సాంకేతికతకు పెద్దపీట వేస్తున్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు మధ్య అంతర్జాల మాయాజాలం అనివార్యంగా తిష్టవేస్తున్నది. క్యూఆర్‌కోడ్ ఆధారిత ఆధునిక చదువులు వస్తున్నాయి. ఆన్‌లైన్ క్లాసులు విద్యారంగంతో విడదీయరాని బంధాన్నిఏర్పర్చుకుంటున్నాయి. నేడు విద్యారంగంలో ఏఐ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్)పాత్ర అనిర్వచనీయం కానున్నది. పాఠశాల విద్యనభ్యసిస్తున్న 16ఏళ్లు దాటిన యువతకు స్మార్ట్‌ఫోన్ ఇవ్వవచ్చని నిపుణులు తెలుపుతున్నారు. నేడు ఫిన్‌లాండ్‌లో 12యేళ్లు దాటిన పిల్లలకు స్మార్ట్‌ఫోన్లు అనుమతిస్తున్నారని గమనించాలి. స్మార్ట్‌ఫోన్ వినియోగాన్ని నియంత్రిస్తూ, నైతిక విలువల చదువులకు పురుడుపోస్తూ, వ్యక్తిత్వ వికాసానికి ఎరువు వేస్తూ ఇతర ఆరోగ్యకర వ్యాపకాల వైపుమనసుల్ని మళ్లిస్తూ, క్రీడల పట్ల అభిరుచుల్ని పెంచుతూ, నేటిపిల్లలే రేపటి నైపుణ్య నాయకులని చాటాల్సిన సమయం రానే వచ్చింది. ●

# విజయవాడ వార్త

## వీరులపాడు తహశీల్దార్‌కు అవార్డు

వీరులపాడు, ఆగష్టు 15, ప్రభాతవార్త : ఆగష్టు 15న 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు వీరులపాడు తహశీల్దార్ ఆశయ్య నాయక్‌కు బహుమతి ప్రధానం చేశారు.



## బెజవాడలో 144వ సెక్షన్

### కార్యక్రమానికి హాజరైన వారిపై కేసులు నమోదు

విజయవాడ క్రైం,ఆగస్టు 15,ప్రభాతవార్త

బెజవాడలో 144వ సెక్షన్ అమల్లో ఉందని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. ఈ నెల 17న విద్యుత్ ఉద్యోగుల పోరాట కమిటీ ఛలో విజయవాడకు పిలునిచ్చిందని దానికి అనుమతి లేదని,న ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారిపై కేసులు నమోదు చేస్తామని, ఎస్మా చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెజవాడలో 144వ సెక్షన్,పోలీస్ యాక్ట్ అమల్లో ఉన్నాయని,విద్యుత్ సౌధ,బిఆర్టీఎస్ రోడ్డు ప్రాంతాల్లో ప్రత్యేక సిసి కెమేరాలను ఏర్పాటు చేసామన్నారు. నగర వ్యాప్తంగా 3వేల మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేసామని, ఇప్పటికే విద్యుత్ సంఘ నేతలకు నోటీసులు అందచేసామన్నారు.

## మహనీయుల త్యాగఫలం
## మన స్వాతంత్ర్య భారతం

అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తన నివాసంలో జాతీయ జెండాను ఎగురవేశారు.. స్వాంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఎందరో మహనీయుల త్యాగ ఫలం మన స్వాతంత్ర్య భారతం, స్వాతంత్ర్య సమరయోధుల ఆశయ సాధనకు అద్భుతమైన దేశ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కోరుతున్నానని అన్నారు.. అసమానతలు తొలగించి పేదరికాన్ని రూపుమాపి తిరుగులేని శక్తిగా భారత్‌ను తీర్చిదిద్దేందుకు స్పష్టమైన విజన్‌తోప్రయాణం చేయాల్సి అవసరం ఉందన్నారు. తద్వారా 2047 నాటికి భారత్ ప్రపంచ శక్తిగా అవిర్భవిస్తుందన్నారు. ఈసందర్భంగా సిబ్బందికి మిఠాయిలు పంపిణీచేశారు.



## దేశసమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో
# వైకాపా ముందుంటుంది



జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి వందనం చేస్తున్న విజయసాయిరెడ్డి



స్వాతంత్ర్యయోధుల చిత్రపటాలకు నివాళలర్పిస్తున్న విజయసాయిరెడ్డి

-పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, ఎంపి విజయసాయిరెడ్డి

అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి: వైకాపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా స్వాతంత్ర్య యోధులను స్మరించుకుని వారి చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్,ఎంపి వి.విజయసాయిరెడ్డి, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్యనేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగల ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, ప్రజాసామ్యం అన్నారు.

- వివరాలుమెయిన్‌లో -

## స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకోవాలి

: సిపి క్రాంతి రాణా టాటా

విజయవాడ క్రైం,ఆగస్టు 15,ప్రభాతవార్త

స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ఎళ్ళవేళలా దేశ సేవకు,ప్రజా సేవకు ప్రతి ఒక్కరు ముందుకు



జాతీయ పతాకానికి వందనం సమర్పిస్తున్న దృశ్యం

రావాలని సిపి క్రాంతి రాణా టాటా పేర్కొన్నారు. మంగళవారం 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో తొలుత ఆయన జాతీయ జెండాను ఎగురవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సముపార్జన చేసిన అమర వీరుల త్యాగ ఫలితాలను మనం ఇప్పుడు అనుభవిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు సహకరించాలి

: మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు.77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆయనతో పాటు మేయర్ భాగ్యలక్ష్మి,డిపూ ్యటీ మేయర్లు బెల్లం దుర్గ,అవుతు శ్రీశైలజారెడ్డి,చైర్‌పర్సన్ బండి పుణ్యశీల,ఫ్లోర్‌లీడర్ వెంకట సత్యన్నారాయణ, పలువురు కార్పొరేటర్లు గాంధీజీ చిత్ర పటానికి పూమాలలు వేసి ఘనంగా నివాళుల ర్పించారు. అనంతరం మేయర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా,మున్సిపల్ కమీషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో రాబోయే రోజుల్లో మరిన్ని అవార్డులు సాధించే దిశగా పనిచేయాలన్నారు. కాల్వల్లో పూల వ్యర్థాలు,ప్లాస్టిక్,లిక్విడ్,నివాస,వాణిజ్య వ్యర్థాలు నగర ప్రజలు నిత్యం కాలువలో వేస్తున్నారని, ఇప్పటి నుండైన వ్యర్థాలను కాల్వల్లో వేయకుండా శానిటేషన్ సిబ్బంఇకి ఇంటి నుండి వచ్చే చెరెత్తను వారి ఇంటి వద్దనే తడి,పొడి,ప్రమాదకర వ్యర్థాలను వేర్వేరుగా విభజించి ఇవ్వాలన్నారు. మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ అందరి సమిష్టి కృషితో మరింత ముందుకు తీసుకెళ్ళాలని, గాంధీజీ ఆయశయాలకనుగుణంగా ఆయన కలలు కన్న గ్రామ



ప్రశంసాపత్రాలను అందచేస్తున్న దృశ్యం

స్వరాజ్యం కులాల,మతాల పార్టీలకతీతంగా సచివాలయ వ్యవస్థ ద్వారా రాష్ట్ర ప్రభుత్వం పాలన చేస్తూ ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరే విధంగా సంక్షేమ పథకాలను అందిస్తూ,అభివృద్ధి సంక్షఇఏమం రెండు కళ్ళుగా పాలన అందిస్తున్న సిఎంకు ఈ సందర్భంగా ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం నగరపాలక సంస్థలో విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 101 మంది అధికారులు,సిబ్బందికి ప్రశంసాపత్రాలను తమ చేతుల మీదుగా ఆహుతులు అందించారు. కార్యక్రమంలో అదనపు కమీషనర్(ప్రాజెక్ట్) కెవి సత్యవతి,ఇతర విభాగాల అధికారులు,క్షేత్రస్థాయి సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాలుని వినూత్న ప్రదర్శన

విజయవాడ, ఆగస్టు 15, ప్రభాత'వార్త' :ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో బాగంగా సిద్ధార్థ స్కూల్లో 6వ తరగతి చదువుతున్న నాహిత్ చౌదరి



అనే 11 సంవత్సరాల బాలుడు వినూత్న రీతిలో 'మతాలు వేరైనా దైవం ఒకటే – దేశ భాషలు వేరైనా మనుషులంతా ఒకటే' అని హిందూ, క్రిస్టియన్, ముస్లీ మతాల గుర్తింపులు వేయబడిన ప్లేకార్డుతో జాతీయ జెండా చేతబూని వినూత్న ప్రదర్శన చేశాడు.

## ఉచితంగా హెల్మెట్‌ల పంపిణీ

విజయవాడ,ఆగస్టు 15,ప్రభాతవార్త

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్టు 15న విజయవాడ,బెంజి సర్కిల్ వద్ద వియర్ హెల్మెట్–సేవ్ లైఫ్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా




రాపిడో కెప్టెన్స్‌కి 150కి పైగా ఫ్రీగా హెల్మెట్‌లను 5వ ట్రాఫిక్ పోలీసు అధ్యక్షతన రాపిడో కంపెనీ వారు పంపిణీ చేశారు. గ్రీన్ విజయవాడలో భాగంగా ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ప్రజలు 250 మొక్కలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాపిడో సిబ్బంది,150 మంది రాపిడో రైడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు స్ఫూర్తిదాయకం

ఎ కొండూరు, ఆగష్టు 15, ప్రభాత'వార్త' :

**ఎంపిడివో కార్యాలయంలో....**ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను (ఆగష్టు 15) మంగళవారం ప్రజా ప్రతినిధులు, అధికారులు ఘనంగా నిర్వహించారు. ఎ కొండూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు (రాడ్) జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి సిద్దం పద్మ, వెంకటేశ్వరరావు, సర్పంచ్ వెంపాటి రజని, ఎంపిటిసి మెంబర్లు, వైసిపి సీనియర్ నాయకులు దాసరి సతీష్, జాలా ముత్తు డి.శివ, వెంకన్న చౌదరి, సిఆర్‌పి ఎం.పాపారావు, ఎంఈవోలు పాల్గొన్నారు.

**డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.....**ఎన్‌టిఆర్ జిల్లా మైలవరం లోని డాక్టర్ లకిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఇళ్ల రవి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర్య సమరయోదుల త్యాగాలను వారి ఘనతను వివరించారు. ఈ పంద్రాగస్ట్ కార్యక్రమంలో చీఫ్‌గెస్ట్‌గా సిపిడిసి మెంబర్, జడ్ నాగిరెడ్డి పాల్గొని స్వాతంత్ర్య సమర యోధుల చరిత్రలు, త్యాగాల ఘట్టాలను వివరించారు. ఇంకా ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు దావులూరి కిషోర్‌కుమార్, జి.సుబ్బయ్య, రిటైర్డ్ ఆర్మీ సెక్రటరీ, ట్రెజరర్ గూడూరు నాగిరెడ్డి, మైలవరం రెడ్‌క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, వై.ఆర్.సి వాలంటీర్లు, అధ్యాపక, అధ్యాపకేతర, సిబ్బంది పాల్గొన్నారు. అతిధులచే లాంగ్ జంప్, షాట్‌పోర్ట్, వ్యాసరచన, ఎలాక్యూషన్, తదితర పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రశంసా పత్రాలు సర్టిఫికెట్స్ అందచేశారు.



**కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్‌లో.....**ఎన్‌టిఆర్ జిల్లా ఎ కొండూరు మండలం కంభంపాడు విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఎఇ నాగరాజు పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై రాజులపాటి అంకారావు, చీమలపాడు గ్రామ సచివాలయం వద్ద సర్పంచ్ మోర్ల లక్ష్మీ, సాంబశివరావు, పిఏసిఎస్ వద్ద చైర్‌పర్సన్ గుర్రాల వెంకటరావు, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, కెజిబివి వద్ద ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎస్‌కె మీరున్నీసా బేగం, చీమలపాడు హైస్కూలు వద్ద చైర్మన్ బి.బాలకృష్ణ, హెచ్ఎం జిఎం స్వర్ణకుమార్, సిఆర్‌పి ఎన్ ప్రవీణ్, వైఎస్సార్ క్రాంతిపథం (వెలుగు) వద్ద ఎపిఎం రామాల సత్యం, మండల కేంద్రంలో ఎ కొండూరు శాఖ గ్రంధాలయం వద్ద సుబ్బారెడ్డి, గ్రంధాలయ అధికారిణి పి.సత్యప్రసన్న కుమారి, వైఎస్సార్ అగ్రిల్యాబ్ కార్యాలయం వద్ద ఎవో వెంకటేశ్వరరావు, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ఎకె టిప్పుసుల్తాన్ కొచ్చర్ల రాజు తదితరులు పాల్గొని జాతీయ జెండా ఎగురవేశారు.

## కృష్ణలంక,కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరి పీఠ మహా సంస్థాన్‌లో విశేష హోమాలు

విజయవాడ(కృష్ణలంక),ఆగస్టు 15,ప్రభాతవార్త మంగళవారం అమావాస్య సందర్భంగా కృష్ణలంక,పోస్టాఫీసు రోడ్డులో ఉన్న కుర్తాళం పీఠం,శ్రీ సిద్ధేశ్వరి పీఠ మహా సంస్థాన్ లోని ప్రత్యంగిరా దేవి దేవాలయంలో,సిద్ధేశ్వరీ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ సిద్ధేశ్వరానంద భారతి



మహా స్వామి వారి దివ్య ఆశీస్సులతో,మహాసంస్థాన్ కార్యదర్శి గోపాలకృష్ణ పర్యవేక్షణలో అర్చకులు చిట్టా పవన్‌కుమార్ శర్మ,కార్తీక్ కుమార్ శర్మలు విశేష హోమాలను నిర్వహించారు. మంగళవారం ప్రత్యంగిరాదేవి,కాలభైరవ స్వామి,నవగ్రహాలకు విశేష హోమాలను నిర్వహించారు. సంపూర్ణ ఆయురారోగ్య ఐశ్వర్యాలు,గ్రహదోష నివారణ,వ్యాపారాభివృద్ధి,సత్సంతానం,నరఘోష,దృష్టిదోష నివారణ కోసం ఈ హోమాలను భక్తులకు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భంగా అర్చకులు చిట్టా పవన్‌కుమార్ శర్మ పేర్కొన్నారు.అనంతరం విశేషంగా హాజరైన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పవన్‌కుమార్ శర్మ మాట్లాడుతూ ప్రతి అమావాస్య,పౌర్ణమి,అష్టమి నాడు భక్తుల కోసం సామూహిక హోమాలను కూడ నిర్వహిస్తున్నామని తెలిపారు.

## తెదేపా అధికారంలోకి రాగానే పంచాయతీలకు పూర్వవైభవం

- హక్కుల కోసం పోరాడే సర్పంచ్‌లకు సంపూర్ణ మద్దతు
- పసుపు రైతులకు హార్టికల్చర్ సబ్సిడీల పునరుద్ధర
- 14,15 ఆర్థిక సంఘం నిధులు ఇప్పించేలా చొరవ
- 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి: హక్కుల కోసం పోరాడే సర్పంచ్‌లకు తమ పూర్తి మద్దతు ఉంటుందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు.. పంచాయతీలకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని ఆయన హామీ నిచ్చారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాద్రయాత్ర మంగళవారం185వ రోజుకు చేరుకుంది. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా చేతపట్టి ఫ్రీడమ్ వాక్‌లో పాల్గొన్నారు. నిడమర్రులో ఉమ్మడి గుంటూరుజిల్లా సర్పంచ్‌లు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం కొల్లగొట్టిన 14,15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి ఇప్పించేలా చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా లోకేష్ తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యంచేసిందని పలువురు సర్పంచ్‌లు మండిపడ్డారు.

- వివరాలుమెయిన్‌లో -



మంగళవారం జాతీయ జెండాతో పాదయాత్రలో లోకేష్

## ఘనంగా గ్రామాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

వీరులపాడు, ఆగస్టు 15, ప్రభాతవార్త :మండలంలో వివిధ గ్రామాల్లో 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో అధ్యక్షురాలు కోటేరు శ్రీలక్ష్మి, ఎమ్మార్వో కార్యాలయంలో తహసీల్దార్ ఆశయ్యా నాయక్, విద్యాశాఖ కార్యాయలంలో మండల విద్యాభివృద్ధి అధికారి జాన్‌కెనడి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై మహాలక్ష్మణుడు, మండల ప్రజా పరిషత్ పాఠశాల అల్లూరు వీరులపాడు జయంతి వెల్లంకి జుజ్జూరు గ్రామాల్లోని ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రజా ప్రతినిధులు అధికారులు జాతీయ జెండాను ఎగురవేశారు. వీరులపాడు జర్నలిస్ట్ కార్యాలయంలో గోపిశెట్టి వరప్రసాద్, పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ రమావత్ కోటి, వ్యవసాయ సహకార సంఘంలో చైర్మన్ పూల రాంబాబు జాతీయ పతాకావిష్కరణ చేశారు. వైఎస్సార్సీపి నాయకులు మండల కన్వీనర్ ఆవుల రమేష్ బాబు, మాజీ జడ్పీటిసి కోటేరు ముత్తారెడ్డి, వివిధ గ్రామాల్లోని వేడుకల్లో సిపిఎం నాయకులు చాట్ల రవి, సుంద్రరావు, లాల్ అహ్మద్ గౌస్ తదితరులు పాల్గొని స్వతంత్ర దినోత్సవ వేడుకల విశిష్టతను వివరించారు. పదవ తరగతి ప్రధమ స్థాన ఉత్తీర్ణత సాధించి విద్యార్దులకు గోల్డ్‌మెండ్ అందచేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి నాగుల్ మీరా షేక్ కార్పోరేషన్ డైరెక్టర్ షహనాజ్ బేగం పాఠశాల విద్యార్థి కమిటీల చైర్మన్ పూర్వ విద్యార్థుల ట్రస్టు సభ్యులు, కమిటీ నిర్వాహకులు మేడికొండూరు రవికుమార్, జిల్లేపల్లి స్వామి, నాగుల్‌మీరా, జూనియర్ గౌస్ క్రైమ్ ఇండియా టీవి జర్నలిస్టు, ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**వీరులపాడు ప్రెస్‌క్లబ్‌లో....**ఆగష్టు 15న 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంగళవారం వీరులపాడు ప్రెస్‌క్లబ్‌లో ముందుగా జాతిపిత మహాత్మాగాంధీ పటమును పూలమాలాంకృతులను చేసి, దీప ప్రజ్వలన చేసి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు గోపిశెటి ్ట శివ వరప్రసాద్ జాతీయ పతాకమును ఎగురవేశారు. కార్యక్రమంలో వీరితో పాటు ప్రెస్‌క్లబ్ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం

## రూ. 15 వేల కోట్లతో విశ్వకర్మ యోజన

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో విశ్వకర్మల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం సాంప్రదాయ వృత్తుల్లో మరింత నైపుణ్యం తెచ్చేందుకువీలుగా విశ్వకర్మ యోజన పథకం అమలుకు తెస్తున్నట్లు ప్రధాని మోడీ ప్రకటించారు. రూ.15వేల కోట్లను ఈపథకం కోసం కేటాయించామని చెప్పారు. క్షురకులు, సాంప్రదాయ స్వర్ణకారులు, రజకులు ఇతర చేతివృత్తుల కుటుంబాల్లో ఆర్థిక స్వయం సమృద్ధిని కల్పించడమే ఈపథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పట్టణప్రాంత నిరుపేదలను ఆర్థిక అసమానతలనుంచి విముక్తుల్ని చేయడమే తమ పథకం ప్రధాన లక్ష్యమన్నారు.

స్థానిక ఉత్పత్తులను మెరుగుపరచడంలో చిన్నస్థాయి చేతివృత్తుల కార్మికులే కీలకమని వారిలో సాధికారత తెచ్చేందుకే పిఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు,పట్టణాల్లో నిపుణులైన చేతివృత్తులవారికి ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా అమలు అవుతుందన్నారు. వీరికి సులభతర రుణపరపతి, వృత్తినైపుణ్యం, సాంకేతిక మద్దతు, డిజిటల్ సాధికారత, బ్రాండ్‌ప్రమోషన్; మార్కెటింగ్, ముడిసరుకులు అందుబాటులో ఉంచడం వంటివి వారికి చేరువచేస్తే వారినుంచి మెరికల్లాంటి కళాకారులు ఉద్భవిస్తారన్నారు. అంతేకాకుండా ప్రాచీనకాలంనుంచి వస్తున్న సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించినట్లవుతుందని మోడీ పేర్కొన్నారు.

# గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్తపథకం 'మాతృత్వవందన యోజన'

## ఎర్రకోట బురుజు నుంచి ప్రధాని మోడీ వెల్లడి

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ గర్భిణీలు, పాలిచ్చే తల్లులకోసం కొత్తపథకాన్ని ప్రకటించారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం వారికి అందుతుంది. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాలు, లేదా పోస్టాఫీసు ఖాతాలకు జమచేస్తారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లుల మొదటి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఈ నిధులను ఉపయోగించుకునేందుకు వీలవుతుందని ప్రధానిమోడీ తెలిపారు. ఈపథకాన్ని అంగన్‌వాడీ సేవల పథకం పరిధిలోనే అమలుచేస్తారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. రాష్ట్రాల్లోకూడా స్త్రీశిశుసంక్షేమశాఖలు ఈ పథకానికి నోడల్‌ఏజెన్సీలుగా ఉంటాయి. మరికొన్ని చోట్ల రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోని ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలపరిదిలో అమలవుతుందని మోడీ తెలిపారు. కేంద్రీకృత వెబ్ ఆధారిత ఎంఎఐఎస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌సాయంతోనే ఈపథకం అమలుకువస్తుంది. అంగన్‌వాడీ సెంటర్‌లోని ఆశా, ఎఎన్‌ఎం కార్యకర్తలు ఈపథకం అమలుపై శిక్షణ పొందుతారని, సత్వరమే ఈ పథకం అమలుకు తెస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఈపథకం కింద దేశం మొత్తమీద 13 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా దేశంలో మారుమూల గ్రామాలకు సైతం సంక్షేమ పథకాలు అమలుచేస్తామని, దేశంలోని మారుమూలప్రాంతాల్లోని రెండుకోట్లమంది స్వయం సహాయక బృందాల మహిళలకు ఆర్థిక స్వయంసమృద్ధిని తెచ్చేందుకు కొత్తకార్యాచరణ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కేవలం పట్టణప్రాంతాలేకాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలు ఇతర ఆవాసాలకు సైతం ఈపథకం అమలుచేస్తామని ఆయన ప్రకటించారు.



గద్దర్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న మాజీ సిఎం చంద్రబాబునాయుడు

# సమాజ హితం కోసం పనిచేసిన గద్దర్

## మాజీ సిఎం, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

**హైదరాబాద్ (అల్వాల్), ఆగస్టు 15, ప్రభాతవార్త:** ఉద్యమ పోరాట పంథాతో పేద బల హీన వర్గాలు కోసం పని చేసిన వ్యక్తి గద్దర్ అని మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం అల్వాల్ భూదేవి నగర్‌లోని గద్దర్ నివాసానికి వచ్చిన ఆయన కుటుంబసభ్యులను పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గద్దర్ సతీమణి విమలా గద్దర్, కూతురు వెన్నెల, కుమారుడు సూర్యకిరణ్‌తో ఆప్యాయంగా మాట్లాడారు. నాలుగు దశాబ్దాలుగా గద్దర్‌తో పరిచయం ఉందన్నారు. అప్పటి పలు విషయాలను వారితో ఆయన పంచుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడిన చంద్రబాబు గద్దర్ తాను ఒకే లక్ష్యంతో పని చేశామని తెలిపారు. ఒకరిది ఉద్యమ రూపంలో ప్రజలను చైతన్య పరిచి హక్కులు కోసం పోరాటం చేయగా తాను రాజకీయం నేపథ్యంగా ప్రజా భ్యుదయానికి పని చేశానని వివరించారు. ఆట పాటతో సమాజంలో పేరుకు పోయిన అనేక రుగ్మతులను సాధారణ పౌరులకు అర్థం అయ్యే విధంగా వివరించడం ఆయనకే సాధ్యమని తెలిపారు. పేదల ప్రాథమిక హక్కులు కోసం చేసిన పోరాటాలు భావి తరాలకు శాస్వతంగా గుర్తుంటాయని చెప్పారు. గద్దర్ ఆశయ సాధన కోసం నేటి తరం పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో గద్దర్ కీలక పాత్ర వహించారని చంద్రబాబు తెలిపారు. తన గానంతో ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. 1997లో టిడిపి ప్రభుత్వం హయాంలో గద్దర్‌పై కాల్పులు జరగడం నిందితులను గుర్తించడంలో విఫలం చెందడంపై మీడియా ప్రశ్నిచగా చంద్రబాబు సూటిగా జవాబు చెప్పలేదు. సంఘటన అనంతరం ఇరువురు పలు అంశాలుపై కలిసి పని చేశామని తెలిపారు. ప్రభుత్వ అధినేతగా పలు కీలక నిర్ణయాలు తీసుకునే సందర్భంలో గద్దర్ సూచనలు సలహాలు తీసుకున్నానని చెప్పారు. యుద్దనౌక లేనిలోటు పూడ్చలేనిదన్నారు. ఈ కార్యక్రమంలో పోలిట్‌బ్యూరో సభ్యుడు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, అధికార ప్రతినిధి జోస్న మల్కాజిగిరి కోఆర్డినేటర్ చిత్రాల సంతోష్ సాగర్, రవీందర్, హరికృష్ణ, రామకృష్ణ, బత్తి నరసింహగౌడ్, నరేష్ ముదిరాజ్, సందీప్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకా పెండింగ్‌లో 20 లక్షల మందికి రుణమాఫీ

## మరో రూ.11 వేల కోట్లు అవసరం

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కార్ ప్రకటించిన రుణ మాఫీ అమలులో భాగంగా లక్ష రూపాయల లోపు పంట రుణాలు ఉన్న అంటే 99,999 రూపాయలకు సంబంధించి 16.66 లక్షల మంది రైతులకు తాజాగా నిధులు జమ చేసింది. ఇందుకుగాను 7,753 కోట్ల రూపాయలను పంట రుణాల మాఫీకి జమ చేయడం జరిగింది. అయితే ప్రభుత్వ లెక్కల ప్రకారం లక్ష రూపాయలు, ఆ పైబడి రుణం ఉన్న మరో 20 లక్షల మంది రైతులకు సుమారు 11 వేల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని ఆర్థిక శాఖ అంచనా వేస్తోంది. రాష్ట్ర సర్కార్ లక్ష్యం ప్రకారం రాష్ట్రంలో లక్ష రూపాయల వరకూ వ్యవసాయ పంట రుణాలు ఉన్న రైతుందరికీ సెప్టెంబరు నెల 15వ తేదీ లోపుగా మాఫీ కావాల్సి ఉంది. రుణ మాఫీ నిమిత్తం మొత్తం 19 వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేసింది. ఇప్పటికే 1,207 కోట్ల రూపాయల మేర మాఫీ చేసిన సొమ్ముకు ఇది అదనంగా రాష్ట్రచెబుతున్నారు. ఇందులో భాగంగా ఇప్పటి వరకూ 99,999 రూపాయల రుణం ఉన్న వారికి మాఫీ చేసింది. ఇంకా మిగిలిన దాదాపు 20 లక్షల మంది రైతులకు రుణ మాఫీ చేయాల్సి ఉంటుందని ఆర్థిక శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.

# పంద్రాగస్టుకు ఎర్రకోటకు వెళ్లని ఖర్గే



## ● మాజీ ప్రధానుల కృషిని వివరించిన ఎఐసిసి నేత

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎర్రకోటవద్ద నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ప్రముఖులకోసం ప్రతిపక్ష నేతలకోసం వేసిన కుర్చీల్లో మల్లిఖార్జున్‌ఖర్గేకు కేటాయించినస్థానం ఖాళీగా కనిపించింది. మూడోనెంబరు సీటును కేటాయించినా కూడా ఖర్గే ఈ వేడుకలకు హాజరుకాలేదు. తనకు కొంత నలతగా ఉందని అందువల్లనే రాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రికార్డుచేసిన విడియో సందేశం విడుదలచేసారు.

గతంలో ప్రధానమంత్రులుగా పనిచేసినవారు చేసిన కృషిని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షాలను పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆక్షేపణ వ్యక్తంచేసారు. ఖాళీగా ఉన్న కుర్చీల్లో ఖర్గేకు కేటాయించిన స్థానం కూడా కనిపించి చర్చకు దారితీసింది. అయితే ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖర్గే మొట్టమొదటిసారి అధ్యక్షహోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తన ప్రసంగంలో ఖర్గే మాట్లాడుతూ తనకు కంటిసమస్య కారణంగా ఎర్రకోటకువెళ్లలేకపోయానని అంతేకాకుండా తన ఇంటివద్ద కాంగ్రెస్ కార్యాలయాల్లో పతాకావిష్కరణచేయాల్సి ఉందన్నారు. దీనికితోడు ప్రధానమంత్రికి ఏర్పాటుచేసిన సెక్యూరిటీ కూడా ఇబ్బందులు ఉంటాయని, హోంమంత్రి, రక్షణమంత్రి, స్పీకర్‌లు వెళ్లేంతవరకూ ఎవ్వరినీ వదలరని అందువల్ల తానున హాజరుకాలేకపోయానన్నారు. తన విడియోసందేశంలో ఖర్గే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మౌలానా ఆజాద్, రాజేంద్రప్రసాద్, సరోజిని నాయుడు, బిఆర్ అంబేడ్కర్‌లకు నివాళులర్పించారు. భారత మొదటిప్రధాని నెహ్రూచేసిన కృషినికొనియాడిన ఖర్గే ఇతర ప్రధానలు ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజీవ్‌గాంధీ, పివినరసింహారావు, మన్మోహన్‌సింగ్‌లు జాతినిర్మాణంలో చేసిన కృషిని ప్రస్తావించారు. అంతేకాకుండా బిజెపి ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయిని కూడా గుర్తుచేసారు. అయితే నేడు కొందరు భారత్ గడచినకొన్నేళ్లనుంచే అభివృద్ధిచెందుతోందని చెపుతున్నారని పరోక్షంగా ప్రధానిమోడీని విమర్శించారు. వాజ్‌పేయితోపాటుప్రతి ఒక్క ప్రధానమంత్రి కూడా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నేటిప్రజాస్వామ్యంలో రాజ్యాంగం, స్వయంప్రతిపత్తి సంస్థలకు ముప్పు వాటిల్లిందని, ప్రతిపక్ష వాణిని నొక్కిపెట్టేంకు కొత్తదారులు వెతికారని, సిబిఐ, ఇడి, ఐటి దాడులేకాకుండా ఎన్నికల సంఘం కూడా నిర్వీర్యం అవుతున్నదని అన్నారు. ప్రతిపక్ష ఎంపిలను అణిచివేస్తూ వారిని సస్పెండ్‌చేస్తున్నారని, మైకులు మూగబోతున్నాయని, ప్రసంగాలు రికార్డులనుంచి తొలగిస్తున్నారన్నారు.

ఐఐఎంలు, ఎయిమ్స్, స్పేస్ ఆటమిక్ రీసెర్చ్ వంటి వాటిప్రగతిని ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ విధానాలే భారత్‌ను ఆత్మనిర్భర్‌భారత్‌గా చేసాయని ఇపుడున్న ప్రభుత్వాలు పేర్లు మార్చి వాటినే మళ్లీ తెస్తున్నాయని దుయ్యబట్టారు. ముందు అచ్చేదిన్ అన్నారని, ఇపుడు కొత్తభారత్ అన్నారని, ఇపుడు అమృత్‌కాల్ అని చెపుతున్నారని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పేర్లు మారుస్తున్నారని ఖర్గే అన్నారు.

# ఇండియా కూటమితో దేశానికి మంచి రోజులు

## బిజెపి మళ్లీ అధికారంలోకి వస్తే సామాన్యుడు బతకలేడు

## తిరగబడదాం.. తరిమికొడుదాం.. కుటుంబపాలనను వెళ్లగొడదాం!

## గాంధీభవన్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుక

## బిజెపిని బ్రిటిష్ జనతా పార్టీగా వర్ణించిన టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఇండియా కూటమి విజయంతో దేశంలో మళ్ళీ మంచిరోజులు వస్తాయని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీభవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి జాతీయ పతాక ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాజకీయ పరిస్థితుల గురించి మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో రాష్ట్రంలో అమలు చేసే పథకాలను వివరస్తూ కేంద్రంలో అధికారంలో వున్న బిజెపిని రాష్ట్రంలో అధికారంలో వున్న బిఆర్‌ఎస్‌లను ఒకేగాటన కట్టి విమర్శలుచేశారు. కేంద్రప్రభుత్వ నిర్వాకం వల్ల ఆర్థిక సామాజిక విధ్వంసం గత తొమ్మిదేళ్ళలో పూడ్చుకోలేనంతగా జరిగిందని బిజెపి మళ్ళీ అధికారంలోకి వస్తే సామాన్యుడు బ్రతుకలేరని ఆయన జోస్యం చెప్పారు. దేశంలో బ్రిటీష్ జనతా పార్టీ దేశంలో విభజించు.... పాలించు విధానంను అవలంభిస్తూ దేశంలో విద్వేషం నింపుతూ పాలన చేస్తున్నదని ఆయన ధ్వజం ఎత్తారు. విద్వేషాలను వీడాలని భారత్ జోడోతో రాహూల్‌గాంధీ స్ఫూర్తి నింపారని రేవంత్ గుర్తుచేశారు. నెహ్రూ నుంచి మొదలుకొని మోడీ వరకు చేసిన అప్పుల కంటే రెండింతల అప్పులు మోడీ హయాంలో చేశారని ఆరోపించారు.

దేశంలో నిరుద్యోగం తాండవిస్తున్నది. గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు అత్యధికంగా పెంచి దేశ ఆర్థిక వ్యవస్థ చిన్నా భిన్నం చేశారని రేవంత్ విమర్శలు గుప్పించారు. మోడీ విధ్వంసం నుంచి ఓట్లు దండుకుంటారని మణిపూర్ మండుతుంటే మోడీ అమిత్‌షాలు కర్నాటకలో ఓట్లు దండుకోవడానికి వెళ్ళారని ఎద్దేవా చేశారు. మణిపూర్ హింసను సైన్యం పంపి నిలువరించాల్సింది పోయి కాంగ్రెస్ నాయకుల ఇంటికి ఇడి సిబిఐలను పంపించారని ఆరోపించారు. ఎన్నికలు సమీపిస్తుండ టంతో కెసిఆర్ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన హామీలు జ్ఞాపకం చేసుకొని ఇపుడు వాటిని పరిష్కరిస్తున్నారని దీనికి కారణం మేం అవే హామిలు అమలు చేస్తామని చెప్పడంతో ఎక్కడ మేం అధికారంలోకి వస్తామో అనే భయంతో అమలు చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కెసిఆర్ రుణమాఫి డబుల్ బెడ్‌రూమ్‌ల వితరణ, నియామకాల నోటిఫికేషన్‌లు ఇపుడు ఇవ్వడం వెనుక కేవలం ఎన్నికల కుట్ర కోణం ఉందని ఆయన ఆరోపించారు. కెసిఆర్ ఏది చేసినా ప్రజలు నమ్మరని, బిఆర్‌ఎస్ ప్రభుత్వం హడావిడిగా అమ్మిన భూములపై తాము అధికారంలోకి వచ్చాక సమీక్షిస్తామని అన్నారు. కెసిఆర్ సర్కార్ లక్ష కోట్ల రూపాయల అవినీతికి పాల్పడిందని విమర్శించారు. పదివేల ఎకరాలు



దోచుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది రైతులకు రెండు లక్షల రుణమాఫి చేస్తుందని చెప్పారు. 500 రూపాయలకు సిలెండర్ ఇస్తామని హామీ ఇచ్చారు. వైద్యఖర్చులకు రూ.5లక్షల వరకు ఆరోగ్యశ్రీ లో ఖర్చుచేస్తామని చెప్పారు. తిరగబడుదాం తరిమికొడుదాం నినాదంతో రాష్ట్రం నుంచి కుటుంబ పాలన వెల్లగొడదాం అని ఆయన పిలుపు నిచ్చారు. ప్రతి గడపకు పోదాం ప్రతి తలుపును తడుదాం రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకొద్దాం అని స్పష్టం చేశారు. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావ్‌ఠాక్రే, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ అంజన్‌కుమార్ గౌడ్‌ల సమక్షంలో జాతీయజెండాను ఆవిష్కరించిన తరువాత రేవంత్ రెడ్డి 140 కోట్ల భారతీయులకు స్వాతంత్రదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశం ఈ రోజు అనుభవిస్తున్న స్వేచ్ఛకు కాంగ్రెస్ శ్రేణులు చేసిన బలిదానమే కారణం అని ఆయన అన్నారు. అహింసా మార్గంలో గాంధీ మహాత్ముడు అలుపెరగని పోరాటం చేశారని ఆయన చెప్పారు. అంబెద్కర్ ఓటు అనే వజ్రాయుధం ప్రజలకు అందించాడు .నెహ్రూ పంచవర్ష ప్రణాళికలతో వ్యవసాయం పారిశ్రామిక విప్లవం తెచ్చారని వారందరికి నివాళ్ళు అర్పిస్తున్నానని ఆయనతెలిపారు.

# టిపిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డిపై వివిధ పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదు

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నేతలు వంశీచంద్ రెడ్డి, సంపత్‌కుమార్‌లపై నాగర్ కర్నూల్ పోలీసుస్టేషన్‌లో మంగళవారం పోలీసు కేసులు నమోదు చేశారు. పోలీసులపై అనుచితంగా వ్యాఖలు చేశారని పోలీసు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ పట్వారీ ఫిర్యాదు చేయడంతో టిపిసిసి చీఫ్‌పై ఐపిసి 153,504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఎస్పీ ఆదేశాలతో ఈ కేసు నమోదు చేసుకున్నారు. రేవంత్ రెడ్డి నాగర్‌కర్నూల్ మాట్లాడుతూ అధికారులు ముఖ్యంగా పోలీసులు అధికార పార్టీకి వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బిఆర్‌ఎస్‌కు వత్తాసు పలికిన వారిపై చర్యలు తీసుకుంటామని ఇందుకు సంబంధించిన జాబితా సిద్దం చేస్తున్నామని ఆయన హెచ్చరించారు. గుడ్డలూడదీసి కొడుతామని హెచ్చరించారు. ఈ అంశంపై పోలీసు జిల్లా అధ్యక్షుడు ఫిర్యాదు చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నల్లగొండ పోలీసు అసోసియేషన్ తీవ్రంగా ఖండించింది. రేవంత్ వ్యాఖ్యలు దురదృష్టకరమని అసోసియేషన్ అధ్యక్షుడు జయరాజు కార్యదర్శి సోమయ్య అన్నారు. ఎవరైనా సరే పోలీస్‌శాఖ అధికారులు ఉద్యోగులపై అనుచితంగా వాఖ్యలు చేస్తే ఉపేక్షించేదిలేదని అన్నారు. పోలీసుల గుడ్డలు వూడదీసి కొడుతా డైరీలో పోలీసుల పేర్లు రాసుకొని పెట్టుకున్నా లాంటి వ్యాఖ్యలు పోలీసు మనోభావాలు దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. తాము బాధ్యతయుతంగా విధులు నిర్వహింస్తున్నామని అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ మనోహర్ శాంతిభద్రలకు విఘాతం కలిగించడం బెదిరించడం కేసులు నమోదు చేశారు. మహబూబ్‌నగర్, జడ్చర్ల, భూత్పూర్ పోలీసు స్టేషన్‌లలో కూడా కేసులు నమోదయ్యాయి.



# రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోన్న మోడీ ప్రభుత్వం

## సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** తెలంగాణ కేంద్రంలోని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని సీపీఐ జాతీయన కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి విమర్శించారు. కులాలు, మతాలకు అతీతంగా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడితేనే స్వాతంత్ర్య సమరయోధులకు నివాళి ఇచ్చినట్టు అవుతుందన్నారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి పోరాటాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హిమాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఎంతోమంది అసువులు బాసి స్వాతంత్ర్యం సాధించుకున్నామన్నారు. రాజ్యాంగానికి లౌకికవాదానికి పెద్దపీట వేశారని, స్వాతంత్ర్య ఫలాలు పేదలకు ఇంకా దక్కలేదన్నారు. అనేక వాగ్ధానాలతో పాలకులు ఇప్పటి వరకు ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ సర్కార్ రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతోందని విమర్శించారు. మణిపూర్ మంటలు ఆగడం లేదన్నారు. ప్రజలపై దాడులు చేస్తున్నారని.. మహిళలను వివస్త్రులను చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఎం రాష్ట్ర కార్యాలయం ఎంబీ భవన్‌లో 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# సింగరేణిలో ఇక బయోమెట్రిక్

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** సింగరేణి కాలరీస్ వ్యాప్తంగా బయోమెట్రిక్ హాజరు విధానాన్ని అమలు చేయాలని యాజమాన్యం నిర్ణయించింది. తద్వారా ఫ్రీ మస్టర్లకు చెక్ పెట్టాలని భావిస్తోంది. ఇప్పటి వరకూ కేవలం కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కార్పొరేట్ కార్యాలయంతో పాటు, రాష్ట్రంలోని ఆరు జిల్లాల్లో విస్తరించి ఉన్న జనరల్ మేనేజర్ కార్యాలయాల్లో మాత్రమే ఉద్యోగులకు బయోమెట్రిక్ విధానం ఉంది. తాజాగా హైదరాబాద్‌లోని కార్పొరేట్ కార్యాలయంతో సహ సింగరేణి పరిధిలోని 11 ఏరియాల్లో ఉన్న జనరల్ మేనేజర్ కార్యాలయాలు, తొమ్మి ఏరియాల్లోని హాస్పిటళ్లు, స్టోర్లు, విద్యుత్ కేంద్రాలు, వర్క్‌షాపులు తదితర అన్ని విభాగాల్లోనూ బయోమెట్రిక్ అటెండెన్స్ విధానాన్ని అమలు చేయడం ప్రారంభించింది. కాగా సింగరేణి వ్యాప్తంగా 23 భూగర్భ గనులు, 19 ఓపెన్ కాస్ట్ మైన్లు ఉన్నాయి. వీటిలో దాదాపు 43 వేల మంది కార్మికులు, ఉద్యోగులు పనిచేస్తున్నారు.

# ఎల్ఐసిలో స్వాతంత్ర్య వేడుకలు




**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎల్ఐసీ హైదరాబాద్ జోనల్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జోనల్ మేనేజర్ శ్యాంసుందర్ కార్యాలయంలో జాతీయ జెండాను మంగళవారం ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన ఏజెంట్లు, ఉద్యోగులను ఉద్దేశించి ప్రసంగించారు. జాతీయ జెండా అనేది యావత్ దేశ ప్రజలకు గర్వకారణమన్నారు. ప్రతీ ఒక్క పౌరుడు తమ తమ ఇళ్లలో జాతీయ జెండాను ఎగురవేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని చెప్పారు. దేశ భక్తి, భిన్నత్వంలో ఏకత్వం కొనసాగించాలని సూచించారు. కఠోర శ్రమ ద్వారా, ఉన్నత నైతిక ప్రమాణాలను అవలంబించడం ద్వారా దేశాన్ని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అధికారులు ముత్తుప్‌జోసెఫ్, భరద్వాజ, ఎంజె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

### ఎస్‌బిఐ ఆధ్వర్యంలో ..

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఎస్‌బిఐ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో సిజిఎం రాజేశ్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రపంచంలోని అగ్ర ఆర్థిక వ్యవస్థలో ఒకటిగా ఉన్నందుకు గర్వపడాలన్నారు. ఎస్‌బిఐ గత రెండు దశాబ్దాల కాలంలో సామాజిక, వాణిజ్య కార్యకలాపాల ద్వారా దేశానికి సేవ చేసిందని చెప్పారు. బ్యాంకు అనేక సవాళ్లను అధిగమించి, ఈ రోజు దేశానికి అత్యంత లాభదాయక సంస్థగా మారిందని చెప్పారు. దేశంలోని నిరుపేదలకు, అగ్రగామి వ్యాపారులకు, పరిశ్రమలకు మేలు చేయడంలో ప్రధాన భాగస్వామి కావడం ద్వారా ఆర్థిక వృద్ధిలో బ్యాంకు తన వంతు పాత్రను పోషించిందని తెలిపారు. ఎస్‌బిఐ గురించి దేశ ఆర్థిక మంత్రి పార్లమెంట్‌లో ప్రస్తావిస్తూ అత్యంత లాభదాయకమైన సంస్థ ఎస్‌బిఐ ఉద్యోగుల బుజాలపై అదనపు బాధ్యతను తీసుకుందని అన్నారని తెలిపారు. దేశంలోని అన్ని వ్యాపార విభాగాలలోనూ అగ్రగామిగా ఉండేందఉకు కృషి చేయాలని ఉద్యోగులకకు ఆయన పిలుపునిచ్చారు. ప్రతీ ఎస్‌బిఐ ఉద్యోగి తన సర్వీస్‌లో పారదర్శకత, మర్యాద, నైతికత, స్థిరత్వం వంటి బలమైన విలువలతో



మార్గనిర్దేశం చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే గ్రామాల్లో ఆర్థిక అక్షరాశ్యత, ముద్ర, స్వయం సహాయక సంఘాలు, ఇతర రుణాలు వంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. ఇటువంటి కార్యకలాపాలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధికి సహాయకారిగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో ఎస్‌బిఐ అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు పలువురు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవాలు

## తెలంగాణ ఉన్నత విద్యామండలి, ఉస్మానియా వర్సిటీల్లో జెండా ఆవిష్కరణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశ వ్యాప్తంగా 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా విద్యా సంస్థలకు సంబంధించిన కార్యాలయాల్లోనూ జాతీయ జెండాను ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ ఆర్ లింబాద్రి మంగళవారం ఉదయం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి విద్యా రంగంలో రాష్ట్ర పురోభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ మహమ్మద్, ఉన్నత విద్యా మండలి కార్యదర్శి ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావుతోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో వీసీ ప్రొఫెసర్ డి రవీందర్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం వీసీ ప్రొఫెసర్ సీతారామారావు జెండా ఆవిష్కరించారు.

### గెజిటెడ్ భవన్‌లో ..

77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ భవన్‌లో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వి మమత జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. దేశం కోసం ప్రాణాలను ఫణంగా పెడుతున్న భారత సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



తెలిపారు. ఉద్యోగులు తమ విధి నిర్వహణలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులకు అందించడంలో అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జీటీవో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ సత్యనారాయణ, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఎంబీ కృష్ణ యాదవ్, నగర అధ్యక్షులు జి వెంకటేశ్వర్లు నాయకులు పి సుజాత, పి సబిత, శీరిష, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.

# శోభను సంతరించుకొనేలా..



స్వాతంత్ర్య దినోత్సవాలనగానే మొదట గుర్తొచ్చేది జెండానే! దీని తయారీ అనగానే కర్ణాటకలోనే బెంగేరి గుర్తొస్తుంది. కానీ కొన్ని రాష్ట్రాల్లో మహిళా స్వయం సహాయక సంఘాలూ ఈ బాధ్యతను తీసుకున్నాయి.

❖ అందమైన కశ్మీరం ఉగ్రదాడులకీ నెలవే! అందుకే నిత్యం సైనిక పహరా తప్పనిసరి. ఈసారి ఆ సైనికుల భద్రత, పర్యవేక్షణల మధ్యే ఓ మహిళా బృందం జెండాల తయారీ ప్రారంభించింది. ఉత్తర కశ్మీర్‌లోని బొనియార్‌కు చెందిన స్వయం ఉపాధి సంఘం ఈ అవకాశాన్ని దక్కించుకుంది. వీళ్ళు తయారు చేసిన జెండాలు బొనియర్, ఉరితోపాటు పలుసరిహద్దు గ్రామాలకూ పంపిణీ అవుతాయి. కావాల్సిన సామగ్రినీ సైన్యమే స్వయంగా అందించింది.

❖ ఒడిశా గంజాం జిల్లా మహిళలు చేపట్టిన అవిశ్రాంత కృషి ఈ ఏడాది అక్కడి గ్రామాలన్నీ త్రివర్ణపతాక శోభను సంతరించుకొనేలా చేసింది. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాలు సహా ప్రతి ఇంటా జాతీయజెండా రెపరెపలాడాలని ప్రధాని ఇచ్చిన పిలుపుతో వీరికీ అవకాశం దక్కింది. మిషన్ శక్తి పేరిట 73 స్వయం సహాయక బృందాల లో 1700 మంది మహిళలు 4 లక్షల జాతీయ పతాకాలను తయారు చేశారు. దీన్ని సంపాదనగానే చూడటం లేదు. దేశభక్తిని చాటుకునే మార్గంగానూ భావించాం. అందుకే ఇష్టంగా, వేగంగా పూర్తిచేశాం అంటున్నారీ



మహిళలు.

❖ తెలంగాలోని సిరిసిల్ల చేనేతకార్మికులు కూడా ఈ వేడుకల్లో భాగమయ్యారు. తెలంగాణసహా మరో 13 రాష్ట్రాల నుంచి అందుకున్న రూ.10 కోట్ల రూపాయల ఆర్డర్లకు లక్షలాది పతాకాలను తయారు చేసిచ్చారు. వీరిలోనూ మహిళల పాత్ర ఎక్కువే. ❑

# 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు !

మహిళల హక్కులు మానవ హక్కుల గురించి అందరూ మాట్లాడతారు. కానీ అంతర్జాతీయ వేదికలపై వీటి గురించి ప్రసంగాలు చేస్తూ.. ఎంతోమందిలో చైతన్యం తీసుకొచ్చే ప్రయత్నం చేస్తోంది యువ యాక్టివిస్ట్ దీపికా దేశ్వాల్. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో స్ఫూర్తిదాయక ప్రసంగం చేసి ఐరాస ప్రతినిధుల్నే కాదు.. ఎందరో దేశాధినేతల మనసు దోచుకుందామె. అయితే ఐరసా వేదికగా తానిలా ప్రసంగించడం ఇలా మూడోసారి తద్వారా యూఎన్ వేదికగా మూడుసార్లు ఉపన్యసించిన మొదటి అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించిందామె. వృత్తి రీత్యా లా ఆఫీసర్ ఆయిన దీపిక.. వక్తగానే కాదు, సమాజ సేవకురాలిగా, అథ్లెట్‌గానూ ఎంతోమందికి సుపరిచితం! ఈ నేపథ్యంలో ఈ యువ యాక్టివిస్ట్ గురించి కొన్ని విశేషాలు తెలుసుకుందాం...

**అథ్లెట్‌గా.. యూత్ లీడర్‌గా...** దీపిక చిన్నతనం నుంచి రాజకీయాలపై మక్కువ చూపేది. ఈ క్రమంలోనే ఢిల్లీ యూనివర్సిటీలో చదువుకునే సమయంలో ఆ విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘానికి (డియుఎస్‌యు) సెక్రటరీగా వ్యవహరించింది. ఎక్కువగా లింగ సమానత్వం, మానవ హక్కులపై దృష్టి సారించే ఆమె.. ఢిల్లీలోని పలు ప్రాంతాల్లో ఆయా అంశాలపై తలెత్తిన సవాళ్లు, సమస్యల పరిష్కారం దిశగా కృషి చేసింది. ఇలా ప్రజల మేలు కోరి ఆమె చేస్తోన్న సేవలకు గుర్తింపుగా ఇటీవలే జరిగిన 'ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించింది ఢిల్లీ ప్రభుత్వం. ఈ క్రమంలోనే సరస్వతీ విహార్ వార్డ్ 58 నుంచి పోటీ పడి గెలుపొందింది. మరోవైపు దీపిక క్రీడాకారిణి కూడా! రెజ్లింగ్ జూడో.. వంటి క్రీడల్లో పట్టు పెంచుకుంది. 'స్కూల్లో చదువుకునే రోజుల్లో బాస్కెట్‌బాల్ ఎక్కువగా ఆడేదాన్ని. మా నాన్న, అంకుల్ ఇద్దరూ రెజ్లర్లే. వాళ్ల స్ఫూర్తితో రెజ్లింగ్ ఎంచుకున్న నేను.. అంతర్ కళాశాల పోటీల్లో తొలిసారి పాల్గొన్నా. ఆపై ప్రొఫెషనల్ ట్రైనింగ్ తీసుకొని. ఢిల్లీ తరఫున జాతీయ స్థాయి క్రీడల్లో పోటీ పడ్డా. ఆరు బంగారు పతకాలు సాధించా. నాకు జూడో క్రీడలోనూ ప్రవేశం ఉంది. అని చెబుతోంది దీపిక.

**కొవిడ్ వారియర్‌గా...!** స్కూల్లో ఉన్నప్పట్నుంచే సమాజ సేవ చేయడంలో ముందుండేది దీపిక. ఇక కరోనా సమయంలో ఆమె సేవా గుణం మరింత విస్తృతమైంది. కొవిడ్ కేసులు అంతకంతకూ పెరుగుతున్న సమయంలో పంజాబ్‌లోని కొన్ని గ్రామాల్ని దత్తత తీసుకొని.. వారి ఆహారం, వైద్య సదుపాయాలు అందేలా చూసిందామె. ఢిల్లీలోని పలు గ్రామాలు, కాలనీలకు రేషన్ బియ్యం అందేలా చొరవ తీసుకుంది. అక్కడి సావన్ పార్క్, రాణా పార్క్, సిరాస్ పూర్ గ్రామం..వంటి ప్రాంతాల్లో ఆకలితో అలమటిస్తోన్న రోజువారీ కూలీలకు మూడు పూటలా భోజనం అందించి వారి ఆకలి తీర్చింది. అధికారులను సమన్వయం చేసుకుంటూ.. అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి వెంటిలేటర్లు, అంబులెన్స్ సేవలు అందేలా కృషి చేసింది. ఈ క్రమంలో తన నెలవారీ జీతాన్ని సేవల కోసమే వినియోగించిందామె. అంతేకాదు తన తల్లితో కలిసి మాస్కులు తయారుచేసి ఎంతోమందికి అందించిందామె. ఇలా ఆమె సేవల్ని గుర్తించిన అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్‌సింగ్ వీడియో కాల్ చేసి ఆమెతో మాట్లాడారు. ఆమె సేవల్ని కొనయాడారు.




**బ్రేవరీ' గర్ల్ ! .....** అవసరార్థుల్ని ఆదుకోవడమే కాదు.. ప్రమాదంలో ఉన్న ఎంతోమంది అమ్మాయిల మాన, ప్రాణాలు కాపాడింది దీపిక. 2019లో సోషల్ మీడియాలో వేధింపులకు గురైన దాదాపు 80 మంది అమ్మాయిల్ని ఆ ఉచ్చులో నుంచి బయటపడేసి.. నేరస్థుల్ని ప్రభుత్వానికి పట్టించిందామె. ఈ క్రమంలోనే పంజాబ్ ప్రభుత్వం ఆమెను 'బ్రేవరీ అవార్డు'కు సిఫార్సు చేసింది. మరోవైపు.. వ్యభిచార కూపంలో



చిక్కుకున్న అమ్మాయిలను రక్షించి వారికి పునరావాసం కల్పించడంలో కృషి చేసింది. గృహ హింసను ఎదుర్కొన్న పలువురు మహిళలకు కావాల్సిన సహాయ సహకారాలు అందించింది దీపిక. 'అమ్మాయిలు, మహిళలు ఎలాంటి కష్టంలో ఉన్నా ఆదురోవడానికి నేను సిద్ధంగా ఉంటా. అయితే చాలామంది కుటుంబ సభ్యుల ఒత్తిడి, భయకం కారణంగా తామెదుర్కొనే హింస గురించి బయటపెట్టలేకపోతున్నారు. దీనివల్ల నేరాలు పెరుగుతాయే తప్ప తగ్గవు. కాబట్టి మహిళలపై జరుగుతున్న నేరాలు తగ్గుముఖం పట్టాలంటే వారు ధైర్యంగా బయటికి రావాలి. తమపై జరిగిన హింస గురించి పోలీసులకు ఫిర్యాదు చేయాలి. అప్పుడే నేరస్తులకు శిక్ష పడుతుంది. స్త్రీలకు న్యాయం జరుగుతుంది. అంటుంది దీపిక. మరోవైపు అమ్మాయిలు, మహిళల కోసం పలు వర్క్‌షాప్స్ ఏర్పాటుచేసి స్వీయ రక్షణ నైపుణ్యాలూ నేర్పించింది యువ యాక్టివిస్ట్.

**హక్కుల పరిరక్షకురాలు ! .....**.....మానవ హక్కులు, మహిళల హక్కులపై పోరాడడంలోనూ ముందుంటుంది దీపిక. గతంలో రెండేళ్ల పాటు ఐరాస మానవ హక్కుల మండలికి మన దేశం తరఫున ప్రాతినిథ్యం వహించిన ఆమె.. ఈ క్రమంలో నాలుగు ప్రముఖ అతర్జాతీయ సంస్థలతో కలిసి పనిచేసింది. 'మానవ హక్కులు-మహిళా హక్కులు అనే అంశంపై ఇప్పటికే రెండుసార్లు ఐరాస వేదికగా ప్రసంగించిన దీపిక. ఇటీవలే ముగిసిన 'హ్యూమన్ రైట్స్ యూత్ సమిట్-2023లో మూడోసారి ఇదే అంశంపై ప్రసంగించింది. ఇలా తన ప్రసంగంతో ఈ సమావేశంలో పాల్గొన్న 150 దేశాల ప్రతినిధులు, పలువురు దేశాధినేతల్నీ ఆకట్టుకుందామె. తద్వారా 2018-2023 మధ్యలో మూడుసార్లు ఐరాసలో ప్రసంగిచిన తొలి భారతీయ అమ్మాయిగా, పిన్న వయస్కురాలిగా 'ఇండియన్ వరల్డ్ రికార్డ్స్'లో చోటు సంపాదించింది. అంతేకాదు. దీనిపై 'గిన్నిస్ బుక్'లోనూ తన పేరును రిజిస్టర్ చేసుకోనున్నట్లు చెప్పుకొచ్చింది దీపిక. ❑

# త్రివర్ణ ఇడ్లీలు

మనందరికీ ఇష్టమైన ఫలహారాలు ఇడ్లీ, ఉప్మా, ఎక్కువమంది, ఎక్కువసార్లు అవే తింటాం. కొబ్బరిపచ్చడి, సాంబార్‌లతో ఇడ్లీ ఆహా అనిపిస్తే.. అల్లం, మిర్చి జీడిపప్పులతో ఉప్మా వహ్వా అనిపిస్తుంది.

## పాలక్ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు :** రవ్వ, మందపాటి అటుకులు, పెరుగు-కప్పు చొప్పున, ఉప్పు-తగినంత, వంటసోడా-అరచెంచా, నీళ్లు- అరకప్పు.

**తయారీ :** పాలకూర శుభ్రం చేసి 3 నిమిషాలు ఉడికించి, చల్లారిన తర్వాత గ్రైండ్ చేయాలి. ఒక పాత్రలో ఇడ్లీ పిండి, కారం, ఉప్పు, గరం మసాలా, పాలకూర పేస్టు వేసి బాగా కలపాలి. ఈ పిండితో ఇడ్లీ వేసి 10 నుంచి 12 నిమిషాలు ఆవిరి మీద ఉడికించాలి అంతే ఆరోగ్యకరమైన పాలక్ ఇడ్లీ వేడి వేడిగా సర్వ్ చేయండి.

## రవ్వ ఇడ్లీ



**కావలసిన పదార్థాలు...** ఇడ్లీ పిండి-3 కప్పులు, పాలకూర-2 కప్పులు, ఉప్పు-తగినంత, కారం, గరం మసాలా- టీస్పూన్ చొప్పున

**తయారీ..** అటుకులు అరగంట నానబెట్టండి. పెరుగులో వంటసోడా, రవ్వ వేసి బాగా కలిపి 30 నిమిషాలు నానవివ్వాలి. నాన అటుకుల్లో కొని నీళ్లుపోసి మెత్తగా మెదపండి. రవ్వలో అటుకులు పేస్టు, ఉప్పువేసి బాగాకలపండి. అసరమైతే కొద్దిగా నీరు జోడించండి. ఇడ్లీ ప్లేట్లలో పిండి వేసి, పెద్ద సేగ మీద 5 నిమిషాలు, సన్న సెగ మీద మూడు నిమిషాలు ఉడికించండి. మల్లెపూల లాంటి వేడివేడి

## క్యారట్ ఇడ్లీ

**కావలసిన పదార్థాలు..** ఉప్మా రవ్వ, పెరుగు-2 కప్పుల చొప్పున, క్యారెట్-ఒకటిన్నర కప్పు, ఉప్పు-తగినంత, ఈనో ఫ్రైట్ సాల్ట్- చెంచా.



**తయారీ :** ఒక పాత్రలో రవ్వ, పెరుగు, ఉప్పు వేసి బాగా కలిపి, 20 నిమిషాలు నానపెట్టండి. అందులో క్యారెట్ పేస్టు, ఈనో ఫ్రైట్ సాల్ట్ వేసికలియపేండడి. ఈ మిశ్రమంతో ఇడ్లీలు వేసి 10 నుంచి 12 నిమిషాలు ఉడికించండి. వేడి క్యారెట్ ఇడ్లీలను సాంబార్ లేదా చట్నీతో ఆరగించి ఆనందించండి. ❑

**చెలి చిట్కా**

చాకు జిగురుగా మారి తరగడానికి వీలుగా లేకపోతే, వెనిగర్‌లో ముంచిన స్పాంజితో తుడిస్తే సరి. ❑

# వీరికి నోటి పరిశుభ్రత ముఖ్యం

గర్భవతి తన నోటి ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవడం ఎంతో అవసరం. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. గర్భవతుల్లో సాధారణంగా 'ప్రెగ్నెన్సీ జింజివైటిస్' అనే చిగుర్ల వ్యాధి వస్తుంటుంది. ఇది గర్భధారణ జరిగిన రెండో నెలలో కనిపిస్తుంటుంది. ఒకవేళ ఆ మహిళకు ముందే చిగుర్ల సమస్య ఉంటే అది గర్భధారణ తర్వాత మరింత తీవ్రమవుతుంది. ఇలాంటి సమయాల్లో నోటి శుభ్రతకు తగిన ప్రాధాన్యం ఇవ్వకపోతే చిగుర్లలో వాపురావడం లేదా నోటిలో కణుతులు, నాన్ ఇన్‌ఫ్లమేటరీ, నాన్ క్యాన్సరస్ వంటి గడ్డలు పెరగవచ్చు. అంతేకాదు.. గర్భధారణ సమయంలో నోటి ఆరోగ్యాన్ని చక్కగా కాపాడు కోకపోతే నిర్ణీత వ్యవధి కంటే చాలా ముందుగానే ప్రసవం కావడం (నెల తక్కువ బిడ్డలు పుట్టడం), చాలా తక్కువ బరువుతో బిడ్డ పుట్టడం వంటి సమస్యలు రావచ్చు. నోటి శుభ్రత పరంగా దీనికి కారణాలూ ఉన్నాయి. నోటిలో ఉండే హానికరమైన



బ్యాక్టీరియా రక్త ప్రవాహంతో పాటు కలిసిపోయి గర్భసంచికి చేరి, ప్రోస్టాగ్లాండిన్ వంటి రసాయనాలు ఉత్పత్తి అయ్యేలా చేస్తాయి. అదే గర్భధారణ వ్యవధికి ముందే ప్రసవానికి (ప్రీ-మెచ్యూర్ లేబర్‌కు) దారితీసే అవకాశం ఉంది. అందుకే గర్భవతులు నోటి ఆరోగ్యాన్ని, పరిశుభ్రతను (ఓరల్ హైజీన్‌ను) ఎంత బాగా పాటిస్తే.. కాబోయే తల్లికే కాదు.. పుట్టబోయే బిడ్డకూ మేలు చేస్తుంది. ఇదే విషయాన్ని ఇటీవలి కొన్ని పరిశోధనలూ వెల్లడిస్తున్నాయి.

# కాలుష్య రక్షణకు జాగ్రత్తలు

చర్మ సోయగాన్ని దెబ్బతీసే వాటిలో కాలుష్యం ప్రధానమైనది. కాలుష్యం ప్రభావంతో చర్మం రంగు మారడం, మచ్చలు ఏర్పడడం, వయసు పైబడి నట్టు కనిపిస్తుంది. చర్మంగరుకుగా మారుతుంది. ఈ సమస్యలు ఎదుర వకూడదంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. అవేమిటంటే..



◗ ఇంటి నుంచి బయటకు వెళ్లినప్పుడు తలచుట్టూ స్కార్ఫ్‌లేదా దుపట్టా కప్పుకోవాలి. ◗ ఎండ పూట అడుగు బయట పెట్టేముందు సన్‌స్క్రీన్ రాసుకోవడం మరచి పోవద్దు. అవసరమైతే గొడుగు వెంట తీసుకెళ్లాలి. ◗ రాత్రిపూట నిద్రపోయే ముందు ఒంటికి మాయిశ్చరైజర్ రాసు కోవాలి. ◗ వారంలో ఒకసారి అయినా నూనెతో స్నానం చేయాలి. దాంతో చర్మం మీది నూనెలు నిలిచి ఉంటాయి. ◗ సబ్బు బదులు అప్పుడప్పుడూ కుంకుడు కాయల పొడి, సెనగపిండి, పసుపులో తగు మోతాదులో నీళ్లు కలిపి స్నానం చేసేట ప్పుడు ఒంటికి రుద్దుకోవాలి. ◗ ఇంటికి వచ్చిన తరువాత వేడినీళ్లు, స్క్రబ్బర్‌తో ముఖం కడుక్కో వాలి. ఇలా చేస్తే ముఖం మీద మలి నాలు, మురికి తొలగి పోతాయి.◗ ఈ జాగ్రత్త లతో పాటు పోషకాహారం తీసుకోవడం ముఖ్యమే. దాంతో ఒంట్లోని విష పదార్థాలు బయటకు వెళతాయి. చర్మం నిగారింపు సంతరించు కుంటుంది. ❑

# ఏది ముఖ్యమైతే అదే కొనండి

ఇంట్లో సరకులు కొనే ముందు మన దగ్గర ఏముంది, ఏంలేదు అని నిశితంగా పరిశీలించి కొనుక్కునే మహిళలు.. మేకప్ సామాన్ల దగ్గరకు వచ్చేట్పటికి వీటన్నిటిని పక్కకు నెట్టేస్తుంటారు. కొత్త ఉత్పత్తి బాగుందనో, డిస్కౌంటు ఉందనో ఒకటికి రెండు కొనేస్తుంటారు. అలా కాకుండా ఒక ప్రణాళికను సిద్ధం చేసుకుని స్టోర్‌కి వెళితే డబ్బు , సమయం రెండూ ఆదా అవుతాయి అంటున్నారు నిపుణులు.

◆ చర్మం మీద రంధ్రాలు ఎక్కువగా ఉంటే వాటిని కవర్ చేసుకోవడానికి ప్రైమర్‌ను వినియోగిస్తుంటారు. మాయిశ్చరైజర్ తర్వాత ప్రాధాన్యత దీనికి ఇవ్వాలి.

◆ లిప్‌స్టిక్‌లను బ్రాండ్, కొత్తరకం అనికాకుండా మనం వేసుకునే రంగులకే ప్రాధాన్యమివ్వాలి.

◆ మార్కెట్లో ట్రెండ్స్‌కి అనుగుణంగా రకరకాల కాటుకలు తెచ్చిపెడుతున్నారు. వాటర్ ప్రూఫ్ పేరుతో విక్రయాలు చేస్తున్నారు. వాటిలో చాలా బ్రాండ్‌లు రాసుకోవడం వల్ల కళ్లు పొడారుతుంటాయి. దీనివల్ల డ్రైనెస్ సమస్యలు వస్తుంటాయి. అలా కాకుండా మీరు ఎప్పుడు వాడే వాటినే ఎంపిక చేసుకోండి. ఇలా బ్లష్‌లు, ఐషోడోలు, లిప్‌లైనర్లు లాంటి మేకప్ వస్తువులను కొనేటప్పుడు ప్రణాళిక బద్ధంగా ఉంటే ఇక్కడా పొదుపు సాధ్యమవుతుంది.



◆ మాయిశ్చరైజర్ లేకుండా మేకప్ మొదలవదు. కాబట్టి ముందుగా అవసరం మేరకు దీన్నే తీసుకోవాలి. నచ్చిన లేదా మీ చర్మానికి సరిపడే బ్రాండ్‌లను ఎంచుకోండి. ❑

# దైవారాధన వల్ల జ్ఞానం లభ్యం

మనిషి దైనందిన జీవితంలో.. భగవంతున్ని అనేక రూపాలుగా భావించి, మలుచుకుని, ఆరాధిస్తున్నాడు. పూర్వం నుండి కూడా ఒక్కో మతానికి ఒక్కో రూపంగా, అనేక పేర్లతో పిలుస్తూ.. దైవారాధనచేస్తున్నారు. భగవంతుడు ఒక్కడే అనే నానుడి అనేక గ్రంథాలు విశదపరుస్తున్నా కూడా.. కులదైవాలుగా విశ్వసించడం అనాది నుండి ఆచార వ్యవహారంగా మారు పోయింది. భగవంతుడు నిరాకారుడు. అంటే ఆకారం లేనివాడు. అందుకే ఆత్మతో పోల్చుకుంటాము.శిలను శిల్పంగా మలిచి, ప్రతిష్టించి పూజలు చేస్తున్నాము.కానీ అందుకలడు ఇందు లేడనే సందేహం వలదని సాక్షాత్తు విష్ణు స్వరూపుడైన ప్రహ్లాదుడు విశ్వసించాడు. భగవంతుడు పంచభూతాలలో నిక్షిప్తమై ఉన్నాడు. దైవారాధన వలన మనిషి జ్ఞానాన్ని పొందుతాడు. మనసు నిర్మలం చేత కామ, క్రోధ, మోహ, మద మత్సరాలను విడనాడి, మానవత్వానికి మరో రూపంగా జీవించగలుగుతాడు.



దైవాన్ని ఆరాధించడం వలన కలిగే ఫలితం అనన్యమైనది. ధ్యానించడం వలన పాపాలు తొలగవు.పరమార్థ స్వరూపాన్ని అందులోని తాత్వికతను గుర్తైననాడే మనిషి నడవడికలో మార్పు వస్తుంది. ఆ మార్పు వలన జీవన సరళిలో స్పష్టత చేకూరినప్పుడే మనిషి కోరిక సఫలీకృత మైందని గ్రహించాలి. భారం మొత్తం భగవంతునిపై వేసి, మనం తేలిక పడినంత మాత్రాన కష్టాలు తీరిపోవు. చేసే పని సవ్యంగా జరగాలని విశ్వసిస్తూ.. పట్టుదలతో పూర్తి చేసినప్పుడే మనిషి గెలిచినట్టు. దైవారాధన అంటే ఆత్మవిశ్వాసం, నమ్మకం, ధైర్యం, ఇవి కలిగినప్పుడే ఫలితమనేది పొదిలో ఇమడగలుగుతుంది. మనిషి జీవితానికి ఒక సార్థకర చేకూరుతుంది. దైవారాధన వలన మనసుకు స్థిమితం కలుగుతుంది దీనివలన అజ్ఞానమనే చీకటి తొలగి, మనిషి మసలుకోవాల్సిన తీరు ఏర్పడుతుంది. సవ్యంగా నడిచినప్పుడే జన్మ ఫలితానికి ఒక నిండుదనం వస్తుంది. కోరికతో ఫలితం రాదు. దీనికి కష్టం పట్టుదల, తోడైతేనే ఫలితం సిద్ధిస్తుంది. ❑

**ఆధ్యాత్మికం**

# తక్కువ స్థలంలో ఎక్కువ మొక్కలు

తక్కువ స్థలంలోనూ ఎక్కువ మొక్కలు పెంచాలా? కంపానియన్ ప్లాంటింగ్ విధానాన్ని అనుసరించండి. మూడు నాలుగు రకాల మొక్కలను విధానంలో ఒకే తొట్టెలో కలిపి నాటితే.. ఎదుగుదలకు సాయపడుతూనే పరాగసంపర్కం, కీటకబారి నుంచి తప్పించడంలో మొక్కలు ఒకదానికొకటి సాయపడతాయి.

ఈ విధానంలో కాయగూరలు, ఆకు కూరలు లేదా పూల మొక్కలను ఒకే తొట్టెలో కలిపి పెంచొచ్చు. టొమాటో మొక్కలను పెంచాలన్నప్పుడు దానికి తోడుగా పచ్చిమిర్చి, తులసి వంటి మొక్కలు నాటాలి. మొక్కకు చీడపట్టకుండా ఇవి కాపాడతాయి. వెడల్పుగా ఉన్నతొట్టెను ఎంచుకొని సేంద్రియ ఎరువులు కలిపిన మట్టిని నింపాలి. ఎప్పటికప్పుడు నీటి సౌకర్యాన్ని అందిస్తే చాలు. టొమాటో మొక్కలు ఎదుగడానికి అవసరమయ్యే వాతావరణాన్ని కంపానియన్ మొక్కలు అందించడమే కాకుండా తెగుళ్లు, శిలీంధ్ర వ్యాధులను దరిచేరనివ్వవు. అలాగే తులసి మొక్క నుంచి వచ్చే సువాసన టొమాటో మొక్కపై కీటకాలను దరిచేరనివ్వదు.



**పూల మొక్కలతో..** టొమాటోకు మరోపక్క బంతి, చామంతి పెంచినా ప్రయోజనాలెక్కువే. టొమాటో ఎత్తుగా పెరిగినా, ఆ నీడలో హైబ్రిడ్ బంతి, చామంతి మొక్కలకు ఎదుగుదల సమస్య ఉండదు. చీడ బెడద లేకుండా చూడాలి. తొట్టె పెద్దదిగా ఉంటే లోపలి వైపు చుట్టూ పెట్యూనియాలాంటి ఆర్నమెంటల్ ప్లాంట్స్ నాటొచ్చు. టొమాటో, బంతి చామంతి, ఆర్నమెంటల్ ఫ్లవర్స్ విరబూసి తోటకే ప్రత్యేకమవుతాయి. ఈ విధానంలో టొమాటో పువ్వులు కాయలుగా మారడానికి పాలీనేటర్స్ ప్లాంట్స్‌గా బంతి పూలు పరాగసంపర్కానికి దోహదపడతాయి. వీటి నుంచి విడుదలయ్యే ఒక రకమైన రసాయనం ప్రభావంతో టొమాటోపై చేరే పురుగులు, తెల్లదోమలను దరిచేరవు.

**ఆకుకూరల్లో ..** కూరగాయలు, ఆకుకూరలు పెంపకంలోనూ ఈ విధానం దిగుబడి ఎక్కువగా ఉంటుంది. తోటకూర, బచ్చలి, పుదీనాకు తోడుగా పొద్దుతిరుగుడు పూల మొక్కలను చుట్టూ నాటితే మంచిది. కొత్తిమీరకు టొమాటో తోడు మంచిది. ప్రయోజనకరమైన కీటకాలను కొత్తిమీర పరిమళం ఆకర్షిస్తుంది. దీంతో టొమాటోకి ఎదురయ్యే చీడను దరికి రానివ్వదు. టొమాటోతోపాటు ఉల్లి కాడలను కూడా పెంచుకోవచ్చు. ❑

# అమరవీరులకు అందిస్తున్న నివాళే 'సోల్ ఆఫ్ సత్య'..

సుప్రీమ్ హీరో సాయిధరమ్‌తేజ్, కలర్స్ స్వాతి జంటగా నవీన్ విజయకృష్ణ దర్శకత్వంలో రూపొందిన షార్ట్‌ఫీచర్ ఫిల్మ్ సత్య... దిల్‌రాజు ప్రొడక్షన్స్ బ్యానర్‌పై హర్షిత్, హన్షిత దీన్ని నిర్మించారు.. ఆగస్టు 15న ఈ షార్ట్ ఫిల్మ్ నుంచి సోల్ ఆఫ్ సత్య అనే మ్యూజికల్ పార్ట్‌ను



రామ్‌చరణ్ తన చేతులమీదుగా విడుదలచేశారు. సాయిధరమ్‌తేజ్ మాట్లాడుతూ, సత్య మంచి కాన్సెప్ట్ చిత్రమన్నారు. అందరికీ రీచ్ కావాల్సందే అన్నారు. సత్య లేకుండా సూర్య లేదన్నారు. సూర్య లేకుండా సత్య లేడు అని అన్నారు. ఓసైనికుడు దేశం కోసం ఎలాంటి త్యాగం చేస్తాడో మనకు తెలుగు పోస్టర్లు, రేపటి కోసం వాల్లు నేటి రజోరని త్యాగం చేస్తున్నారన్నారు. వాళ్లందరికీ సెల్యూట్ అన్నారు.

# సైంటిఫిక్ ఎలిమెంట్స్‌తో పార్ట్‌నర్

ఆది పినిశెట్టి, హన్సి లీడ్‌రోల్స్‌లో నటిస్తున్న చిత్రం పార్ట్‌నర్.. మనోజ్ ధమోధరన్ దర్శకత్వంలో రూపొందిన ఫాంటసీ కామెడీ అండ్‌కంప్లీట్ ఎంటర్‌టైనర్ ఇది.. రాయల్ ఫార్చ్యున్స్ క్రియేషన్స్ నిర్మించిన ఈచిత్రాన్ని బిజి గోవింద్‌రాజు సమర్పణలో ఫన్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై ఎంఎస్ మురళీధర్‌రెడ్డి తెలుగులో విడుదల చేస్తున్నారు. ఈచిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను దర్శకుడు మారుతి లాంచ్ చేశారు.. సైంటిఫిక్ ఎలిమెంట్స్‌తో అవుర్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా ట్రైలర్ నవ్వులు పంచింది. ఆది పినిశెట్టి యోగిబాబు కలిసి చక్కని నవ్వులు పూయించారని అన్నారు.



హన్సిక ఎంట్రీ తర్వాత వినోదం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కాంబినేషన్ థియేటర్లలో హిలేరియస్ వినోదాన్ని అందించబోతోంది.. పల్లక్ లల్వానీ ఆది ప్రియురాలిగా నటించారు. పార్ట్‌నర్ కాన్సెప్ట్ చాలా జనాలకు యూనిక్‌గా హిలేరియస్‌గా ఉంది.. నిర్మాతలు ముందుగా అనౌన్స్ చేసినట్టుగా ఆగపస్టు 25న ఈచిత్రాన్ని తెలుగు, తమిళంలో ఒకేసారి విడుదల చేస్తున్నారు. నిర్మాతలు హన్షిత, హర్షిత్ మాట్లాడుతూ, మా బ్యానర్‌లో వచ్చిన బలగం వల్ల సొసైటీలో చాలా మంచి గుర్తింపు వచ్చింది.. మళ్ల సొసైటీకి ఏమన్నా చేద్దామనే ఆలోచన ప్రతిభక్తుడిలోనూ కన్పించిందన్నారు. ఇప్పటికే సత్య అందరూ రెమ్యూనరేషన్ లేకుండా మంచి కారణం కోసం చేశామన్నారు. తేజ, స్వాతి అద్భుతంగా నటించారని అన్నారు. స్టార్ ప్రొడ్యూసర్ దిల్‌రాజు మాట్లాడుతూ, మా బలగం సినిమాకు చాలా ఇంటర్నేషనల్ అవార్డులు వచ్చాయన్నారు. చూస్తుంటే ఆస్కార్‌కి కూడ నామినేటెడ్ అయ్యేలా కన్పిస్తోందన్నారు.

# అసమాన్యుడిగా ఎదిగిన కథే 'వ్యూహం'

ఉమ్మడి ఎపి మాజీ సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి హఠాన్మరణం తర్వాత చోటుచేసుకున్న పరిస్థితుల నేపథ్యంలో ప్రముఖ దర్శకుడు రామ్‌గోపాల్‌వర్మ తెరకెక్కిస్తున్న చిత్రం వ్యూహం.. రామదూత క్రియేషన్స్ పతాకంపై దాసరి కిరణ్ కుమార్ ఈచిత్రాన్ని రూపొంది స్తున్నారు. కుట్రలు, ఆలోచనలకు మధ్యలో అసమాన్యుడిగా ఎదిగిన నాయకుని కథే అన్నారు. ఆ నాయకుడే జగన్ అని ఇప్పటికే వర్మ తెలిపారు. రెండో టీజర్‌లో నాయకునిగా జగన్ ఎదిగిన క్రమాన్నిచూపించారు.. నిజం తన షూ లెస్ కట్టుకునేలోపు అబద్ధం ప్రపంచం అంతా తిరిగి వస్తుందని..అని జగన్



ఆవేదన చెందిన సందర్భాన్ని చూపించారు.. వైఎస్ కుటుంబంలో జరిగిన పరిస్థితులతోపాటు ప్రత్యర్థి రాజకీయ శిబిరాల్లో జరిగిన వ్యూహాలను కూడ వ్యూహం లో రామ్‌గోపాల్‌వర్మ చూపించినట్టు టీజర్‌ను చూస్తే తెలుస్తోంది.. వ్యూహం చిత్రీకరణ 50శాతానికి పైగా పూర్తయ్యిందని, అతి త్వరలో చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నామని నిర్మాత దాసరి కిరణ్ అన్నారు. ఈచిత్రంలో వైఎస్ భారతి పాత్రలో మానస నటిస్తున్నారు. ధనుంజయ్ ప్రభువే, సురభి ప్రభావతి, రేఖా సురేఖ, వాసు ఇంటూరి, కోటా జయరామ్ తదితరులు నటిస్తున్నారు.




సంతోష్ శోభన్,రాశీసింగ్, రుచిత సాదినేని హీరో,హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ప్రేమ్‌కుమార్'.. సారంగ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై శివప్రసాద్ పన్నీరు ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. రైటర్ అభిషేక్ మహర్షి దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. లవ్ అండ్ ఎంటర్‌టైనింగ్‌ఎలిమెంట్స్‌తో తెరకెక్కిన ఈచిత్రం ఆగస్టు 18న విడుదల కానుంది.. ఈసందర్భంగా దర్శకుడు **అభిషేక్ మహర్షితో** ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..



**మీ నేపథ్యం ఏంటి? ఈసినిమా కథ ఎలా ప్రారంభమైంది?**

సినిమాలకు ఘోస్ట్ రైటర్‌గా పనిచేశాను. ఓటిటిలో షోలకి కూడ రాశాను.. పేపర్ బాయ్ అయిపోయిన టైంలోనే సంతోష్ శోభన్‌ను కలిశాను..ఓ షార్ట్‌ఫిల్మ్ చేద్దామని అనుకున్నాం.. అలా చివరకు సినిమాను చేశాం. నా దగ్గర ఉన్న ముప్పై కథల్లోంచి ఒకథను ఎంచుకున్నాం.. చివరకు ప్రేమ్‌కుమార్ కథ సెట్ అయ్యింది. నా కామెడీ టైమింగ్‌ను సంతోష్, శివ బాగా నమ్మేవారు..

**ఇది వరకు మీరు ఎవరి దగ్గరైనా అసిస్టెంట్‌గా పనిచేశారా?**

కరోనా వల్ల ఈసినిమా కాస్త ఆలస్యమైంది.. ఈ మూవీ పాయింట్ కొత్తగా ఉంటుంది.. నేను ఇది వరకు ఎవరి వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయలేదు.. కానీ నేను చాలా ప్రొడక్షన్ కంపెనీల్లో రైటర్‌గాపనిచేశాం.. నా యాక్టింగ్ కెరీర్ కూడ ఈసినిమాకు బాగా కలిసి వచ్చింది.

# ది బెస్ట్ మూవీ అవుతుంది

**ఏ దర్శకుడి ప్రభావం మీ మీద ఎక్కువగా ఉంది?**

హను రాఘవపూడి,, సుకుమార్, వంశీ పైడిపల్లి, త్రివిక్రమ్, నగేష్‌కుమార్ ఇలా అందరూ ఎంతో పర్ఫెక్ట్‌గా ప్లాన్‌చేసి తీస్తారు.. ఒక్కొక్కరిది ఒక్కో స్టైల్ ఉంటుంది.. నేను నటుడిగా వాళ్లతో ఇంట రాక్ట్ అయినపుడు ఎన్నో విషయాలు తెలుసుకున్నాను.. ఈసినిమాకు ఉపయోగ పడ్డాయి.

**విశ్వక్‌సేన్ నటించిన సినిమాతో పోలిక పెడుతున్నారు కదా?**

సినిమాల్లో పెళ్లి సీన్‌లో చివర్లో హీరో వచ్చి. హీరోయిన్ పెళ్లి ఆపుతాడు.. హీరోహీరోయిన్లు కలిసి పోతారు.. కానీ ఆ పెళ్లి కొడుకు గురించి ఎవ్వరూ ఆలోచించరు.. వాడికి కూడ ఓ జీవితం ఉం టుంది. అది చెప్పేందుకే ఈ ప్రేమ్‌కుమార్ సినిమాను తీశాం... విశ్వక్‌సేన్ అశోకవనంలో అర్జున కళ్యాణం సినిమా టీజర్ చూసినపుడు కాస్త భయపడ్డాను.. ఇదేంటి నా కాన్సెప్ట్ లాగా ఉందే అని అనుకున్నాను..కానీ ఆమూవీ దర్శకుడితో మాట్లాడాక, కాన్సెప్ట్ వేరని అర్థమైంది.

**స్క్రిప్టు పూర్తయ్యాక ఏమైనా మార్పులు జరిగాయా?**

మా టీంలోక్రియేటివ్ డిఫరెన్సెస్ ఏమీ రాలదు.. స్క్రిప్ట్ లాక్ అయ్యాక అందులో ఎవ్వరూ వేలు పెట్టలేదు.. సంతోష్ ఒక్కసారి సినిమా ఒప్పుకుంటే స్క్రిప్ట్ ఓకే చేస్తే.,డైరెక్టర్ ఏం చేయమంటే అదే చేస్తాడు.. ఒకసారి స్క్రిప్టు లాక్ అయిన తర్వాత ఎలాంటి మార్పులు చేయలేదు.

**మీ మ్యూజిక్ డైరెక్టర్ గురించి చెప్పండి?**

మ్యూజిక్ డైరెక్టర్ అనంత్ శ్రీకర్ చదువుకునే రోజుల నుంచి నాకుతెలుసు..శ్రీచరణ్ పాకాల వద్ద అసిస్టెంట్‌గా పనిచేశాడు.. కామెడీ జానర్ ఆయనకు కొత్త.. ఈసినిమాకు ఫ్యూజన్ స్టైల్‌లో మ్యూజిక్ ఇచ్చాడు..

# 'ది వ్యాక్సిన్ వార్' రిలీజ్ డేట్

విమర్శకుల ప్రశంసలు పొందిన కమర్షియల్ బ్లాక్‌బస్టర్ సాధించిన ది కాశ్మీర్ ఫైల్స్ తర్వా సెన్సేషనల్ ఫిల్మ్‌మేకర్ వివేక్ రంజన్ అగ్నిహోత్రి ప్రస్తుతం ది వ్యాక్సిన్ వార్‌ను రూపొందిస్తు న్నారు. ఇది దేశంలో కోవిడ్ 19 , వ్యాక్సిన్ డ్రిల్స్ గురించి కొన్ని అధ్యయనాలను చూపనుంది.. ఐయామ్ బుద్ధా ప్రొడోన్స్ పల్లవి జోష్ ఈచిత్రాన్ని నిర్మిస్తూ కీలకపాత్రలో నటిస్తున్నారు..



దర్శకుడు చిన్నగ్లింప్స్ ద్వారా సినిమా విడుదల తేదీనిప్రకటించారు. ఇది ల్యాబ్‌లో కోవిడ్ 19 కోసం క్లినికల్ ట్రయల్స్ చూపిస్తుంది.. పల్లవి జోషి సైంటిస్టుగా నటిస్తున్నారు. గ్లింప్స్ నానా పటేకర్ పాత్రను కూడ పరిచేయంచేశాయి.. ఈచిత్రంలో అనుపమ్ ఖేర్, సప్తమిగౌడ, సరితోష్ శాండ్, స్నేహ మిలాడ్, దివ్యసేత్ నటిస్తున్నారు.. ఇంగ్లీషు, గుజరాతీ, పంజాబీ, భోజ్‌పురి, మరాఠీ, తెలుగు, తమిళ, కన్నడ, ఉర్దూ , అస్సామీలతో సహా 10 భాషల్లో విడుదల కానుంది.

# భగవంత్ కేసరి.. సమాచారం

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణపై సక్సెస్‌ఫుల్ మూవీ భగవంత్ కేసరి. ఈసినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నేషనల్ వార్డు విన్నర్ అర్జున్ రాంపాల్ తన పోర్షన్‌ను పూర్తిచేశారు. ఈచిత్రంలో అతని పాత్ర పేరు రాహుల్ సంఘ్వీ అని తెలిపారు. ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన నేషనల్ అవార్డు విన్నింగ్ యాక్టర్ అర్జున్. భగవంత్ కేసరి యూనిక్ కాన్సెప్ట్‌గా హై



యాక్షన్ ఉంటుందన్నారు. బాలకృష్ణ మనుపెన్నడూ చూశారని మేకర్స్ అంటున్నారు.. ఈచిత్రంలో కాజల్ అగర్వాల్, హీరోయిన్ శ్రీలీల నటిస్తున్నారు. రాంపాల్ తన పోర్షన్‌ను పూర్తిచేసుకున్నారు.. ఈచిత్రంలో ఆయన పాత్ర పేరు రాహుల్ సంఘ్వీ..అని తెలిపారు. మేకర్స్ షేర్ చేసిన పోస్టర్లలో అర్జున్ రాంపాల్, బాలకృష్ణ, అనిల్ రావిపూడి అన్నారు. దసరా ప్రత్యేకంగా ఈచిత్రాన్ని విడుదల చేస్తున్నామని, త్వరలో మరిన్ని వివరాలను తెలియజేస్తామన్నారు.

# 'లవ్ ఆల్' మూవీ అద్భుతంగా ఉంది..

బ్యాడ్మింటన్ నేపథ్యంలో ఈచిత్రం తెలుగులో విడుదల కాబోతోంది. లవ్ ఆల్ మూవీ అద్భుతంగా ఉంది.. బ్యాడ్మింటన్ నేపథ్యంలో అంత గొప్ప సినిమాలు రావటం ఆనందంగా ఉందన్నారు. ఈచిత్రం అందరికీ కనెక్ట్ అవుతుందన్నారు.. మహేష్ భట్ మాట్లాడుతూ, బ్యాడ్మింటన్ సిద్ధాం




పనిచేసి ఈ రంగంలోకి రావటం అభినందనీయం అన్నారు. పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, అందరికీ సావంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు అని అన్నారు. బ్యాడ్మింటన్ గురించే కాదు.. మొత్తం పాపిషోడ్స్ చాలా ముఖ్మ ఐన చిత్రం అవుతుందన్నారు. కార్యక్రమంలో కేకే మీనన్, సుదాకుశమంకు నాడున్టేడ్ ఆప్‌సెంట్.. కార్యక్రమంలో సుధాంశంశర్మ, తదితరులు మాట్లాడారు.



ఖుషి మ్యూజికల్ కంటెస్ట్‌లో విజయ్ దేవరకొండ, సమంత

# భారత్‌కు ప్రపంచ దేశాధినేతల శుభాకాంక్షలు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** భారత్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రపంచ దేశాల నుంచి శుభాకాంక్షల సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఫ్రాన్స్, శ్రీలంక, నేపాల్, ఆస్ట్రేలియా, ఇరాన్, భూటాన్ దేశాల నుంచి సందేశాలు అందాయి. భారత్‌తో బంధాన్ని మరింత బలోపేతం చేసుకొంటామని ఈ సందర్భంగా ఆయా దేశాధినేతలు, మంత్రులు పేర్కొన్నారు. కొన్ని సందేశాలకు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ ధన్యవాదాలు తెలిపారు. ఫ్రాన్స్ అధ్యక్షుడు మేక్రాన్



బాస్టిల్ డే సందర్భంగా ప్రధాని మోడీ పాల్గొన్న కీలక కార్యక్రమాల విడియోను కూడా షేర్ చేశారు. 'భారత ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. 2047 నాటికి భారత్ 100వ స్వాతంత్ర్య దినోత్సవం చేసుకుంటుంది. భారత్-ఫ్రాన్స్ బంధాన్ని అప్పటికి మరింత పై స్థాయికి తీసుకెళ్లాలని గత నెల నేను, నా మిత్రుడు మోడీ నిర్ణయించాం. నమ్మకమైన మిత్రుడు, భాగస్వామిగా ఫ్రాన్స్‌ను భారత్ భావించవచ్చు' ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు, రానున్న కొన్నేళ్లలో ఇరు దేశాల ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలపడతాయని విశ్వసిస్తున్నాను' శ్రీలంక విదేశాంగశాఖ మంత్రి అలీ సబ్రీ. భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' నేపాల్ విదేశాంగశాఖ మంత్రి ఎన్‌పి సౌద్ మా సోదర దేశమైన భారత్‌కు స్వాతంత్ర్య దినోత్స శుభాకాంక్షలు. భారత్-ఇరాన్ వ్యూహాత్మక వ్యవహారాలను నిర్ణయించడంలో స్వాతంత్ర్యం కీలకం' ఇరాన్ విదేశాంగ శాఖ మీర్‌అబ్దుల్లాహియాన్ భారత్ ప్రజలతోపాటు ఆస్ట్రేలియా-ఇండియా కమ్యూనిటీకి కూడా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. భారత్- ఆస్ట్రేలియా బంధానికి డెమోక్రసీ, డయాస్పోర, దోస్తీ అనే మూడు 'డీ'లు పునాది' ఆస్ట్రేలియా విదేశాంగశాఖ మంత్రి పోనీ వాంగ్.

# పెట్రోలు స్టేషన్‌లో పేలుడు: 276 మంది మృతి


**మాస్కో, ఆగస్టు 15:** రకష్యాలోని డాగేస్తాన్‌లో భారీ పేలుడు సంభవించింది. పెట్రోలు స్టేషన్‌కు మంటలు వ్యాపించి పెద్దపేలుడు జరిగింది. ఈ ఘటనలో 27 మంది మృతిచెందగా లెక్కలేనంతమంది గాయపడినట్లు తేలింది. మృతుల్లో 13 మంది చిన్నారులున్నారు. డాగేస్తాన్ రాజధాని మఖచ్కల నగరంలోని ఒక ఫిల్లింగ్ స్టేషన్‌లో అర్ధరాత్రి దాటినతర్వాత ఈప్రమాదం జరిగింది. కాస్పియన్ సముద్రం ఒడ్డున ఉన్న ఈ నగరంలో హైవే పక్కన ఉన్న కార్ల సర్వీసింగ్ సెంటర్‌లో తొలుత మంటలు చెలరేగాయి. అనంతరం అవి పక్కనేఉన్న గ్యాస్‌స్టేషన్‌కు వ్యాపించాయి. దీనితోపెద్ద ఎత్తున పేలుడు సంభవించినట్లు స్థానిక మీడియా తెలిపింది. మంటల తీవ్రత అధికంగా రావడంతో పరిసర ప్రాంతాలకు వ్యాపించాయి.



సుమారు 260కిపైగా ఫైరింజన్ల సాయంతో అగ్నిమాపక సపిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. పలు కార్లు మంటల్లో చిక్కుకున్నాయి. గాయపడిన వారిలో 13 మంది చిన్నారులున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి.

# భద్రతా దళాల చేతికి మరో కొత్త ఆయుధం


**కాన్పూర్, ఆగస్టు 15:** దేశంలోని భద్రతా బలగాల చేతికి మరో కొత్త ఆయుధం అందుబాటులోకి రానుంది. దేశీయంగా రూపొందించిన తొలి లాంగ్ రేంజ్ రివాల్వర్ ప్రబల్‌ను ఆగస్టు 18న విడుదల కానుంది. కాన్పూర్‌లో కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో పనిచేసే అడ్వాన్స్‌డ్ వెపన్స్ అంగ్ ఎక్విప్‌మెంట్ ఇండియా లిమిటెడ్ సంస్థ ఈ రివాల్వర్‌ను రూపొందించింది. తక్కువ బరువుండే ఈ రివాల్వర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను గురిపెట్టవచ్చు. గతంలో తయారుచేసిన రివాల్వర్‌ల కంటే దీని రేంజ్ రెండు రెట్లు ఎక్కువని ఎడబ్ల్యుఇఐఎల్ తెలిపింది. ప్రబల్ రివాల్వర్ తక్కువ బరువు, స్వింగ్ సైడ్ సిలిండర్‌తో 50 మీటర్ల దూరంలోని లక్ష్యాలను చేధిస్తుంది. గతంలో దేశీయంగా తయారైన రివాల్వర్ల రేంజ్ కేవలం 20 మీటర్లు. ప్రబల్ 76 మి.మీ బ్యారెల్‌తో 700 గ్రాముల బరువు ఉంటుంది. స్వీయ భద్రత కోసం మహిళలు సైతం దీన్ని సులభంగా తమతో తీసుకెళ్లవచ్చు. ప్రబల్ బుకింగ్స్ ఆగస్టు 18 నుంచి ప్రారంభమవుతాయి. లైసెన్స్ కలిగిన సామాన్యులు సైతం దీన్ని కొనుగోలు చేయవచ్చని ఎడబ్ల్యుఇఐఎల్ డైరెక్టర్ ఎకెమౌర్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ బోర్డ్ పునర్నిర్మాణంలో భాగంగా ఏడు పిఎస్‌యూలను 2021లో ఏర్పాటు చేసింది. వాటిలో ఎడబ్ల్యుఇఐఎల్ కూడా ఒకటి. ఈ సంస్థ భద్రతా దళాల కోసం ఆయుధాలను తయారు చేస్తుంది. ఈ ఒక్కఏడాదే సంస్థ రూ.6వేల కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీకి సంబంధించిన ఆర్డర్లను సొంతం చేసుకుంది. వీటిలో భారత సైన్యం కోసం 300 సారంగ్ ఫిరంగుల తయారీతోపాటు, యూరోపియన్ దేశాలకు సంబంధించి రూ.450 కోట్ల విలువైన రక్షణ ఉత్పత్తుల తయారీ ఆర్డర్‌లు ఉన్నాయి.



# ఏకధాటిగా 90 నిమిషాలు

# ప్రసంగంలో మోడీ సరికొత్త రికార్డ్

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చారిత్రక ఎర్రకోట నుంచి వరుసగా పదేళ్ల మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తొలి కాంగ్రెస్సేతర ప్రధానిగా నరేంద్రమోడీ నిలిచారు. మంగళవారం ఉదయం ఎర్రకోటపై జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ప్రధాని మోడీ జాతినుద్దేశించి సుదీర్ఘ ప్రసంగం చేశారు. 90 నిమిషాల పాటు ఏకధాటిగా మాట్లాడిన ఆయన, పంద్రాగస్టు ప్రసంగంలో సరికొత్త రికార్డు సృష్టించారు. ఇప్పటివరకు 10 సార్లు మోడీ ప్రసంగించగా, సగటు సమయం 82 నిమిషాలుగా ఉంది. దేశ చరిత్రలో ఇతర ప్రధానులు మాట్లాడిన సగటు ప్రసంగ సమయం కంటే ఇది ఎక్కువ కావడం విశేషం. 2014లో ప్రధానమంత్రిగా ఎర్రకోట నుంచి మోడీ తొలి ప్రసంగం చేసిన విషయం విదితమే. ఆ యేడాది 65 నిమిషాల పాటు ఆయన మాట్లాడారు. ఆ తర్వాత వరుసగా 86 నిమిషాలు 2015, 96 నిమిషాలు 2016, 56 నిమిషాలు 2017, 83 నిమిషాలు 2018, 92 నిమిషాలు 2019, 90 నిమిషాలు 2020, 88 నిమిషాలు 2021, 74 నిమిషాలు 2022లో ప్రసంగించారు. ఈ యేడాది కూడా 90 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. మొత్తంగా ప్రధాని సగటు ప్రసంగం నివిడి 82 నిమిషాలు కాగా, ఇప్పటి వరకు ఏ ప్రధాని సగటుగా ఇంత సమయం ప్రసంగించలేదు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ మొట్టమొదటి ప్రసంగం చేశారు. 24 నిమిషాల పాఉ ఆయన మాట్లాడారు. ప్రధానిగా ఇప్పటి వరకు అత్యధిక పంద్రాగస్టు ప్రసంగాలు చేసింది కూడా నెహ్రూనే. మొత్తంగా 17 సార్లు ఆయన స్వాతంత్ర్య దినోత్సవం నాటు జాతినుద్దేశించి ప్రసంగించారు. ఆ తర్వాత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 16 సార్లు పంద్రాగస్టు నాటు మాట్లాడారు. 1972లో సుదీర్ఘంగా 54 నిమిషాలు ప్రసంగించారు. ఇక మాజీ ప్రధాని ఐకె గుజ్రాల్ కేవలం ఒకే ఒక్కసారి ఎర్రకోట నుంచి ప్రసంగించారు. 1997లో ఆయన 71 నిమిషాల పాటు మాట్లాడారు. ప్రధాని మోడీ తర్వాత రెండో అత్యధిక సగటు ప్రసంగ సమయం ఈయదే. మాజీ ప్రధానులు, మన్మోహన్ సింగ్, అటల్ బిహారీ వాజ్‌పేయిా స్వల్ప ప్రసంగాలు చేశారు. 2012లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయిా 2002లో 25 నిమిషాలు, 2003లో మన్మోహన్ సింగ్ 32 నిమిషాలు, 2013లో 35 నిమిషాలు మాట్లాడారు. వాజ్‌పేయిా 2002లో 25 నిమిషాలు, 2003లో 30 నిమిషాల పాటు ప్రసంగించారు.



# సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకుడు బిందేశ్వర్ పాఠక్ కన్నుమూత

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ప్రముఖ సామాజిక కార్యకర్త, సులభ్ ఇంటర్నేషనల్ వ్యవస్థాపకులు బిందేశ్వర్ పాఠక్ తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఢిల్లీలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఆయన కన్నుమూసారు. ప్రస్తుతం ఆయన వయసు 80 సంవత్సరాలు. ఆయన పరిశుభ్రత, సామాజిక సంస్కరణోద్యమ వ్యవస్థాపకుడు. బహిరంగ మల విసర్జనకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన కమ్యూనిటీ పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణానికి కృషి చేశారు. బిందేశ్వర్ పాఠక్ 1943లో బీహార్‌లోని హాజీపుర్‌లో జన్మించారు. సఫాయిా కర్మచారీ కుటుంబాలతో కలిసి ఉండి, వారి కష్టాలను తెలుసుకున్న ఆయన 1970లో సులభ్ ఇంటర్నేషనల్‌ను స్థాపించారు. సాంకేతిక ఆవిష్కరణ, మానవతా సూత్రాల సమ్మిళితంగా పనిచేయడమే దాని ఉద్దేశం. ఈ సంస్థ మానవ హక్కులు, పర్యావరణ పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ వంటి వాటిని ప్రోత్సహిస్తుంది. ఈ సులభ్ ఇంటర్నేషనల్ కింద ఇళ్లల్లో 13 లక్షల టాయిలెట్లు, 5.4 కోట్ల ప్రభుత్వ టాయిలెట్లను నిర్మించారు. దీనికోసం అత్యంత చవకైన టుపిడ్ సాంకేతికతను వాడారు. మానవ వ్యర్థాలను మాన్యువల్‌గా శుభ్రపరచడాన్ని ఈ సంస్థ వ్యతిరేకించింది. దీనిని రద్దు చేసేందుకు ఉద్యమాన్ని నడిపింది. ఈ క్రమంలో ఏళ్ల తరబడి సమాజంలో నాటుకుపోయిన ఈ విధానాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వం అనేక చట్టాలను తీసుకువచ్చింది. మాన్యువల్ స్కావెంజర్ ఎలాంటి రక్షణ తొడుగులు లేకుండా వ్యర్థాలను తమ చేతులతోనే తొలగిస్తారు. ఈ విధానాన్ని పాథక్ తీవ్రంగా ఖండించారు. ఇది కించపరిచే చర్య అని ఖండించారు. సఫాయిా కర్మచారి జీవితాల్లో ఆయన తీసుకువచ్చిన మార్పుకు, పర్యావరణ పరిశుభ్రత, సాంప్రదాయేతర ఇంధన వనరుల వాడకం వంటి విషయాల్లో ఆయన చేసిన కృషిగానూ ఎన్నో అవార్డులు అందుకున్నారు. 1991లో కేంద్ర ప్రభుత్వం మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషన్‌తో సత్కరించింది. ఆయన భారత్ రైల్వేకు చెందిన స్వచ్ఛ రైల్ మిషన్ బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీ తరఫున భాగల్‌పుర నుంచి పార్లమెంట్‌కు ప్రాతినిథ్యం వహించారు. అలాగే పలు పుస్తకాలను రచించారు. బిందేశ్వర్ పాఠక్ మృతిపై ప్రధాని మోడీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన మరణం ఈ దేశానికి తీరని లోటు. సమాజం, అణగారిన వర్గాల పురోగతి కోసం అహర్నిశలు కృషి చేశారు. ఆయన స్వచ్ఛభారత్ మిషన్‌కు అనిర్వచనీయమైన సహకారం అందించారు అని ప్రధాని మోడీ ట్వీట్ చేశారు.





# పాఠశాల కింద 2 వేలకు పైగా బాంబులు! కంబోడియాలో కలకలం రేపిన ఘటన

**ఫానోమ్‌పెంచ్, ఆగస్టు 15:** ఓ పాఠశాల కింద వేల కొద్ది బాంబులు లభ్యం కావడం కలకలం రేపింది. ఆయుధాలు, మందుపాతరలు, రాకెట్ లాంచర్లు కలిపి సుమారు ఇవి 2 వేలకు పైగా లభ్యమయ్యాయి. కొత్త భవనం నిర్మించేందుకు తవ్విన సమయంలో ఇవి బయటపడటం భయాందోళనలకు గురి చేసింది. వెంటనే అప్రమత్తమైన అధికారులు అక్కడ మరిన్ని తవ్వకాలు చేపట్టరు. పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటు చేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో వెలుగుచూసిన ఆ బాంబులు, గతంలో అక్కడి అంతర్యుద్ధం సమయంలో పాతిపెట్టినవిగా గుర్తించారు. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని ఓ ఉన్నత పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. కంబోడియా ఈశాన్య ప్రాంతంలోని క్రాంటీ ప్రావిన్సులో క్వీన్ కొసామక్ హైస్కూల్ ఉంది. వెయ్యి మంది విద్యార్థులున్న ఆ పాఠశాలలో కొత్త భవనం నిర్మించేందుకు గోతులు తవ్వగా ఆయుధాలు బయటపడుతుండటం కనిపించింది. దీంతో ఆ ప్రదేశంలో కంబోడియన్ మైన్ యాక్షన్ సెంటర్ తవ్వకాలు జరిపింది. పాఠశాల కింద 2116 పేలని బాంబులు లభించాయి. వాటిలో ఎం70 గ్రెనేడ్లు, ఫ్యూజ్‌ఎం48 బాంబులు, బి40 రాకెట్ లాంచర్లు లభ్యమయ్యాయి. అక్కడ మరిన్ని ఆయుధాలు ఉండవచ్చని సిఎంఎసి భావిస్తోంది. ఈ క్రమంలో కొన్నిరోజులపాటు పాఠశాలను మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అంతర్యుద్ధం సమయంలో ఈ పాఠశాల ఉన్న ప్రాంతాన్ని ఆయుధ కేంద్రంగా ఉపయోగించిన విషయం తనకు తెలుసని, సిఎంఎసి డైరెక్టర్ జనరల్ హేంగ్ రతానా వెల్లడించారు. కానీ ఈ స్థాయిలో బాంబులను భూమిలో దాచిపెట్టడం నమ్మలేకపోతున్నానని అన్నారు. ఒకవేళ వాటిని ఏదైనా బలంగా తాకితే అవి పేలిపోయే అకాశం ఉందని ముందస్తుగా గుర్తించడంతో భారీ ప్రమాదం తప్పిందన్నారు. ఆయుధాలన్నింటిని అక్కడి నుంచి తరలించామన్నారు. మరోవైపు 2025 నాటికి ఇటువంటి ల్యాండ్ మైన్స్, పేలని బాంబులను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. కంబోడియా 1970ల్లో భయంకరమైన అంతుర్యుద్ధాన్ని ఎదుర్కొంది. ఘర్షణల తదనంతరం పరిణామాల్లో ఆకలి, అనారోగ్యం కారణంగా 17 లక్షల మంది ప్రాణాలు కోల్పోయినట్లు నివేదికలు చెబుతున్నాయి. మూడు దశాబ్దాలపాటు సాగిన ఘర్షణల సమయంలో భారీ స్థాయిలో మందు పాతరలు, ఇతర పేలుడు పదార్థాలను వినియోగించారు. 1970ల నుంచి ఈ దేశంలో 40,60 లక్షల వరకు మందుపాతరలను అమర్చి ఉంటారని అంచనా. అందులో దాదాపు 30 లక్షల మందుపాతరల జాడను ఇంకా గుర్తించాల్సి ఉంది. వీటి బారిన పడి దేశవ్యాప్తంగా 64 వేల మంది బలయ్యారు. దాదాపు 40 వేల మంది కాళ్లు, చేతులు పోగొట్టుకున్నారు. 2025 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ఇటువంటి ఆయుధాలను గుర్తించి నిర్వీర్యం చేయాలని అక్కడి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# అందరూ భారతమాత బిడ్డలే

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



**లక్నో, ఆగస్టు 15:** శతాబ్దాల దాస్య సంకెళ్లను తెంచుకుని భారతదేశానికి ఆగస్టు 15న విముక్తి లభించిందని, నిజమైన స్వాతంత్ర్య అంటే ఏంటో ప్రస్తుతం మనందరికీ కనిపిస్తోందంటూ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ చెప్పారు. 77వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం విధాన్ భవన్‌లో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులు, వారి కుటుంబాలను సిఎం యోగి సత్కరించారు. ఆజాదీ కా అమృత మహోత్సవ్‌లో ఇది కీలక ఘట్టమని, అభివృద్ధి చెందిన భారతదేశం యుపి మీదుగా పయనిస్తుందంటూ సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. సిఎం యోగి ఆదిత్యనాథ్ మాట్లాడుతూ ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ సాంస్కృతిక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, యుపిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాకారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పలు కళలను ప్రదర్శించారని వివరించారు. పంచప్రాణ సంకల్పంతో భారతమాత పుత్రులు ప్రాణత్యాగం చేశారని, ఆ వీర కుటుంబాలను సన్మానించామన్నారు. దేశ భద్రత కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల కుటుంబాలను సన్మానించే ఈ కార్యక్రమాన్ని యుపిలోనూ నిర్వహిస్తున్నామని యోగి వివరించారు. దేశంలో 75 జిల్లాలు, 58 వేల గ్రామ పంచాయతీలు, 762 మున్సిపల్ బాడీలలో ఇది జరుగుతుందని తెలిపారు. మనమందరం ప్రస్తుతం నవ భారతాన్ని చూస్తున్నామని, మన విలువలు ఎల్లప్పుడూ వీర పుత్రులతో అనుసంధానం చేస్తున్నాయని, భూమిని మనం ఎప్పుడూ భూమిగా గౌరవించలేదని, ఒక తల్లిగా ప్రతి భారతీయుడు గౌరవిస్తారని సిఎం యోగి ఆదిత్యనాథ్ అన్నారు. భూమాతను తల్లిగా గౌరవించడం, ఆకాంక్షను నెరవేర్చాలన్న కోరికను వేల సంవత్సరాల వారసత్వాన్ని అనుసరిస్తున్నందుకు గర్విస్తున్నామన్నారు. శాంతిభద్రతలు మెరుగ్గా ఉన్నందున, పెట్టుబడులకు ఉత్తమ గమ్యస్థానంగా యుపిని తీర్చిదిద్దామని ఫిబ్రవరి 10 నుంచి 12 వరకు జరిగిన జిఐఎస్‌లో రూ.36 లక్షల కోట్ల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని సిఎం యోగి వివరించారు. రాష్ట్రంలోని యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని సిఎం చెప్పారు. యువత కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టిందని తెలిపారు. యుపి పోలీస్‌లోని వీర జవాన్లకు ముఖ్యమంత్రి ఎక్సలెన్స్ సర్వీస్ మెడల్‌ను సిఎం యోగి ఆదిత్యనాథ్ ప్రకటించారు. మధుర సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ శైలేష్ పాండే, ఎస్‌టిఎఫ్ అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ విశాల్ విక్రమ్ సింగ్, ఇన్స్‌పెక్టర్ ఇన్ఫర్మేషన్ హెడ్‌క్వార్టర్స్ లక్నో విశాల్ సంగ్రి, ఎస్‌టిఎఫ్ లక్నోకు చెందిన మనోజ్ కుమార్, కమిషనరేట్ గౌతమ్ బుద్ నగర్‌కు చెందిన కానిస్టేబుల్ శైలైష్ కుంతల్ ప్రకటించారు. వీర కుమారులను సిఎం సత్కరించారు.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ భారత సైన్యానికి చెందిన మేజర్ అశోక్ కుమార్ సింగ్, కల్నల్ భరత్ సింగ్‌కు శౌర్య చక్ర అవార్డు, హవల్దార్ కున్వర్ సింగ్ మరణానంతరం వీర చక్ర కుమారుడు మేజర్ అరుణ్ కుమార్ పాండే శౌర్య చక్ర పురస్కారంలను సత్కరించారు. దీనితో పాటు నాయక్ రాజాసింగ్ భార్య, కోడలు మరణానంతరం వీర చక్ర పురస్కారం గౌరవాన్ని అందుకున్నారరు. లెఫ్టినెంట్ కల్నల్ అమిత్ మొహింద్రా శౌర్య చక్ర తండ్రి ఈ గౌరవాన్ని అందుకున్నారు. కల్నల్ మొనీంద్ర రాయ్ భార్య మరణానంతర శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. లెఫ్టినెంట్ హరి సింగ్ బిష్త్ తల్లి మరణానంతరం శౌర్య చక్ర గౌరవాన్ని అందుకుంది. బ్రిగేడియర్ సయ్యద్ అలీ ఉస్మాన్ తల్లి శౌర్యచక్ర పురస్కారం ఈ గౌరవాన్ని అందుకున్నారు. అమరవీరుడు ఉటాలి మేనల్లుడు కూడా సిఎం యోగి నుంచి సన్మానం పొందారు.



## ఆ నిశ్శబ్ద శక్తే నడిపించింది: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ స్వాతంత్ర్య దినోత్సవం వేళ నెట్టింట్లో పోస్టు పెట్టారు. భరతమాత ప్రతిఒక్కరి స్వరమని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా భారత్ జోడో యాత్ర అనుభవాలను పంచుకున్నారు. ప్రజల ఆదరణతో అందిన నిశ్శబ్ద శక్తి తనకెంతో సహకరించిందన్నారు. 'బలం, బలహీనతతో సంబంధం లేకుండా భారత మాత..ప్రతి భారతీయకుడి గళం. ఆ గళంలో ఆనందం, భయం, బాధ అంతర్గతంగా దాగి ఉంటుంది. ఈ భరత మాత గళం వినేప్పుడు నా సొంత గళం, నా సొంత ఆకాంక్షలను నిశ్శబంగా ఉంచాను. వినయంగా, నిశ్శబ్దంగా ఉన్నప్పుడు మాత్రమే ఆ గళం వినిపిస్తుంది' అని అన్నారు. 'జోడో యాత్ర ప్రారంభంలో నా పాత గాయం తిరగబెట్టింది. మోకలి నొప్పి ప్రారంభమైంది. కానీ నాతో కలిసి ప్రయాణించే వారి సంఖ్య పెరుగుతూ వచ్చింది. వారు అందించిన ఆదరణతో ఆ నొప్పి మటుమాయం అయింది. ప్రతి సారి ఆ యాత్రను ఆపేద్దామనుకున్నప్పుడల్లా, ఎవరో ఒకరు వచ్చి నాలో కొత్త శక్తిని నింపేవారు. అలా నిశ్శబ్ద శక్తి నాకు సహకరించింది. చిమ్మచీకట్లు అలుముకున్న అడవిలో కాంతిని నింపే మిణుగురులవలే నాకు దోహదం చేసింది. ఈ క్రమంలో ఒకరోజు అంతులేని నిశ్శబ్దాన్ని అనుభవించాను. నా చేయి పట్టుకొని నడుస్తున్న వ్యక్తి మాట తప్ప నాకు మరో శబ్దం వినిపించలేదు' అని యాత్ర అనుభవాలను గుర్తు చేసుకున్నారు. గత యేడాది సెప్టెంబర్‌లో కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు జోడో యాత్ర జరిగింది. అయితే ఈ యాత్ర ముగియలేదని, మళ్లీ మొదలవుతుందని కాంగ్రెస్ నేతలు వెల్లడించారు. ఈ సారి గుజరాజ్ నుంచి మేఘాలయ వరకు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా, ఇటీవల పార్లమెంట్‌లో భరతమాత పదాన్ని వాడుతూ రాహుల్ చేసిన వ్యాఖ్యలు విమర్శలకు దారితీసిన విషయం విదితమే. ఈ విమర్శలను తిప్పికొట్టేలా ఈ రోజున రాహుల్ సుదీర్ఘ సందేశాన్ని ఇచ్చారు.

# హిమాచల్‌లో వరదలకు 54 మంది మృతి

**సిమ్లా, ఆగస్టు 15:** హిమాచల్‌ప్రదేశ్‌లో సంభవించిన ప్రకృతి వైపరీత్యాలకారణంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నామమాత్రంగానే నిర్వహించారు. మనాలిలో నిర్వహించే ఈ వేడుక్లను ఈసారి సిమ్లాకు బదలాయించారు. భారీ వర్షాలు, వరదలతో రాష్ట్రం అతలాకుతలం అవుతున్నందున ఈ సాంప్రదాయాన్ని క్లుప్తంగా మాత్రమే నిర్వహించారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో సంభవించిన వరదలకు ఇప్పటివరకూ 54 మందిచనిపోయినట్లు తేలింది. హిమాచల్‌తోపాటు, ఉత్తరాఖండ్‌లో కురుస్తున్న భారీ వర్షాలకు నదులన్నీ ప్రమాదకర స్థాయిని పొంగిప్రవహిస్తున్నాయి. కొండచరియలు విరిగిపడుతుండటంతో శిధిలాలకింద అనేకమంది చిక్కుకుని చనిపోతున్నారు. మొత్తం 54 మృతుల్లో 51 మంది వర్షం సంబంధిత సంఘటనల్లోఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే చనిపోయారు. సిమ్లాలో రెండుచోట్ల పడిన కొండచరియల కారణంగా 14 మృతదేహాలను శిధిలాలనుంచి వెలికితీసారు. మరికొంతమంది ఈ శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని చెపుతున్నారు. సమ్మర్‌హిల్‌ప్రాంతంలో శివాలయం వరదల్లో చిక్కుకుని కూలిపోవడంతో శిథిలాలకింద చిక్కుకుని భక్తులు చనిపోయినట్లు ప్రభుత్వంప్రకటించింది. సావన్‌మాసం సందర్భంగా హిమాచల్‌లోని శివాలయంలో భక్తులు వేలాదిగా తరలివచ్చి పూజలునిర్వహిస్తుంటారు. శ్రావణ మాసం సందర్భంగాజరిగే ప్రార్థనలు వారిపాలిట శాపంగా మారాయి. రాష్ట్రంలోని మండిజిల్లాలోనే 19 మంది భారీ వర్షాలకు చనిపోయినట్లు ప్యూడి కమిషనర్ అరిందమ్ చౌదరి తెలిపారు. సోలన్‌జిల్లాలో 11 మంది చనిపోయారు. ఒకే కుటుంబంలో ఏడుగురుచనిపోయినట్లు తేలింది. మొత్తం 12 జిల్లాలున్న రాష్ట్రంలో తొమ్మిదిజిల్లాలు భారీ వర్షాలు వరదలకు లోనయ్యాయి. కులు, కిన్నౌర్, లాహౌల్; స్పితి జిల్లాల్లో కూడా యెల్లో హెచ్చరికలు జారీచేసారు. సిమ్లాలో భారీ వర్షాలకారణంగానే విద్యుత్‌సరఫరాకు అంతరాయం కలిగిందన్నారు. యునెస్కో వారసత్వ చిహ్నంగా నిలిచిన సిమ్లా కల్కా రైల్వేలైన్ సమ్మర్‌హిల్స్‌ఆంతంలో దెబ్బతిన్నది. 50 మీటర్ల వంతెన కూడా కొంతభాగం కొట్టుకునిపోయింది. ట్రాక్ గాలిలో వేలాడుతూ కనిపించింది. ఈనెల 18వ తేదీ వరకూ వర్షాలు భారీస్థాయిలో కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. గతజూన్ 24వ తేదీ నుంచవ ఇచ్చిన వర్షాలకుగాను 7171 కోట్లనష్టం చవిచూసిందని ముఖ్యమంత్రిప్రకటించారు.




# ట్రంప్‌పై అత్యంత తీవ్రమైన రికో ఉల్లంఘన అభియోగాలు నమోదు

**వాషింగ్టన్, ఆగస్టు 15:** 2020 ఎన్నికల సందర్భంగా జార్జియాలో ఫలితాలను తారుమారు చేయడానికి అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రయత్నించినట్లు అభియోగాలు నమోదయ్యాయి. 2024లో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న సమయంలో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిత్వ రేసులో ముందున్న ట్రంప్ పై ఈ అభియోగాలు నమోదు కావడం గమనార్హం. ఫుల్టన్ కౌంటీ గ్రాండ్ జ్యూరీ జారీ చేసిన 41 ఛార్జి డాక్యుమెంట్‌లో ట్రంప్ సహా 18 మందిపై వీటిని మోపారు. వీరిలో ట్రంప్ మాజీ లాయర్ రూడీ గులియానీ, మాజీ శ్వేతసౌధం చీఫ్ మార్క్ మెడోస్, వైట్‌హౌస్ టాయర్ జాన్ ఈస్ట్‌మన్, మాజీ జస్టిస్ డిపార్ట్‌మెంట్ జెఫ్రీ క్లార్క్ తదితరులు ఉన్నారు. దీంతో ఈ యేడాది నాలుగోసారి ట్రంప్ క్రిమినల్ అభియోగాలను ఎదుర్కొన్నట్లు అయింది. ఎన్నికల్లో జోక్యంపై ఫుల్టన్ కౌంటీ డిస్ట్రిక్ట్ అటార్నీ వాస్తవానికి 2021 ఫిబ్రవరిలో దీనిపై దర్యాప్తు ప్రారంభించారు. ట్రంప్‌కు అనుకూలంగా ఎన్నికల ఫలితాలను మార్చాలనే ఉద్దేశంతోనే సహ కుట్రదారులు దీనిలో భాగస్వాములయ్యారన్నారు. వ్యవస్థీకృత నేరగాళ్లతో వీరిని అభియోగపత్రంతో పోల్చారు. తప్పుడు వాంగ్మూలాలు, పత్రాలు సృష్టించడం, ఫోర్జరీ, తప్పుడు సమాచారంతో పత్రాలు పూర్తిచేయడం, సాక్షులను ప్రభావితం చేయడం, దొంగతనం, చట్టఉల్లంఘన వంటి నేరాలను వీరిపై మోపారు. ఈ మొత్తం ఆరోపణల్లో ది రాకెటీర్ ఇన్‌ఫ్లూయెన్స్ అండ్ కరప్ట్ ఆర్గనైజేషన్స్ యాక్ట్ ఉల్లంఘన అభియోగాలు అత్యంత తీవ్రమైనవి. ట్రంప్ బృందంపై ఈ ఆరోపణలు కూడా నమోదయ్యాయి. క్రిమినల్ సిండికేట్లను రూపుమాపేందుకు ఈ చట్టాన్ని తీసుకొచ్చారు. వేర్వేరు అంశాలను కలిపి కుట్రలను వెలికితీసే వెసులుబాటు ప్రాసిక్యూటర్‌లకు లభిస్తుంది. మరోవైపు ట్రంప్ బృందం ఈ ఆరోపణలపై స్పందించింది. ప్రాసిక్యూటర్‌ను ఆవేశపూరిత పక్షపాతిగా అభివర్ణించింది.



# బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు భారతీయ పౌరసత్వం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** పౌరసత్వం విషయంలో తరచూ విమర్శలు ఎదుర్కొనే బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్‌కు ఎట్టకేలకు భారతీయ పౌరసత్వం లభించింది. ఈ విషయాన్ని ఆయన ట్విట్టర్ వేదికగా వెల్లడించారు.'నా హృదయం..పౌరసత్వం..రెండూ హిందుస్థానీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు' అని ఆయన పేర్కొన్నారు. తనకు కెనడా పౌరసత్వం ఉందన్న విషయాన్ని అక్షయ్ గతంలో వెల్లడించిన విషయం విదితమే. 2019 ఎన్నికలకు ముందు ప్రధాని నరేంద్ర మోడీని అక్షయ్ ఇంటర్వ్యూ చేసిన సమయంలో పౌరసత్వం విషయంలో అక్షయ్‌పై తీవ్ర విమర్శలు వచ్చాయి. భారతీయులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని ఆయన అప్పట్లో కోరారు. అయితే ఓటు హక్కు లేని వ్యక్తి భారత పౌరులకు ఓటింగ్ కోసం పిలుపునివ్వడంపై విమర్శలు వెల్లువెత్తాయి. దీనిపై ఆయన అప్పట్లోనే వివరణ ఇచ్చారు. భారత్ పౌరసత్వాన్ని తిరిగి పొందాలని అనుకుంటున్నానని, పాస్‌పోర్ట్ కోసం దరఖాస్తు చేసుకున్నట్లు పలుమార్లు చెప్పారు. ఈ క్రమంలోనే ఆయనకు భారత పౌరసత్వం లభించింది. తాను కెనడా పౌరసత్వం తీసుకోవడానికి గల కారణాన్ని అక్షయ్ కుమార్ గతంలో ఓ ఇంటర్వ్యూలో వివరించారు. '1990ల్లో గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నా, వరుసగా 15 సినిమాలు పరాజయం పాలయ్యాయి. కెనడాలో ఉన్న స్నేహితుడి సలహా మేరకు అక్కడికి వెళ్లి పనిచేయాలని నిర్ణయించు కున్నా. అందుకోసమే పాస్‌పోర్ట్‌కు అప్లయ్ చేశా. కెనడా పాస్‌పోర్ట్‌వచ్చింది. అప్పటికే నటించిన రెండు సినిమాలు భారత్‌లో ఘన విజయం సాధించడంతో అక్కడికి వెళ్లాల్సిన అవసరం రాలేదన్నారు.



# దేశసమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడటంలో వైఎస్సార్సీ ముందుంటుంది

## - పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్, ఎంపి విజయసాయిరెడ్డి



**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.. ఈసందర్భంగా స్వాతంత్ర్య యోధులను స్మరించుకుని వారి చిత్రపటాలకు పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్,ఎంపి వి.విజయసాయిరెడ్డి, డాక్టర్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, పార్టీ ముఖ్యనేతలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ, ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితమే ఇవాళ మనం అనుభవిస్తున్న స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం అన్నారు. ఆ త్యాగధనులను ఎప్పటికీ మర్చి పోకూడదన్నారు. మనకు సిద్ధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతిపౌరుడిపై ఉందన్నారు.. ప్రతి రాజకీయ పార్టీపై ఉందన్నారు. దేశసమగ్రత, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని అందుకు వైకాపా ముందుంటుందని అన్నారు. దేశంలోని కొన్ని రాజకీయ పార్టీలు, అలాగే రాష్ట్రంలోని ప్రధాన విపక్షం కూడ వేర్పాటు వాదాన్ని ప్రోత్సహిస్తూ కొన్ని వేర్పాటువాద శక్తులను బల పర్చటం చాలా శోచనీ యమని విషయం అన్నారు.. అలాంటి విపక్షాల కుయుక్తులను, కుతంత్రాలను తిప్పి కొట్టాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు.. సిఎం జగన్మోహన్‌రెడ్డి దేశ సమగ్రతను, సార్వభౌమత్వాన్ని కాపాడేందుకు అహర్నిశలు కృషిచేస్తారన్నారు. వైకాపా దేశభక్తి కలిగిన పార్టీ అన్నారు. దేశం కోసం ఏదైనా చేయటానికి వైకాపా ముందుంటుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపి నందిగం సురేష్, ఎమ్మెల్సీలు లేళ్ల అప్పిరెడ్డి, పోతుల సునీత,కుంభా రవిబాబు, మాజీ మంత్రి డొక్కా మాణిక్యవరప్రసాద్, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆలయాలలో భక్తుల సందడి
# ఏడు వేలు దాటిన రాహుకేతు పూజలు

**శ్రీకాళహస్తి,ఆగస్టు 15 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని శైవక్షేత్రం శ్రీకాళహస్తి,వైష్ణవాలయం తిరుమలేశుని సన్నిధి, తిరుచానూరులోని అమ్మవారి ఆలయం,శ్రీనివాసమంగాపురం దివ్యక్షేత్రాలు భక్తులతోకిట కిట లాడాయి. ముఖ్యంగా శ్రీకాళహస్తి దివ్యక్షేత్రంలో ఇసుకేస్తే రాలనంతరద్దీ ఏర్పడింది. వరుస సెలవులు,అమావాస్య ఘడియలు రావటంతో జాతరోత్సవాన్ని తలపించింది. మంగళవారం వేకువ జాము నుంచి పూజలు జరిపించుకొనుకు భక్తులు వద్ద తిప్పలు వర్ణనాతీతం.అధికారులు అందించిన సమాచారం మేరకు రాహుకేతుదోష నివారణ పూజలు 7500 దాటాయి. ఇక మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు 47 జరగగా స్వామి అమ్మవారి అభిషేకాలు 125 జరిగాయి.శనీశ్వరాభిషేకాలు 24చండీ,రుద్రహోమాలు విశేష సంఖ్యలో జరిగాయి. ప్రత్యేక దర్శనం టిక్కెట్లు కూడా నాలుగువేలు దాటాయి. సోమవారం రాత్రికే భక్తులు శ్రీకాళహస్తి చేరారు.అయితే ఇక్కడ బస సదుపాయం కోసం వద్ద పాట్లు వర్ణనాతీతం. కొందరు లాడ్జిల మేనేజర్లు రూంలు బ్లాక్ చేసి భక్తుల నుంచి గుంజుకున్నారు. ఇక అంచనాలకు మించి భక్తులు రావటంతో ఎక్కడా తినటానికి తిండి దొరక్క పస్తులు గడిపారు. మంగళవారం ఉదయం నుంచి ఆలయంలో పూజల కోసం తిప్పలు పడ్డారు.పూజల మండపాలు చాలక పక్కన ఉన్న మండపాల్లో పూజలు జరిపించుకుని అధికారి వికె సాగర్‌బాబు నిర్ణయం తీసుకున్నారు. అధికారులు విఐపిల సేవల్లో తరిస్తుండగా మండపాలైంట్లో భక్తులు పూజల కోసం శివయ్య దర్శనం కోసం గంటల కొద్ది నిరీక్షించారు.ఆలయ చరిత్రలో రికార్డు స్థాయిలో రాహుకేతుదోష నివారణ పూజలు 7500లు జరిగాయంటే ఇక రద్దీ గురించి అంచనా వేయటమే కష్టం గా మారింది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి సామాన్య భక్తుల తాకిడి పెరుగుతుంది. దాంతో విఐపిల ఏర్పాటుకు అధికారులు సిబ్బందికి సంకట పరిస్థితి చోటు చేసుకుంది.ఇదే పరిస్థితి మంగళవారం చోటు చేసుకుంది.శనివారం నుంచి వరుస సెలవులు కావటంతో కర్నాటక,తమిళనాడు రాష్ట్రాల నుంచి జనం తరలి వచ్చారు. మూడు రోజుల నుంచి ఆలయం భక్త జనులతో కిట కిట లాడింది. మూడు రోజుల నుంచి సిబ్బంది,ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు, వారి సహచరులు ఇఓ సాగర్‌బాబు పర్యవేక్షించారు. గతానుభవవాల దృష్ట్యా మొదటి ప్రాధాన్యత నాగపడగల కొరత లేకుండా చూసుకోవటానికి కల్పించారు.తరువాత ప్రసాదాల కొరత లేకుండా పర్య వేక్షించారు. ఆయనే స్వయంగా మింట్, ప్రసాదాల తయారీ పోటులో వెళ్ళి పరిశీలించారు. ఉదయం నుంచి ఆలయంలో ఎటు చూసినా భక్త జన సందడి చోటు చేసుకుంది.అయితే అంచనాలకు మించి భక్తులు హాజరు కావటంతో పూజలకు ఆలస్యం జరిగింది.క్యూలైన్లలో గంటల తరబడి నిరీక్షించుంటకు భక్తులు ఒక్కు సొంచింది. మంగళవారం ఒక్కరోజే సుమారు 40వేల మంది భక్తుల వరకు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు సమాచారం. దర్శనం కోసం సామాన్య భక్తులను సుమారు రెండు గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు.ఓ వైపు దర్శనం కోసం మరో వైపు రాహుకేతుదోష నివారణ పూజలు జరిపించుకున్న భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది.అయితే భక్తులకు ఇబ్బంది లేకుండా ఇఒ సాగర్‌బాబు ఆదేశంతో వారి సిబ్బందిగుంపుఆలయ డిప్యూటి ఇఓ కెవి సాగర్‌బాబు, డిప్యూటి ఇఓ వెంకటసుబ్బయ్య,టెంపుల్ ఇన్స్పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం నాయుడు వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆలయ ఇఓ వికె సాగర్‌బాబు స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్పించారు. కానీ ఎక్కడా నిలువ నీడ లేదు. ఎండలైతే తల మాడు పగలాల్సిందే. ఇక వర్షకాలం అయితే తడవాల్సిందే.ఇలా భద్రత కరువై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.దేవస్థానం ఒక చోట కార్‌పార్కింగ్ వసూలు చేయగా వీధిలో అనధికారికంగా సన్నిదివీధి అంతా కార్‌పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప వారికి కనీస సదుపాయాలే కల్పించాలనే ధ్యాస లేకపోవటం శోచనీయం. ఉదయం నుంచి ఆలయానికి వచ్చిన ఇతర రాష్ట్రాల భక్తులు పడ్డ తిప్పలు వర్ణనాతీతం.ఒక దశలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు ట్రాపిక్ ఎఎస్ఐ రియాజ్ స్వర్ణముః నదిలోకి కొన్ని వాహనాలను పంపారు. ట్రాపిక్ క్రమబద్దీకరణే లక్ష్యంగా పోలీసులను సిఐ అంజూయాదవ్ దిశ దెశ నిర్దేశం చేసారు.



# లోవ కొత్తూరులో విషాదం
# - నాటు తుపాకీ పేలి చిన్నారి మృతి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, తుని, ఆగస్టు 15, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర్య దినోత్సవ వేళ తుని మండలంలో లోవ కొత్తూరు గ్రామంలో మంగళవారం విషాద సంఘటన చోటుచేసుకుంది. నాటు తుపాకీ పేలి చిన్నారి మృతి చెందిన సంఘటనలో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెలమ కొత్తూరు గ్రామానికి చెందిన సిద్ధాంతపు దుర్గాప్రసాద్ అనే యువకుడు ఊర పందిని నాటు తుపాకీతో షూట్ చేస్తున్న సమయంలో అది కాస్త మిస్ ఫైర్ అయ్యి అదే గ్రామానికి చెందిన పలివెల ధన్యశ్రీ (4) అనే చిన్నారి ఛాతిలోకి తుపాకీ గుండు దూసుకెళ్ళడంతో చిన్నారి సంఘటనా స్థలంలోనే కూప్పకూలి పోయిందన్నారు. స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటీన తుని పట్టణంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లగా అప్పటికే ఆ చిన్నారి మృత్యువాత పడినట్లు వైద్యులు ధృవీకరించారన్నారు. ఈ సంఘటనపై తుని రూరల్ సిఐ సన్యాసిరావు, ఆధ్వర్యంలో ఎస్సై విజయబాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు.

# అందరూ దేశాభివృద్ధిలో భాగం కావాలి : మంత్రి విశ్వరూప్
## ఏలూరులో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

**ప్రభాతవార్త- ఏలూరు** దేశ స్వాతంత్ర్యం కోసం సర్వస్వం త్యాగం చేసిన ఆనాటి స్వాతంత్ర్య సమరయోధుల కలలను సాకారం చేసేందుకు మనమంతా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాష్ట్ర రవాణా శాఖ మరియు జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు పినిపే విశ్వరూప్ పిలుపునిచ్చారు.ఏలూరు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో మంగళవారం 77 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వేడుకల్లో జిల్లా ఇంచార్జి మంత్రి పినిపే విశ్వరూప్ ముఖ్య అతిధిగా పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.ఈ సందర్భంగా మంత్రి ప్రసంగిస్తూ నవరత్నాల కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అర్హులైన నూరుశాతం లబ్ధిదారులకు అందిస్తున్నారు.ప్రభుత్వం మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చడంతో పాటు,మేనిఫెస్టోలో చెప్పని అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ నిరుపేదల జీవన ప్రమాణ స్ధాయిని పెంచే విధంగా సంక్షేమ పాలనను ప్రజలకు అందిస్తున్నాంమన్నారు.గ్రామ వార్డు సచివాలయ వ్యవస్ధ ద్వారా పాలనలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చామన్నారు.విద్య,వైద్య రంగంలో అనేక నసంంస్కరణలు తీసుకొచ్చామన్నారు.ఎసీ స,ఎస్టీ,బీసీ మైనారిటీలకు సామాజిక న్యాయం కలి స్చామని సంక్షేమ పధాకాలను మహిళల పేరుమీద మంజూరు చేశామన్నారు.సంక్షమ ఫలాలు నూరుశాతం అర్హులకు అందిచాలన్న లక్ష్యంతో చిన్న కారణాలతో సంక్షేమ పధకాలు అభించని వారిని గుర్తించి జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా 3 లక్షల 90 వేల ధృవ పత్రాలు అందించి సంక్షేమ పధకాలు అందించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు.గ్రామ,వార్డు సచివాలయాలు ద్వారా 16.65 లక్షల పౌర సేవలు ప్రజలకు అందించామన్నారు.ప్రజా సమస్యలకు మరింత నాణ్యమైన పరిష్కారాన్ని అందించేందుకు గాను జగనన్న చెబుదాం కార్యక్రమం ద్వారా 33 వేల 566 ఫిర్యాదులు ఉండగా 96 శాతం పరిష్కరించామన్నారు.నవరత్నాల కార్యక్రమం ద్వారా పేదలందరికి ఇళ్ల పధకంలో లక్షా 15 వేల 488 మంది లబ్దిదారులకు ఇళ్ల స్ధలాలు అందించామని,ఇళ్ల స్ధలాలు కోసం 524 కోట్ల రూపాయలతో 1221 ఎకరాల భూమిని కొనుగోలు చేశామన్నారు.వీరిలో 98 వేల 874 మంది లబ్ధిదారులకు ఇళ్ళు మంజూరు చేయగా 23 వేల 181 గృహాలు పూర్తి అయ్యాయని,మిగిలిన గృహాలు నిర్మాణ దశలో ఉన్నాయన్నారు.ఈ పధకం కింద ఇంతవరుకు 633 కోట్ల రూపాయలు ఖర్చు చేశామన్నారు.వై ఎస్ ఆర్ పధకం కింద జిల్లాలో 2 లక్షల 66 వేల 295 మందికి ప్రతీ నెల 63 కోట్ల 85 లక్షల రూపాయలు సామజిక పెన ్షన్లుగా చెల్లించామన్నారు.మహిళల అబివృద్ధికి 32 వేల ద్వాక్రా సంఘాలకు 1952 కోట్ల రూపాయలు రుణాలుగా అందించామన్నారు.వైఎస్ ఆర్ ఆసరా పధకం కింద 35 వేల 748 పప్వయం సహాయక సంఘాలకు 1641 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు.జగనన్న విద్యా దీవెన 39 వేల 125 మందికి 339 కోట్లు,జగనన్న వసతి దీవెన 37 వేల 750 మంది విద్యార్ధుల తల్లుల ఖాతాలకు 143 కోట్ల రూపాయలు జమ చేశారు.జగనన్న అమ్మబడి కింద జిల్లాలో లక్షా 73 వేల విద్యార్ధుల తల్లుల ఖాతాలో 259 కోట్ల రూపాయలు,జగనన్న విద్యా కానుక కింద 56 వేల విద్యార్ధులకు 39 కోట్లు రూపాయల విలువైన విద్యా సామాగ్రి అందించామన్నారు.మనబడి నాడు-నేడు 1531 పాఠశాలల్లో 429 కోట్ల రూపాయలతో మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు.



చిన్న తరహా పరిశ్రామిక వేతలకు 34 కోట్ల రూపాయలు ప్రోతా స్హకాలకు అందించామన్నారు.ఎసీ,ఎస్టీ లకు 244 క్లైములు 19 కోట్ల రూపాయలు ప్రోతా స్హకాలుగా అందించామన్నారు.గ్రామీన వైద్య సేవలకు 434 ప్రభుత్వ ఆసుపత్రులలో నాడు-నేడు 13 కోట్లు రూపాయలతో 54 ప్రధమిక ఆరోగ్య కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు.పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు 1523 కోట్ల రూపాయలతో 32 కాలనీలు నిర్మిస్తున్నాంమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్,జిల్లా జడ్జి సి పురుషోత్తమ కుమార్,జిల్లా ఎస్పీ డి మేరీ ప్రశాంతి,జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి,సబ్ కలెక్టర్ ఆదర్ద్ రాజేంద్రన్,ట్రైనీ కలెక్టర్ శ్రీపూజ ఉన్నారు.

# ఇంద్రకీలాద్రిపై 77వ స్వాతంత్ర్య వేడుకలు
## ఆలయ ఇఓకు సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ప్రదానం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము ఘాట్‌రోడ్డులోని ఓంకారం టర్నింగ్‌లో ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ, ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబు అధ్యక్షతన దుర్గమ్మకు, భారతమాత, జాతిపిత మహాత్మాగాంధీ చిత్ర పటాలను పుష్పాలంకృతము చేసి ఫలములు సమర్పించి వేదపండితులు ఆశీర్వచన మంత్ర పఠనాలలో అమ్మవార్లను స్తుతించగా, ఎస్‌పిఎఫ్ సిబ్బంది, హోంగార్డ్స్ మరియు దేవస్థాన రక్షణ సిబ్బంది సమక్షములో ఆలయ ఈవో జాతీయ త్రివర్ణ పతాకమును ఆవిష్కరించి, జాతీయ గీతమును ఆలపించారు. స్వాతంత్ర్య దినోత్సవ విశిష్టత, ఉద్యమ నాయకుల గొప్పదనం గురించి చైర్మన్ కర్నాటి రాంబాబు,ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ ప్రసంగించారు. అనంతరం భక్తులకు, చిన్నారులకు ఆలయ సిబ్బందికి ఎస్‌పిఎఫ్‌కు లడ్డు ప్రసాదం,చాక్లెట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో ఆలయట్రస్ట్ బోర్డు సభ్యులు, వైదిక సిబ్బంది, వేదపండితులు, ఆలయ కార్యనిర్వాహక ఇంజనీర్లు మరియు సిబ్బంది, అసిస్టెంట్ ఈవోలు, పోలీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, తదితర దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు. ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానము ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ'కు 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధికారులకు రాష్ట్ర ప్రభుత్వం సన్మానించే క్రమంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఆలయ ఈవో'ను రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ అధికారిణిగా గుర్తించి పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో జిల్లా



కలెక్టర్ ఎస్ ఢిల్లీరావు చేతుల మీదుగా సర్టిఫికెట్ ఆఫ్ మెరిట్ ప్రశంసా పత్రమును అందచేశారు. గత 2 సంవత్సరాల నుండి ఉత్తమ అధికారిణిగా దర్భముళ్ల భ్రమరాంబ గుర్తింపు పొందడం 3వ సారి కావడం విశేషం. ఆ క్రమంలో ఆలయాధికారులు మరియు సిబ్బంది వారిని అభినందించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేశారు. ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానములో నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు తాడేపల్లికి చెందిన గుడివాక జయదేవ్ సూర్య, జయసూర్య ఆర్యన్'లు రూ.1,00,116/-లు విరాళమును ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి శేషవస్త్రం ప్రసాదము అందచేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యులు కట్టా సత్తయ్య, చింతా సింహాచలం పాల్గొన్నారు.

# ప్రభుత్వాలు పెత్తనం చెలాయించే ధోరణి మానుకోవాలి
## టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా జాతీయ కార్యాలయంలో మంగళవారం స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ అశోక్‌బాబు, జాతీయజెండా వందం గావించారు.. ఈసందర్భంగా వర్ల రామయ్య మాట్లాడారు. తమఅధినేత కొన్ని కారణాల వల్ల రాలేకపోయి ఆ అవకాశాన్ని తనకిచ్చినందుకు కృతజ్ఞుతలు అని అన్నారు. దాదాపు 200 సంవత్సరాలపాటు బ్రిటీష్ ముష్కరులు దేశాన్ని పాలించారని, వారందరూ భారతీయులను బానిసలుగా చూశారన్నారు. స్వాతంత్ర్యం కావాలని ఎందరో మహానుభావులు ప్రతిఘటించారని, భారతదేశాన్ని వదిలివెళ్లే ప్రసక్తే లేదని పదేపదే బ్రిటీషు ముష్కరులు చెప్పారన్నారు. గాంధీ అహింసా సిద్ధాంతంతో ఒక చిన్నబొట్టు రక్తం కూడ కింద రాలకుండా బ్రిటీషు ముష్కరులను తరిమికొట్టారన్నారు. ఆనాడు దేశమంతా ఒక్కమాటమీద నడిచిందని, ఒక్క బాటలో నడిచిందన్నారు. నేడు దేశం ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటోందని, దళిత వర్గాలకు స్వతంత్ర్యం లభించలేదని అన్పిస్తోందన్నారు.. ప్రభుత్వ విధానాలు మారాలని, ప్రభుత్వాలు పెత్తనం చెలాయించే విధానం మారాలన్నారు.. ప్రజాస్వామ్యప్రభుత్వం కావాలన్నారు. ప్రజల ఇష్టానుసారంగా నడిచే ప్రభుత్వం కావాలన్నారు. కొన్ని కులాలు, మతాలు, జాతులను ఇబ్బందులును పెట్టాల్సిన అవసరం లేదన్నారు. అన్నిపార్టీలు ప్రజాస్వామ్యానికి మద్దతు పలకాలన్నారు. తెదేపా అధినేత చంద్రబాబు విశాఖలో విజన్ డాక్యుమెంట్‌ని రిలీజ్ చేయబోతున్నారని, ఆయన ఆలోచనలకు అనుగుణంగా మనందరం నడుచుకోవాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు స్వామిదాసు, స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నాదెండ్ల బ్రహ్మం చౌదరి, లక్ష్మీపతినాయుడు, తెదేపా మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రబాబు, ఆహ్వానకమిటీ కన్వీనర్ హాజి షేక్ హసన్ బాష, తెదేపా న్యాయవిభాగం పారం కిశోర్, కృష్ణ, రేవతి, నీరు-చెట్లు విభాగాధిపతి పీరయ్య, ఎస్సీ సెల్ అఃల్ హెడ్‌ఆర్‌డిపి మెంబర్ ఎస్‌పి సాహెబ్, పార్టీ నేతలు పులి చిన్నా, హుస్సేన్, చిన్న బాజీ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



# పాలారు నదిలో నీట మునిగి ఇద్దరు యువకులు మృతి
## - మృతులు తమిళనాడు పేర్నంబట్ వాసులు

**కుప్పం, ఆగస్టు 15 ప్రభాతవార్త** కుప్పం మండలం పెద్దవంక శ్రీ కనకనాశమ్మ ఆలయం వద్దగల పాలారు చెక్‌డ్యామ్ వద్ద నీట మునిగి ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మంగళవారం చోటు చేసుకుంది. ఈసంఘటనకు సంబంధించి పోలీసుల కథనం మేరకు వివరాలిలా.. తమిళనాడు రాష్ట్రం పేర్నంబట్ తాలూకా మశిక ం గ్రామానికి చెందిన జనార్థన్‌కుమారుడు జీవా (27), ఎరుకంబట్టుకు చెందిన మనోహరన్ (18)లు తమ కుటుంబ సభ్యులతో మంగళవారం పెద్దవంక కనకనాశమ్మ ఆలయం వద్దకు చేరుకున్నారు. ఈ నేపథ్యంలో సమీపంలోని పాలారు నదిలో జీవా, మనోహరన్‌లు ఈతకు దిగారన్నారు. ఈ నేపథ్యంలో ప్రమాదవశాత్తు ఇద్దరూ నీట మునిగి చనిపోయారు. స్థానికులు గుర్తించి మృతదేహాలను వెలికి తీశారు. ఇద్దరు యువకులు మృత్యువాత పడడంతో ఆ కుటుంబాలు విషాదంలో నిండిపోయాయి. మృతదేహాలను పంచనామా నిమిత్తం తమిళనాడులలోని వాణియంబాడికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# గర్భిణులు, పాలిచ్చే తల్లుల కోసం కొత్త పథకం
# ' మాతృత్వ వందన యోజన'

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగాప్రధానిమోడీ గర్భిణీలు, పాలిచ్చే తల్లులకోసం కొత్తపథకాన్ని ప్రకటించారు. ప్రధాన మంత్రి మాతృత్వ వందన యోజన పథకం కింద గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు ఐదువేల రూపాయలు ఆర్థికసాయం వారికి అందుతుంది. ఈ మొత్తం నేరుగా వారి బ్యాంకు ఖాతాలు, లేదా పోస్టాఫీసు ఖాతాలకు జమచేస్తారు. గర్భిణీలు, పాలిచ్చే తల్లుల మొదటి బిడ్డ ఆరోగ్య సంరక్షణకు ఈ నిధులను ఉపయోగించుకునేందుకు వీలవుతుందని ప్రధానిమోడీ తెలిపారు. ఈపథకాన్ని అంగన్‌వాడీ సేవల పథకం పరిధిలోనే అమలుచేస్తారు. కేంద్ర మహిళా శిశుసంక్షేమశాఖ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. రాష్ట్రాల్లోకూడా స్త్రీశిశుసంక్షేమశాఖలు ఈ పథకానికి నోడల్‌ఏజెన్సీలుగా ఉంటాయి. మరికొన్ని చోట్ల రాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లోని ఆరోగ్య కుటుంబసంక్షేమశాఖలపరిదిలో అమలవుతుందని మోడీ తెలిపారు. కేంద్రీకృత వెబ్ ఆధారిత ఎంఎఐఎస్ సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌సాయంతోనే ఈపథకం అమలుకువస్తుంది. అంగన్‌వాడీ సెంటర్‌లోని ఆశా, ఎఎన్‌ఎం కార్యకర్తలు ఈపథకం అమలుపై శిక్షణ పొందుతారని, సత్వరమే ఈ పథకం అమలుకు తెస్తున్నట్లు మోడీ ప్రకటించారు. ఈపథకం కింద దేశం మొత్తమీద 13 వేల కోట్లు కేటాయించినట్లు ఆయన ప్రకటించారు. అదేవిధంగా దేశంలో మారుమూల గ్రామాలకు సైతం సంక్షేమ పథకాలు అమలుచేస్తామని, దేశంలోని మారుమూలప్రాంతాల్లోని రెండుకోట్లమంది స్వయం సహాయక బృందాల మహిళలకు ఆర్థిక స్వయంసమృద్ధిని తెచ్చేందుకు కొత్తకార్యాచరణ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కేవలం పట్టణప్రాంతాలేకాకుండా మారుమూల గిరిజన ప్రాంతాలు ఇతర ఆవాసాలకు సైతం ఈపథకం అమలుచేస్తామని ఆయన ప్రకటించారు.

# సంప్రదాయ వృత్తులకు ఇతోధిక ప్రోత్సాహం - రూ.15వేల కోట్లతో విశ్వకర్మ యోజన

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** దేశంలో విశ్వకర్మల సర్వతోముఖాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారి సంక్షేమం కోసం సాంప్రదాయ వృత్తుల్లో మరింత నైపుణ్యం తెచ్చేందుకువీలుగా విశ్వకర్మ యోజన పథకం అమలుకు తెస్తున్నట్లు ప్రధానిమోడీప్రకటించారు. రూ.15వేల కోట్లను ఈపథకం కోసం కేటాయించామని చెప్పారు. క్షురకులు, సాంప్రదాయ స్వర్ణకారులు, రజకులు ఇతర చేతివృత్తుల కుటుంబాల్లో ఆర్థిక స్వయం సమృద్ధిని కల్పించడమే ఈపథకం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పట్టణప్రాంత నిరుపేదలను ఆర్థిక అసమానతలనుంచి విముక్తుల్ని చేయడమే తమ పథకం ప్రధాన లక్ష్యమన్నారు. స్థానిక ఉత్పత్తులను మెరుగుపరచడంలో చిన్నస్థాయి చేతివృత్తుల కార్మికులే కీలకమని వారిలో సాధికారత తెచ్చేందుకే పిఎం విశ్వకర్మ యోజన ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. గ్రామాలు,పట్టణాల్లో నిపుణులైన చేతివృత్తులవారికి ఆర్థిక సాధికారత చేకూర్చడమే లక్ష్యంగా అమలు అవుతుందన్నారు. వీరికి సులభతర రుణపరపతి, వృత్తినైపుణ్యం, సాంకేతిక మద్దతు, డిజిటల్ సాధికారత, బ్రాండ్‌ప్రమోషన్; మార్కెటింగ్, ముడిసరుకులు అందుబాటులో ఉంచడం వంటివి వారికి చేరువచేస్తే వారినుంచి మెరికల్లాంటి కళాకారులు ఉద్భవిస్తారన్నారు. అంతేకాకుండా ప్రాచీనకాలం నుంచి వస్తున్న సాంప్రదాయ వృత్తులను ప్రోత్సహించి నట్లవుతుందని మోడీ పేర్కొన్నారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్‌తోపాటు పరిశ్రమలకు సహకారం అందిస్తాం
## నారా లోకేష్



**మంగళగిరి, ఆగస్టు 15, ప్రభాతవార్త :** పసుపు రైతులకు నాణ్యమైన విద్యుత్‌పాటు పరిశ్రమలకు సహకారం అందిస్తామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ దుగ్గిరాల పసుపు రైతులకు యువగళం పాద యాత్ర సందర్భంగా హామీ ఇచ్చారు. మంగళ వారం మంగళగిరి నియో జకవర్గంలో నారా లోకేష్ చేపట్టిన యువగళం 185వ రోజు పాదయాత్రలో భాగంగా నిడమర్రు సెంటర్‌లో దుగ్గి రాలకు చెందిన పసుపు రైతులు నారా లోకేష్‌ను కలసి వినతిపత్రం అందించారు.గతంలో దేశవాళీ టేకూరిపేట రకం విత్తన పంటకు ప్రపంచవ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండి,రైతులు,వ్యాపారులకు లాభదాయకంగా ఉండేదని, కాలక్రమంలో ఆ రకం పంట అంతరించి, పసుపుపంట విస్తీర్ణం కూడా తగ్గిపోయిందని లోకేష్ దృష్టికి తీసుకొని వచ్చారు.సేలం రకం పసుపు విత్తనాలు తమకు అందుబాటులోనికి తెచ్చినట్లయితే ఇతర రాష్ట్రాల మాదిరిగా మాకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని తెలిపారు.గతంలో హార్టికల్చర్ శాఖ తరపున హెక్టారుకు రూ.12500లు సబ్సిడీ అందించేవారని,2020లో తర్వాత ఎటువంటి రాయితీలు రావడం లేదని అన్నారు.ఆర్బీకేల్లో వైసీపీకి అనుకూలంగా ఉన్నవారి పంటలు మాత్రమే నమోదు చేస్తున్నారని రైతులు ఆరోపించారు.ఓపెన్ ఆప్షన్ లేకపోవడంతో దళారుల ప్రమేయంతో పసుపు రైతులు ఇబ్బందులు పడుతున్నారని లోకేష్ ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. తమ సమస్యలను పరిష్కరించాలని నారా లోకేష్‌ని కోరార. నారా లోకేష్ స్పందిస్తూ... వ్యవసాయంపై అవగాహన లేని ముఖ్యమంత్రి కారణంగా రాష్ట్రంలో రైతాంగం నానా అగచాట్లు పడుతున్నారని అన్నారు.రైతులకు అవసరమైన విత్తనాలను కూడా సరఫరా చేయకపోవడం ఈ ప్రభుత్వ దివాలాకోరు తనానికి అద్దం పడుతోందని ప్రభుత ్వంపై ధ్వజమెత్తారు.టిడిపి అధికారంలోనికి వచ్చాక పసుపు పంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తామన్నారు.రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోనికి తెస్తామని హామీ ఇచ్చారు.నాణ్యమైన విద్యుత్ తోపాటు పసుపు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటుచేసి రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా చర్యలు తీసుకుంటామని నారా లోకేష్ దుగ్గిరాల పసుపు రైతులకు హామీ ఇచ్చారు.

# అంకితభావంతో కూడిన దేశభక్తే స్వాతంత్ర్యం
## - డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ

**జగ్గయ్యపేట, ఆగస్టు 15, ప్రభాతవార్త :** దేశభక్తే నిజమైన స్వాతంత్ర్యమని ప్రముఖ తాత్వికులు, డాక్టర్ అబ్దుల్‌కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ అన్నారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు శ్రీగురుధామ్‌లో మంగళ వారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, ప్రముఖ తాత్వికులు గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురు దంపతులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీశివా నందగురు ఎడ్యుకేషనల్, కల్చరల్ ట్రస్టు ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో వెంకటరమణ మాట్లాడుతూ అనేక సమస్యలను నేడు ప్రజలు ఎదుర్కొ నటానికి కారణం ఏమిటనేది అధ్య యనం చెయ్యాలన్నారు. స్వచ్ఛమైన మనసుతో కదలటమే స్వాతంత్ర్యమని, కలుషిత మనసుతో ప్రవర్తించటం స్వాతంత్ర్యం కాదన్నారు. నేడు ఎదుర్కొంటున్న సమస్యలకు కారణం దేశభక్తి లేకపోవటమేనన్నారు. భార్యా భర్తలు విడిపోవటం, తలిదండ్రులు వృద్ధాశ్రమాల్లో ఉండటం, కల్తీ, అవినీతి, అక్రమాలు, పేదరికం పెరిగిపోవటం, స్వచ్ఛత లోపించటం ఇలాంటి సమస్యలన్నీ దేశభక్తి లోపించటంలో భాగమే నన్నారు. కుటుంబం, సమాజం, దేశం పట్ల బాధ్యత లేకుంటే అది ఏవిధంగా స్వాతంత్ర్యం అవుతుందన్నారు. భారతీయతను శిరోధార్యం చేసుకోవాలని, దైవభక్తి లేకపోయినా నష్టం లేదుగాని దేశభక్తి లోపించటం, నీతి-నియమం లేకుండా జీవించటం స్వేచ్ఛ కాదన్నారు. హక్కును వాడుకోవటం స్వేచ్ఛకాదని, పూర్ణ ఆనందాన్ని-సత్యాన్ని తెలుసుకోగలగటమే దేశభక్తి అవుతుందన్నారు. కాగా కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పలు ప్రాంతాల నుండి తరలివచ్చిన భక్తులు పాల్గొన్నారు.



**బలుసుపాడు శ్రీగురుధామ్‌లో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతులు**

# పంద్రాగస్టుకు ఎర్రకోటకు వెళ్లని ఖర్గే

## మాజీ ప్రధానుల కృషిని వివరించిన ఎఐసిసి నేత



**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** ఎర్రకోటవద్ద నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ప్రముఖులకోసం ప్రతిపక్ష నేతలకోసం వేసిన కుర్చీల్లో మల్లిఖార్జున్‌ఖర్గేకు కేటాయించినస్థానం ఖాళీగా కనిపించింది. మూడోనెంబరు సీటును కేటాయించినా కూడా ఖర్గే ఈ వేడుకలకు హాజరుకాలేదు. తనకు కొంత నలతగా ఉందని అందువల్లనే రాలేదని చెప్పుకొచ్చారు. అంతేకాకుండా రికార్డుచేసిన విడియో సందేశం విడుదలచేసారు. గతంలో ప్రధానమంత్రులుగాపనిచేసినవారు చేసిన కృషిని ప్రస్తుత ప్రభుత్వం ప్రతిపక్షాలను పట్ల వ్యవహరిస్తున్న తీరుపై ఆయన ఆక్షేపణ వ్యక్తంచేసారు. ఖాళీగా ఉన్న కుర్చీల్లో ఖర్గేకు కేటాయించిన స్థానం కూడా కనిపించి చర్చకు దారితీసింది. అయితే ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖర్గే మొట్టమొదటిసారి అధ్యక్షహోదాలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తన ప్రసంగంలో ఖర్గే మాట్లాడుతూ తనకు కంటిసమస్య కారణంగా ఎర్రకోటకువెళ్లలేకపోయానని అంతేకాకుండా తన ఇంటివద్ద కాంగ్రెస్ కార్యాలయాల్లో పతాకావిష్కరణచేయాల్సి ఉందన్నారు. దీనికితోడు ప్రధానమంత్రికి ఏర్పాటుచేసిన సెక్యూరిటీ కూడా ఇబ్బందులు ఉంటాయని, హోంమంత్రి, రక్షణమంత్రి, స్పీకర్‌లు వెళ్లేంతవరకూ ఎవ్వరినీ వదలరని అందువల్ల తానున హాజరుకాలేకపోయానన్నారు. తన విడియోసందేశంలో ఖర్గే స్వాతంత్ర్య సమరయోధులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్‌నెహ్రూ, సర్దార్ వల్లభ్‌భాయ్‌పటేల్, నేతాజీ సుభాష్‌చంద్రబోస్, మౌలానా ఆజాద్, రాజేంద్రప్రసాద్, సరోజిని నాయుడు, బిఆర్ అంబేద్కర్‌లకు నివాళులర్పించారు. భారత మొదటిప్రధాని నెహ్రూచేసిన కృషినికొనియాడిన ఖర్గే ఇతర ప్రధానలు ఇందిరాగాంధీ, లాల్‌బహదూర్‌శాస్త్రి, రాజీవ్‌గాంధీ, పి వి నరసింహారావు, మన్మోహాన్ సింగ్‌లు జాతినిర్మాణంలో చేసిన కృషిని ప్రస్తావించారు. అంతేకాకుండా బిజెపి ప్రధాన మంత్రి అటల్‌బిహారీ వాజ్‌పేయిని కూడా గుర్తుచేసారు. అయితే నేడు కొందరు భారత్ గడచినకొన్నేళ్లనుంచే అభివృద్ధిచెందుతోందని చెపుతున్నారని పరోక్షంగా ప్రధానిమోడీని విమర్శించారు. వాజ్‌పేయితోపాటుప్రతి ఒక్క ప్రధానమంత్రి కూడా అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. నేటిప్రజాస్వామ్యంలో రాజ్యాంగం, స్వయంప్రతిపత్తి సంస్థలకు ముప్పు వాటిల్లిందని, ప్రతిపక్ష వాణిని నొక్కిపెట్టేంకు కొత్తదారులు వెతికారని, సిబిఐ, ఇడి, ఐటి దాడులేకాకుండా ఎన్నికల సంఘం కూడా నిర్వీర్యం అవుతున్నదని అన్నారు. ప్రతిపక్ష ఎంపిలను అణిచివేస్తూ వారిని సస్పెండ్‌చేస్తున్నారని, మైకులు మూగబోతున్నాయని, ప్రసంగాలు రికార్డులనుంచి తొలగిస్తున్నారన్నారు.

ఐఐఎంలు, ఎయిమ్స్, స్పేస్ ఆటమిక్ రీసెర్చి వంటి వాటిప్రగతిని ప్రస్తుత ప్రభుత్వం విస్మరిస్తోందని అన్నారు. లాల్‌బహదూర్‌శాస్త్రి, ఇందిరాగాంధీ విధానాలే భారత్‌ను ఆత్మనిర్భర్‌భారత్‌గా చేసాయని ఇపుడున్న ప్రభుత్వాలు పేర్లు మార్చి వాటినే మళ్లీ తెస్తున్నాయని దుయ్యబట్టారు. ముందు అచ్చేదిన్ అన్నారని, ఇపుడు కొత్తభారత్ అన్నారని, ఇపుడు అమృత్‌కాల్ అని చెపుతున్నారని, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు పేర్లు మారుస్తున్నారని ఖర్గే అన్నారు.

# టిడిపి అధికారంలోకి రాగానే పంచాయతీలకు పూర్వవైభవం

## -పసుపు రైతులకు హార్టికల్చర్ సబ్సిడీల పునరుద్ధరణ

## 'యువగళం' పాదయాత్రలో నారా లోకేష్

**అమరావతి, ఆగస్టు 15, ప్రభాతవార్త ప్రతినిధి:** హక్కుల కోసం పోరాడే సర్పంచ్‌లకు తమ పూర్తి మద్ధతు ఉంటుందని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారాలోకేష్ అన్నారు.. పంచాయతీలకు తిరిగి పూర్వవైభవం తీసుకొస్తామని ఆయన హామీ నిచ్చారు. యువగళం పేరుతో లోకేష్ చేపట్టిన పాద్రయాత్ర మంగళవారం185వ రోజుకు చేరుకుంది. మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంలో ఆయన పర్యటిస్తున్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా చేతపట్టి ఫ్రీడమ్ వాక్‌లో పాల్గొన్నారు. నిడమర్రులో ఉమ్మడి గుంటూరుజిల్లా సర్పంచ్‌లు లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ప్రభుత్వం కొల్లగొట్టిన 14,15 ఆర్థిక సంఘం నిధులు తిరిగి ఇప్పించేలా చొరవ తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. పంచాయతీ రాజ్‌శాఖ మంత్రిగా లోకేష్ తీసుకొచ్చిన ఎన్నో సంస్కరణలను వైకాపా ప్రభుత్వం నిర్వీర్యంచేసిందని పలువురు సర్పంచ్‌లు మండిపడ్డారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీలను ఏవిధంగా అభివృద్ధి చేస్తుందో ఎన్నికల మేనిఫెస్టోలో రూపొందించాలని సర్పంచ్‌లు విజ్ఞప్తిచేశారు. అదేవిధంగా సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జడ్పీటిసిల కుటుంబ సభ్యులకు ఏడాదిలో ఒక రోజు తిరుమల స్వామివారి బ్రేక్ దర్శనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్‌లు విజ్ఞప్తి చేశారు.లోకేష్‌ను కలిసిన దుగ్గిరాల పసుపు రైతులు మంగళగిరి నియోజకవర్గం నిడమర్రు సెంటర్‌లో దుగ్గిరాలకు చెందిన పసుపు రైతుల నారా లోకేష్‌ను కలిసి వినతిపత్రం అందించారు.. గతంలో దేశవాళీ టేకూరిపేట రకం విత్తనం పంటకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉండి రైతులు, వ్యాపారులకు లాభదాయకంగా ఉండేదన్నారు. కాలక్రమంలో ఆ రకం పంట అంతరించి పసుపు పంట విస్తీర్ణం కూడ తగ్గిపోయిందన్నారు. నేలరకం పసుపు విత్తనాలు మాకు అందుబాటులోకి తెచ్చినట్లయితే ఇత రాష్ట్రాల మాదిరిగా మాకు గిట్టుబాటు ధరలు లభించే అవకాశం ఉందని రైతులు పేర్కొనాన్రు. గతంలో హార్టికల్చర్ శాఖ తరపున హెక్టారుకు రూ.12,500 సబ్సిడీ అందించేవారని, 2020లో తర్వాత ఎలాంటి రాయితీలు రావటం లేదని అన్నారు. ఆర్బీకేల్లో వైకాపాకు



అనుకూలంగా ఉన్నవారి పంటలు మాత్రమే నమోదు చేస్తున్నారని అన్నారు. ఈ-నామ్ టెండర్ విధానం వల్ల రైతులు అవగాహన లేక పసుపును మార్కెట్‌యార్డుకు తీసుకురావటం లేదన్నారు. ఓపెన్ ఆక్షన్ లేకపోవటంతో దళారుల ప్రమేయంతో పసుపు రైతులు ఇబ్బందులు పడుతున్నారని, మీరు అధికారంలోకి వచ్చాక మా సమస్యలు పరిష్కరించాలని రైతులు వేడుకున్నారు. ఈసందర్భంగా లోకేష్ స్పందిస్తూ.. వ్యవసాయంపై అవగాహన లేని సిఎం కారణంగా రాష్ట్రంలో రైతాంగం నానా అగచాట్లు పడుతోందన్నారు.. రైతులకు అవసరమైన విత్తనాలను కూడ సరఫరా చేయకపోవటం ఈ ప్రభుత్వ దివాళాకోరు తనానికి అద్ధం పడుతోందన్నారు. తెదేపా అధకారంలోకి రాగానే పసుపు పంటకు హార్టికల్చర్ సబ్సిడీలను అందిస్తామన్నారు. రైతులు కోరుకుంటున్న విధంగా సేలం రకం విత్తనాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నాణ్యమైన విద్యుత్‌తోపాటు పసుపు పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తామని చెప్పారు. మెరుగైన మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధరలు లభించే లా చర్యలు తీసుకుంటామన్నారు.

# త్యాగధనుల ఆశయ సాధనకై పునరంకితం కావాలి

## రైల్వేలో జరిగిన స్వాతంత్ర్య వేడుకలలో డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 15 ప్రభాతవార్త** దేశ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం అలుపెరగని పోరాటం చేసిన త్యాగధనులు, మహనీయులు ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని డిఆర్‌ఎం మనీష్ అగర్వాల్ అన్నారు. స్థానిక రైల్వే క్రీడా మైదానంలో మంగళవారం జరిగిన 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గుంతకల్లు రైల్వే డివిజనల్ ప్రధాన కేంద్రంలో ఆనందోత్సాహాలతో మధ్య ఆడంబరంగా జరిగాయి. నిర్ణీత కార్యాక్రమం ప్రకారం డిఆర్‌ఎం మనీష్ ఆగర్వాల్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి ఆర్‌పిఎఫ్, రైల్వే పాఠశాల విద్యార్థులు, భారత స్కౌట్ , గైడ్స్‌లు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ రైల్వేసిబ్బందికి పంపిన సందేశాన్ని, డివిజన్‌సాధిస్తున్న ప్రగతి ఫలాలను వివరించారు. సమావేశంలో అదనపు డిఆర్‌ఎంలు సూర్యనారాయణ సుధాకర్, సిఎంఎస్ డాక్టర్, ప్రభావతి గజలక్ష్మి, రైల్వేఉన్నతాధికారులు జయశంకర్ చౌహాన్, కుందా ప్రదీప్‌బాబు, మురళీకృష్ణ, మనోజ్, శ్రావణ్‌కుమార్, అక్కిరెడ్డి, మంగా చార్యులు, గంగరాజు, సుదర్శన్‌రెడ్డి, వీరయ్య, రైల్వేపాఠశాల ప్రిన్సిపాల్ బి.మధుసూధన్‌రావు, రైల్వేసిబ్బంది, రైల్వే కుటుంబాలు, తదితరులు పాల్గొన్నారు. డివిజనల్‌ప్రధాన కేంద్రంలోని రైల్వే ఎస్పీ కార్యాలయంలో జరిగిన కార్యాలయంలో రైల్వే ఎ స్పీ చౌడేశ్వరి పతాకావిష్కరణ గావించి ప్రతిభా సామర్థ్యాలను కనబర్చిన సిబ్బందికి ప్రశంసాపత్రాలను సమర్పించారు. అలాగే డిఆర్‌ఎంకార్యాలయం, రైల్వే ఆసుపత్రి, డీజిల్ షెడ్, రైల్వేక ఓర్కు, రైల్వే స్టేషన్, రైల్వే కార్యాలయాలు తోపాటు రైల్వేకార్మిక సంఘాల కార్యాలయాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

# రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ రంగాలపై ఆకట్టుకున్న అలంకృత శకటాలు

## - విద్యా, వైద్యం, గ్రామ సచివాలయ శకటాలకు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయబహుమతులు

**విజయవాడ,ఆగస్టు15,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ స్థానిక ఇందిరాగాంధీ నగర పాలక సంస్థ క్రీడా మైదానంలో 76వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రదర్శించిన అలంకృత శకటాలు ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి,స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ఇవి కొత్త శోభను తీసుకుని వచ్చాయి. విద్యావ్యవస్థలో మార్పులు తదితరంశాలపైన,,నాడు,నేడు,వైద్యరంగంలో సంస్కరణలు,నూతన విద్యావిధానం,గ్రామ,వార్డు సచివాలయం,మనబడి.నాడు,నేడు, గ్రహనిర్మాణం తదితరంశాలు కీలకంగా శకటాల ప్రదర్శన జరిగింది,నవరత్నాల పరిధిలో సంక్షేమ పథకాలు ఎలా పొందాలి వివరించారు.పారి శ్రామిక అభివృద్ధి, జగనన్నకాలనీలు,పేదలకు ఇళ్ళస్థలాలు, ఇళ్ళ నిర్మాణం తదితరం పథకాలను శకటాలు చక్కగా విశదీకరించాయి, రాష్ట్ర ప్రభుత్వం గత మూడు సంవత్సరాలుగా చేపట్టిన ప్రగతిని,వివిధ సంక్షేమ కార్యక్రమాలను కళ్ళకు కట్టినట్లుగా వివరించేందుకు మొత్తం 13 శకటాలను ఈ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ప్రదర్శించబడ్డాయి కమీషనరు టి.విజయకుమార్‌రెడ్డి, జాయింట్ డైరెక్టరులు టి,కస్తూరిబాయ్, కిరణ్‌కుమార్ వారి సిబ్బంది పర్యవేక్షించారు,ఈ శకటాలను స్వాతంత్ర్య దినోత్సవ



ప్రథమ బహుమతి గెలుచుకున్న విద్యాశాఖ శకటం

వేడుకల్లో పాల్గొన్న ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి గమనించి,ఆయా శాఖల వారిని అభినందించారు.ఈ శకటాల్లో విద్యా.వైద్యం,. గ్రామ సచివాలయాల ప్రతిబించే రీతిలో ప్రదర్శించిన శకటాలు వరుసగా ప్రథమ,ద్వితీయ.,తృతీయ బహుతులను గెలుచుకున్నాయి.వారికి సీఎం జగన్ అవార్డులను అందించారు.మైదానంలో కవాతు చేసిన వివిధ పోలీసుల దళాలకు,ఉత్తమ పోలీసు అధికారులకు,ఆయా శాఖల వారికి సీఎం జగన్ అవార్డులు.పతకాలు అందచేసారు.

# టిటిడి ఉద్యోగులందరికీ ఇంటి స్థలాలు

## - సెప్టెంబర్ 18న సిఎం ఇంటి స్థలాల పంపిణీ

## - వడమాలపేట ప్రాంతంలో 310 ఎకరాల పరిశీలనలో టిటిడి ఛైర్మన్ భూమన

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానంలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులందరికీ ఇంటిస్థలాలు ఇచ్చే బాధ్యత తాను తీసుకుంటానని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉద్యోగులు అంతర్గత ఇబ్బందులు విడనాడి ఏకంగా తమకు సహకరించాలని కోరారు. ఇక్కడ ఉద్యోగులకు ఇంటిపట్టాలు సెప్టెంబర్ 18వతేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పంపిణీ చేస్తారన్నారు. అవసరమైతే మరో వంద ఎకరాలు అయినా ప్రభుత్వం నుండి సేకరించి అందరికీ ఇంటిస్థలాలు ఇప్పిస్తామన్నారు. మంగళవారం టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, జెఇఒలు సదాభార్గవి, వీరబ్రహ్మం, ఉద్యోగసంఘాల నాయకులు చీర్లకిరణ్, రవికుమార్, రామచంద్రయాదవ్, నాగార్జున,గోల్కొండ వెంకటేశులు, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇలు జగదీశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, వెంకటేశ్వర్లుతో కలసి వడమాలపేటమండలం పాదిరేడు వద్ద స్థలాలను పరిశీలించారు. ఈ స్థలాన్ని ఉద్యోగులకు 35కి 55 అడుగుల ఇంటిస్థలాలు కేటాయిస్తామని తెలిపారు. దాదాపు 7వేలమంది ఉద్యోగులకు ఇంటిస్థలాలు రావడంతో పెద్ద టౌన్‌షిప్ తయారవుతుందన్నారు. చెన్నై జాతీయరహదారి పక్కనే ఈ స్థలం ఉండటంతో మంచి ధరపలుకుతుందన్నారు. సెప్టెంబర్



18వతేదీ లోపు ఈ స్థలాన్ని ప్లాట్లుగా విభజించి కచ్చారోడ్లు వేసి తుడ అనుమతి కూడా తీసుకునే ప్రయత్నం చేస్తామని తెలిపారు. ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి పట్టుదల,కృషితోనే ఉద్యోగులకు ఇంటి స్థలాలు వస్తున్నాయని ఆయన చెప్పారు. ముఖ్యమంత్రి, తాను ఉద్యోగులతో స్నేహపూర్వక సంబంధాలు కోరుకునే వారమని కరుణాకర్‌రెడ్డి తెలిపారు.

# చిరుతలు, ఎలుగుబంట్ల సంచారంతో నడకమార్గం భక్తుల్లో వీడని భయం

## - 500 ట్రాఫ్ సిసికెమెరాలు, నిరంతర నిఘాతో మరింత భరోసా! - కంచే రక్షణ కవచమంటున్న నిపుణులు

**తిరుమల,ఆగస్టు 15ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకు ఉన్న రెండు కాలినడక మార్గాల్లో ఇప్పుడు చిరుతలు, ఎలుగుబంట్లు సంచారంతో భక్తుల్లో భయాందోళన మొదలైంది. ఏకంగా శేషాచలం అటవీప్రాంతంలోనే కాలినడక మార్గాలతోబాటు ఘాట్‌రోడ్లపై కూడా చిరుతలు సమయం, సందర్భం లేకుండా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎలా వచ్చి దాడిచేస్తాయనే భయం నెలకొంది. తాజాగా జూన్ 22న అలిపిరి కాలినడక మార్గంలో ఏడవమైలు వద్ద నాలుగేళ్ళ కౌశిక్ బాలుడిపై దాడిచేసి తీవ్రంగా గాయపరచడం, ఈనెల 11వతేదీ శుక్రవారం రాత్రి నెల్లూరుజిల్లా కోవూరుకు చెందిన ఆరేళ్ళ లక్షిత పాపను చిరుత దాడిచేసి తలభాగం పూర్తిగా తినేసిన దారుణఘటన జరిగిపోయింది. ఈ రెండు ఘటనలేగాక తరచూ చిరుతలు పలుచోట్ల దాడిచేసిన పాత ఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో శేషాచలంలో కాలినడక మార్గంలో ,ఘాట్‌రోడ్లపై టిటిడి భక్తుల భద్రత లక్ష్యంగా కొన్ని చర్యలు తీసుకుంది. శేషాచలంఅటవీప్రాంతంలో ఉన్న అలిపిరి నుంచి గాలిగోపురం, లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మోకాళ్ళపర్వతం వరకు, శ్రీవారిమెట్టుమార్గంలో పూర్తిగా చిరుతలు, ఎలుగుబంట్లు విచ్చలవిడిగా దారితప్పి నడకమార్గంలోకి వచ్చేస్తున్నాయి. ఆదివారం రాత్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయం సమీపంలో ఓ చిరుతను బంధించిన అటవీశాఖ అధికారులు ఇంకా మరో మూడు చిరుతలు సంచరిస్తున్నట్లు సిసి కెమెరాల ట్రాఫ్‌ద్వారా కనుగొన్నారు. అలాగే ఎలుగుబంట్లు కూడా ఉన్నట్లు గుర్తించారు. వీటిని భక్తుల దరిచేరకుండా గట్టి చర్యలు తీసుకునే దిశగా టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అటవీశాఖ వ్యూహాన్ని రూపొందించారు. ఆ దిశగా యాక్షన్‌ప్లాన్ అమలుచేస్తున్నారు. నడకదారుల్లో భక్తులకు ఊతకర్రలు ఇవ్వాలని, ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు 12ఏళ్ళ పిల్లలను అనుమతించాలని, రాత్రి 10గంటల వరకు భక్తులను గుంపుగా కొండకు పంపేలా భద్రత సిబ్బందిని నియమించారు. 500 వరకు సిసికెమెరాలు ఏర్పాటుచేసి ట్రాఫ్ చేయాలని, అటవీసిబ్బందిని అదనంగా నియమించుకునేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయినా నడకమార్గాల్లో ఇనుపకంచే భక్తులకు రక్షణ కవచమని నిపుణులు సూచిస్తున్నారు. తిరుమల శేషాచలంఅటవీప్రాంతాన్ని ఆనుకునే అలిపిరి, శ్రీవారిమెట్టు నడకమార్గాలు ఉన్నాయి. ఒక మొదటి,రెండవ ఘాట్‌రోడ్లు చాలావరకు అటవీప్రాంతంలోనే ముడిపడిఉన్నాయి. ఈ నేపథ్యంలో తరచూ ఘాట్‌రోడ్లపై వెళ్ళే ద్విచక్రవాహనదారులను వెంబడించి దాడిచేసి గాయపరిచిన ఘటనలు ఉన్నాయి. దాదాపు 200పైగా చిరుతపులులు ఉన్నట్లు వాటి పాదాల అడుగుల ద్వారా అటవీశాఖ గణనచేసింది. ఏడాదికేడాది చిరుతల సంఖ్య పెరుగుతోంది. మనుషులు గుంపుగా ఉంటే ప్రమాదం లేదని టిటిడి అధికారుల, అటవీశాఖ వర్గాల సమాచారం. అవసరమైతేనడకమార్గాల్లో డ్రోన్లు కూడా వినియోగించేందుకు ,వైల్డ్‌లైఫ్ అవుట్‌పోస్టులు 24/7గంటలు ఏర్పాటుచేసి అనిమల్ ట్రాకర్స్, వైద్యులను అందుబాటులో ఉంచుతున్నారు.

# పేదరిక నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం

## రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

**వికారాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో మువ్వన్నెల జెండా వాడ వాడలా రెప రెపలాడింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల ముందు, పలు రాజకీయ పార్టీ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రభుత్వ, ప్రైవేటు విద్యా సంస్థల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. వికారాబాద్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయ సముదాయం అవరణలో నిర్వహించిన 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్యతిథిగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బి.వినోద్‌కుమార్ హాజరై జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం బాగుంటుందనే ఉద్దేశంతో రైతు బంధు, రైతు బీమా, వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ అందించి రైతు బాంధవుడుగా సీఎం కేసీఆర్ పేరుగడించారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుబంధు పథకం ద్వారా పెట్టుబడి సహాయం కింద ఎకరానికి పదివేల రూపాయల చొప్పున వానకాలం, యాసంగి పంటలకు వికారాబాద్ జిల్లాలో రూ.8.82 కోట్లు నేరుగా రైతుల బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుందన్నారు.

దళిత బంధు ద్వారా జిల్లాలో 358 మంది లబ్ధిదారులకు 10 లక్షల రూపాయల ఆర్థిక ఆర్థిక సహాయం చొప్పున అందించదాంతో పాటు అ ఎకోని సంఘటనలు జరిగినప్పుడు అండగా నిలిచేందుకు రక్షణ నిధిని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో పలు శాఖలు అమలు చేసిన పథకాలు, అభివృద్ధి పనులను ముఖ్యతిథి సభికులకు తన ఉపన్యాసము ద్వారా వినిపించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించారు.

# అవినీతి, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలి

## సినీహీరో నందమూరి బాలకృష్ణ

**హైదరాబాద్, ఆగస్టు 15, ప్రభాతవార్త:** దేశంలో నెలకొన్న పలుజాడ్యాలైన అవినీతి, యువతలో పెరుగుతన్న అలసత్వం, మాదకద్రవ్యాల వినియోగంపై పోరాడాలని సినీహీరో బసవతారకం ఆసుపత్రి చైర్మన్ నందమూరి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈమేరకు 77వ స్వాతంత్ర్య దినోత్సం పురస్కరించుకుని మంగళవారం బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రిలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి హాజరై జాతీయ జెండా ఎగురవేశారు. ఈసందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ భారత దేశసాంస్కతిక వారసత్వాన్ని కాపాడుకోవాలని ఎందరో మహానుభావులు, విప్లవకారులు స్వాతంత్ర్య దినోత్సవంలో పాల్గొన్నారని వారు చేసిన త్యాగాల ఫలితంగా భారతదేశానికి స్వేఛ్చావాయువులు లభించాయన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తొలిరోజుల్లో తిండి గింజలకు ఇబ్బంది పడే రోజు నుంచి నేడు చంద్రునిపై స్వయంగా కాలూనే స్థాయికి భారతదేశం ఎదిగిందన్నారు. దేశానికి ఎందరో మహనీయులు సేవలు అందించారని వారిలో ఒకరైన తనతండ్రి నందమూరి తారకరామారావు స్థాపించిన ఈసంస్థ 23ఏళ్లుగా ఎందరో పేద కాన్సర్ రోగులకు నిరంతరాయంగా సేవలు అందిస్తుందన్నారు. భవిష్యత్‌లో ఈపంథా కొనసాగడానికి తనవంతు కృషిచేస్తానని అన్నారు. అనంతరం క్యాన్సర్‌పై పోరాడుతున్న చిన్నారులు, వైద్యులతో కలిసి మూడురంగులల్లో ఉన్న బెలున్లను గాలిలో ఎగురవేశారు. తర్వాత కార్యక్రమానికి హాజరైన చిన్నారులకు, పేషెంట్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈకార్యక్రమంలో సిఈఓ డా.ఆర్.వి ప్రభాకర్, డా.టిఎస్ రావు ,మెడికల్ డైరెక్టర్ డాకల్పానా రఘునాథ్‌లతోపాటు వైద్యులు,వైద్యేతర సిబ్బంది పాల్గొన్నారు.



చిన్నారులకు మిఠాయిలు పంచుతున్న బాలకృష్ణ

# పల్లా రాజేశ్వర్‌రెడ్డితో గండ్రకోట భేటీ

**ములుగు, ఆగస్టు 15, ప్రభాతవార్త :** 77వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు భూపాలపల్లి జిల్లాకు ముఖ్య అతిధిగా వచ్చిన రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షులు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిని, జయశంకర్ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డిని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ములుగు జిల్లా బిఆర్ఎస్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్ ఆధ్వర్యంలో బిఆర్ ఎస్ నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మా నించి, స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ము లుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గండ్రకోట సుధీర్ యాదవ్, ఎంపీటీసీ జాన్నారపు శ్రీను, ములుగు మండల ఉపాధ్యక్షులు, ఆత్మ డైరెక్టర్ కవ్వంపల్లి బాబు, సర్పంచులు పాపా, తిరుపతి, రూప్ సింగ్, నాయకులు అమరేందర్, పసుల కార్తీక్, ముబీన్, పూర్ణ, అజిత్ తదితరులు పాల్గొన్నారు.

### మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో..

ఎర్రమంజిల్‌లోని మిషన్ భగీరథ ప్రధాన కార్యాలయంలో జాతీయ పతకాన్ని మిషన్ భగీరథ ఈఎన్‌సి కృపాకర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ అభివృద్ధిలో మిషన్ భగీరథ, పంచాయతీరాజ్‌తో పాటు ఇతర విభాగాల ఇంజనీర్ల పాత్ర మరిచిపోలేదన్నారు. ఈ సమావేశంలో ఈఎన్‌సి సంజీవరావు, ఇంజనీర్లు విజయప్రకాష్, లలిత, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఆసియా క్రీడలనుంచి తప్పుకున్న వినేశ్ ఫొగట్

**న్యూఢిల్లీ:** ఆసియా క్రీడలకు నేరుగా ప్రవేశం పొందిన స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగట్ ఆపోటీలనుంచి నిష్క్రమించింది. మోకాలి గాయం కారణంగా వచ్చే నెలలో జరిగే ఆసియా క్రీడల్లో తాను పాల్గొనలేనని తెలిపింది. ఈమేరకు మంగళవారం సోషల్‌మీడియా వేదికగా సుదీర్ఘ పోస్ట్ పెట్టింది. రెండురోజులక్రితం 13వన శిక్షణలో ఉండగా నా ఎడమ మోకాలికి గాయం అయిందని, వెంటనే వైద్యులను సంప్రదించానని, స్కానింగ్, ఇతరపరీక్షలుచేసాక సర్జరీ ఒక్కటే మార్గమని వైద్యులు సూచించారు. ఆగస్టు 17న ముంబయిలో సర్జరీచేయించుకుంటున్నట్లు తెలిపింది. 2018లో జకార్తాలోజరిగిన ఆసియా క్రీడల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించి స్వర్ణపతకం సాధించానని, ఈసారికూడా ఆపతకాన్ని దక్కించుకోవాలని కలలు కన్నాని కానీ దురదృష్టంకొద్దీ ఈ గాయం కారణంగా పోటీల్లో పాల్గొనే అవకాశం కోల్పోయినట్లు వినేశ్ ఆవేదన వ్యక్తంచేసింది. వెంటనే సంబంధిత అధికారులకు సైతం చెప్పానని, నాబదులుగా ఆసియా క్రీడలకు రిజర్వు ఆటగాళ్లను పంపేందుకు వీలుంటుందని, 2024లో జరిగే పారిస్ ఒలింపిక్స్‌కు సిద్ధం అవుతానని, మీ మద్దతే నాకు కొండంత బలం అని వినేశ్ పోస్టుపెట్టింది. ప్రముఖ రజ్లర్లు బజరంగ్‌పూనియా, వినేశ్ ఫొగట్‌లకు ట్రయల్స్‌నుంచి మినహాయింపునిచ్చి ఆసియా క్రీడల్లో నేరుగాప్రవేశం కల్పిస్తూ ఆడ్‌హాక్‌కమిటీ నిర్ణయించింది. రెజ్లర్లు అంతిమ్ పంగాల్, సుజీత్ కల్కాల్‌లు కోర్టుకు కూడా వెళ్లారు. వీరి పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు కొట్టివేసింది. ఇపుడు వినేశ్ పోటీలనుంచి వైదొలగడంపై ఆమెస్థానంలో అంతిమ్ పంగాల్ ఆసియా క్రీడలకు వెళ్లేమార్గం సులువయింది. అండర్ 20 ప్రపంచ ఛాంపియన్ అయిన పంగాల్ ఇప్పటికే ట్రయల్స్‌లో గెలిచి ఆసియా క్రీడలకు స్టాండ్బైగా ఎంపికయింది. సెప్టెంబరు 23నుంచి చైనాలోని హాంగ్‌ఝౌవేదికగా ఆసియా క్రీడలు జరగనున్నాయి.



# రాహుల్, అయ్యర్‌ల రీఎంట్రీ!

**న్యూఢిల్లీ:** ఆసియాకప్ మరో రెండువారాల్లో ప్రారంభం అవుతోంది. నెలన్నరరోజుల్లో ప్రపంచకప్ ప్రారంభం అవుతున్న తరుణంలో టీమిండియాకు గాయాలనుంచి రికవరీ అయిన ఆటగాళ్లువస్తున్నారు. కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు జట్టులోకి రీఎంట్రీ ఇస్తున్నారు. జాతీయ క్రికెట్ అకాడమీలో కోలుకుంటున్న వీరు మునపటి స్థాయికి వచ్చారని సమాచారం. ప్రస్తుతం నెట్స్‌లో బ్యాటింగ్ ప్రాక్టీస్‌చేస్తున్నారు. ఈవెంట్లు ప్రారంభం నాటికి వీరిద్దరు పూర్తిస్థాయి ఫిట్‌నెస్ సాధిస్తారని అంచనా. వరల్డ్‌కప్‌కు ముందు భారత జట్టుకు బ్యాటింగ్‌లో నాలుగోస్థానంలో సరైన ఆటగాడు లేకపోవడం ఇబ్బందిగా మారింది. ఆస్థానంలో శ్రేయస్ అయ్యర్ వస్తాడని అంతా భావించారు. కానీ గాయంతో దూరం కావడంతో క్రికెట్‌ఫాన్స్ నిరాశకు లోనయ్యారు. అలాగే కెఎల్ రాహుల్ లాంటి ప్లేయర్ తుదిజట్టులో ఉండాలి. వికెట్‌కీపర్ రిషబ్ పంత్ ఇప్పుడే మైదానంలోకి వచ్చే అవకాశంలేదు. అందువల్లనే రాహుల్‌పైనే టీమిండియా ఫోకస్ మొత్తం ఉంది. వీరిద్దరు కమ్‌బాక్ అవుతారని కోచ్ రాహుల్‌ద్రవిడ్ ఇప్పటికే సంకేతాలిచ్చాడు. సుదీర్ఘకాలంగా రెస్ట్‌లో ఉన్న జస్‌ప్రీత్‌బుమ్రా సైతంమరో మూడు రోజుల్లో ప్రారంభం అవుతున్న ఐర్లాండ్ సిరీస్‌తో రీ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రసిద్‌కృష్ణకూడా ఈ టూర్‌లో ఉంటాడు. అలాగే బిసిసిఐ డొమెస్టిక్, బిసిసిఐ వుమన్స్‌ఖాతాల డిపిలను కూడా మార్చడంతో వాటిటిక్‌లు కూడా మాయం అయ్యాయి.



# పంద్రాగస్టు వేడుకల్లో స్టార్‌క్రికెటర్లు

**ముంబయి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా క్రికెటర్లు కూడా ఈ వేడుకలు నిర్వహించారు. టీమిండియా మాజీ కెప్టెన్ ఎంఎస్‌ధోనీ రాంచీలోని తన ఫాంహౌస్‌లో జాతీయ జెండాను ఎగురవేసాడు. అలాగే మాజీ ఓపెనర్, ఎంపి గౌతమ్‌గంభీర్ కూడా జాతీయ జెండాను ఎగురవేసాడు. క్రికెట్‌గాడ్ అని పిలిచే సచిన్ టెండూల్కర్ సోషల్‌మీడియాలో అందరికీ శుభాకాంక్షలు తెలిపాడు. ఐలవ్‌మై ఇండియా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నాతోటి భారతీయులందరికీ శుభాకాంక్షలు అని ట్వీట్‌చేసాడు. టీమిండియా కెప్టెన్ రోహిత్‌శర్మకూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసాడు. త్రివర్ణ పతాకాన్ని మాటల్లో వర్ణించలేమని, అందరికీ హ్యాపి ఇండిపెండెన్స్‌డే అని పోస్టుపెట్టాడు. విరాట్‌కోహ్లి తన ఇన్‌స్టాలో జాతీయ పతాకం ఎగురవేసే విడియోషేర్‌చేసాడు. ప్రేమంటే నాకు తెలియదు. కానీ నీపై ఉన్న ప్రేమ మరెవరిపైనా లేదు జైహింద్ అని క్యాప్షన్ జతచేసాడు. మహిళా కెప్టెన్ మిథాలిరాజ్ కూడా ఎక్స్‌లో పోస్టుపెట్టింది. భారతీయులుగా ఉండటంలో ఉండే అనందాన్ని ఇపుడు వేడుకచేసుకుంటున్నామని, మన త్రివర్ణపతాకం ఎప్పుడూ ఉన్నతంగా ఎగురుతూనే ఉండాలని ఆశిస్తూ జైహింద్ అని పోస్టుపెట్టింది. ఝులన్‌గోస్వామి ఇతరులు కూడా పంద్రాగస్టు శుభాకాంక్షలు ట్వీట్‌చేసారు.

# టెస్ట్‌క్రికెట్‌కు హసరంగ గుడ్‌బై



**బెంగళూరు:** ఆర్సీబీ స్టార్‌క్రికెటర్ వనిందు హసరంగా టెస్ట్‌క్రికెట్‌కు వీడ్కోలు చెప్పాడు. స్టార్‌క్రికెటర్లు వర్క్‌లోడ్ తగ్గింపుపై ఫోకస్‌పెడుతూ ఏదో ఒక ఫార్మాట్ క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నారు. అలాగే ఇపుడు హసరంగా కూడా టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నాడు. టి20ల్లో ప్రపంచ మూడో బెస్ట్ స్పిన్నర్‌గా ఉన్న హసరంగా ఇకపై వైట్‌బాల్ క్రికెట్‌పై పూర్తిగా ఫోకస్ పెడతానని చెప్పాడు. అందుకోసమే టెస్ట్‌క్రికెట్‌కు గుడ్‌బై చెపుతున్నానన్నాడు. ఇదేవిషయమై హసరంగా బోర్డుకు లేఖను కూడా రాసాడు. అలాగే హసరంగా రిటైర్మెంట్‌ను కూడా తాము ఆమోదించినట్లు శ్రీలంక క్రికెట్‌బోర్డు ప్రకటించింది. హసరంగా టెస్టుకెరీర్ ఇక ముగిసినట్లేనని ఫ్యాన్స్ చెపుతున్నారు. శ్రీలంకబోర్డు సిఇఒ యమాస్లే డిసిల్వా మాట్లాడుతూ ఆతని రిటైర్మెంట్‌నిర్ణయాన్ని స్వీకరిస్తున్నామని, టీమ్ వైట్‌బాల్ ప్రోగామ్‌లో కీలక క్రికెటర్‌గా ఉంటాడనే భావిస్తున్నట్లు చెప్పాడు. 2020లో దక్షిణాఫ్రికాపై టెస్టు అరంగేట్రంచేసిన ఆతడు కెరీర్‌లోమొత్తం నాలుగు మ్యాచ్‌లే ఆడాడు. చివరిగా 2021లో బంగ్లాదేశ్‌తో తన చివరి టెస్టుమ్యాచ్ ఆడాడు. ఐపిఎల్‌లో హసరంగ ఆర్సీబీకి ప్రాతినిధ్యం వహిస్తున్నాడు.

# బిసిసిఐ 'ఎక్స్'ఖాతాకు గోల్డెన్‌టిక్ మాయం



**న్యూఢిల్లీ:** పంద్రాగస్టు సందర్భంగా సోషల్‌మీడియా ప్రొఫైల్‌పిక్ మార్చాలని ప్రధానిమోడీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈపిలుపుతో బిసిసిఐ కూడా అధికారిక ట్విట్టర్‌ఖాతా డిపిని మార్చింది. హర్‌ఘర్ తిరంగాలో భాగంగా బిసిసిఐ లోగో స్థానంలో భారత జెండాను ఉంచింది. ట్విట్టర్ అధికారిక గుర్తింపు ఖాతాలకు గోల్డెన్ టిక్, బ్లూటిక్‌లు ఇస్తుంది. డిపిని మార్చేవరకూ బిసిసిఐకి గోల్డెన్ టిక్ ఉండేది. డిపి మార్చాక అధికారిక గుర్తింపు అయిన గోల్డెన్‌టిక్ కోల్పోయింది. ఖాతా వెరిఫికేషన్‌కురాలేదు. దీనితో బిసిసిఐ పరంగా ఫ్యాన్స్ కలత చెందారు. ఈ ట్విట్టర్ ఖాతా అధికారికమా, లేక బోగస్ ఖాతానా అని సందేహాల్లో ఉన్నారు. ఎలాన్‌మస్క్ కొనుగోలు తర్వాత ట్విట్టర్‌లో అనేక మార్పులుజరిగాయి. ట్విట్టర్‌ను ఇటీవలే ఎక్స్‌గా మార్చారు. కొత్తపాలసీ ప్రకారం మొత్తం వసూలుచేయడం సహా అధికారిక సర్టిఫైడ్‌కంపెనీలకుగోల్డెన్ టిక్‌లు ఇస్తున్నారు. అందుకే బిసిసిఐకి గోల్డెన్ టిక్‌వచ్చింది. డిపి మార్చడంతో ఈ మార్పులు అమలుకురాలేదు. అందుకే బిసిసిఐ బ్లూటిక్ కోల్పోయిందని తెలుస్తోంది. ప్రొఫైల్ ఫోటోలు మార్చితే బ్లూ, గోల్డెన్‌టిక్‌లు కనిపించకుండాపోతాయి.

# వరల్డ్‌కప్ టోర్నీకి టికెట్ల రిజిస్ట్రేషన్ షురూ



**న్యూఢిల్లీ:** వన్డే వరల్డ్‌కప్‌కు రోజులు సమీపించాయి. ఈ మెగా టోర్నీ టికెట్ల అమ్మకంపై బిసిసిఐ ఫోకస్ పెట్టింది. వరల్డ్‌కప్ టికెట్లు కావాలనుకునేవారు తమ వెబ్‌సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ప్రకటించింది. ఈ ప్రక్రియ మంగళవారం మధ్యాహ్నం 3.30నుంచి ప్రారంభం అయినట్లు తెలిపింది. అక్టోబరు ఐదునుంచి నవంబరు 19వరకూ భారత్ వేదికగా వన్డే వరల్డ్‌కప్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈమ్యాచ్‌లు జరిగే వేదికలను బిసిసిఐ ఇటీవలే పరిశీలనచేసింది. ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని భావించిన తర్వాతనే టికెట్లు విక్రయిస్తామని బిసిసిఐ ఇప్పటికే ప్రకటించింది. క్రికెట్‌వరల్డ్‌కప్ డాట్‌కామ్‌లో రిజిస్టరుచేసుకోవాలి. వారికి మాత్రమే ఈనెల 25నుంచి టికెట్లు కొనుగోలుకు వీలుంటుంది. ఈనెల 25,30, 31తోపాటు సెప్టెంబరు 1,2,3 తేదీల్లో టిక్కెట్లు బుక్‌చేసుకునే అవకాశంఉంటుంది. ఐసిసిలోని మూడు సభ్యదేశ బోర్డులు వరల్డ్‌కప్ షెడ్యూలులో మార్పులుకావాలని కోరాయని బిసిసిఐ సెక్రటరీ జైషా వెల్లడించారు. ఈక్రమంలోనే కొన్ని మార్పులు కూడా జరిగాయి. భారత్ పాక్‌మ్యాచ్ ఒకరోజు ముందుగానే అంటే అక్టోబరు 14న ఈమ్యాచ్ జరుగుతుంది.

# ద్రవ్యోల్బణంపై ప్రధాని హామీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** 77వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతిని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ ప్రపంచం అధిక ద్రవ్యోల్బణంతో సతమతమవుతోందని అన్నారు. ఈక్రమంలో భారత దేశం వస్తువులను దిగుమతి చేసుకుంటే అది ద్రవ్యోల్బణాన్ని కూడా దిగుమతి చేసుకుంటుందని అన్నారు. కరోనా మహమ్మారి తర్వాత ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు అనేక కారణాలతో అతలాకుతలం అయ్యాయి. ఆ ప్రభావం నుంచి అవి ఇప్పటి వరకు పూర్తిగా కోలుకోలేదు. యుద్ధం మరో సమస్యను సృష్టించింది. అధికస్థాయిలో ద్రవ్యోల్బణం ప్రజలను పట్టి పీడిస్తోందని ప్రధాని పేర్కొన్నారు. ఈ క్రమంలో ద్రవ్యోల్బణాన్ని అదుపుచేసేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలోనే కొంత మేర విజయం సాధించినట్లు వెల్లడించారు. ఈ క్రమంలో మన ప్రజలపై ధరల పెరుగుదల భారాన్ని తగ్గించడానికి తాము మరిన్ని చర్యలు తీసుకోవాలని, కచ్చితంగా చర్యలు తీసుకుంటామని ప్రధాని హామీ ఇచ్చారు. దీని కోసం తన ప్రయత్నాలు కొనసాగుతాయని మాటిచ్చారు. తాజాగా జులై నెలలో దేశీయ రిటైల్ ద్రవ్యోల్బణం 7.44 శాతానికి పెరిగిన ఒక్క రోజు తర్వాత ప్రధాని మోడీ ప్రసంగం వచ్చింది. ప్రధానంగా టమాటా, కూరగాయల ధరలు దీనికి కారణంగా నిలిచాయి. దీంతో ఆర్‌బిఐ నిర్దేశించిన 6 శాతం కంటే ఎక్కువకు రిటైల్ ద్రవ్యోల్బణం చేరుకుంది. ఆర్‌బిఐ రిటైల్ ద్రవ్యోల్బణాన్ని 2 నుంచి 6 శాతం పరిధిలో ఉంచేందుకు లక్ష్యాన్ని కలిగి ఉంది. 2022-23 ఆర్థిక సంవత్సరంలో చాలా నెలల్లో గరిష్ఠ పరిమితి కంటే ఎక్కువగానే ద్రవ్యోల్బణం కొనసాగుతోంది. ఈ ఆర్థిక సంవత్సరం జూన్ వరకు ద్రవ్యోల్బణం సెంట్రల్ బ్యాంకు కంఫర్ట్ జోన్‌లో ఉంది. గతవారం ద్రవ్యపరపతి సమావేశంలో మాట్లాడిన రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ శక్తికాంత దాస్ సమీప కాలంలో ప్రధాన ద్రవ్యోల్బణం గణనీయంగా పెరుగుతుందని హెచ్చరించారు. ఈ క్రమంలో రెండవ త్రైమాసిక ద్రవ్యోల్బణం అంచనాను 6.2శాతానికి సవరించారు.




# 2047 నాటికి రూ.15లక్షలకు తలసరి ఆదాయం

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** శత స్వాతంత్ర్య దినోత్సవం నిర్వహించుకునే నాటికి దేశంలో తలసరి ఆదాయం గణనీయంగా పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ పేర్కొంది. 247 నాటికి తలసరి ఆదాయం ఇప్పుడున్న రూ.2 లక్షల నుంచి రూ.14.9 లక్షలకు పెరగనుందని పేర్కొంది. అంటే దాదాపు ఏడున్నర రెట్లు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు పేర్కొన్నారు. అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ నుంచి 2047 నాటికి అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. తాజాగా స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలోనూ ఈ అంశాన్ని ప్రధాని మోడీ ప్రస్తావించారు. 2047 లక్ష్యాలు చేరుకోవాలంటే వచ్చే ఐదేళ్లాయ చాలా కీలకమని మోడీ అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందిన దేశమనేది స్వప్నవం కాకూడదని, 140 కోట్ల పౌరుల ప్రతిజ్ఞ కావాలని ఆకాంక్షించారు. ఈ నేపథ్యంలో ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక, తలసరి ఆదాయంతో పాటు మరికొన్నిన్ర గణాంకాలను తన నివేదికలో బయటపెట్టింది. 2021-22లో పన్ను చెల్లింపుదారుల సగటు ఆదాయం రూ.13 లక్షలుగా ఉండగా, 2047 నాటికి ఆ మొత్తం 49.9 లక్షలకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ ఆర్థికవేత్తలు తెలిపారు. తక్కువ ఆదాయ వర్గాలు కాస్త అధికాదాయ వర్గాలుగా మారనున్నారని పేర్కొన్నారు. పన్ను చెల్లింపుదారుల సంఖ్య కూడా ప్రస్తుతం ఉన్న ఎనిమిదిన్నర కోట్ల నుంచి 48.2 కోట్లకు పెరగనుందని ఎస్‌బిఐ రీసెర్చ్ నివేదిక తెలిపింది. పన్ను పరిధిలోకి వచ్చే శ్రామిక శక్తి 2022-23లో 22.4 శాతం కాగా, 2047 నాటికి 85.3శాతానికి పెరగనుందని అంచనావేసింది. జీరోట్యాక్స్ రిటర్నులు దాఖలు చేసే వారి సంఖ్య మరో 25శాతం మేర తగ్గనుందని అంచనా కట్టింది.



# ప్రధాని నోట 6జి ప్రస్తావన..

**న్యూఢిల్లీ, ఆగస్టు 15:** స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధాని మోడీ ఎర్రకోటపై త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి జాతినుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా 6జి సాంకేతికత గురించి తన ప్రసంగంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ అభివృద్ధి చెందుతోందని, అంతర్జాతీయంగా ఎక్కడా లేని విధంగా తక్కువ ధరకే మొబైల్ డేటా ప్లాన్లను అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం దేశంలో 5జి సాంకేతికత అందుబాటులో ఉందని, త్వరలోనే 6జి సాంకేతికతను ప్రనజలకు పరిచయం చేసేందుకు భారత్ వడివడిగా అడుగులు వేస్తోందన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 6జి టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో 6జి గురించి మరోసారి చర్చ మొదలైంది. 5జి నెట్‌వర్క్‌కు అడ్వాన్స్‌డ్ వెర్షనే 6జి. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 5జి సేవలు 700 జిల్లాల్లో అందుబాటులో ఉన్నాయి. త్వరలో దేశవ్యాప్తంగా మారుమూల ప్రాంతాలకు కూడా 5జి సేవలు విస్తరించనున్నట్లు టెలికాం నెట్‌వర్క్ సంస్థలు చెబుతున్నాయి. ఇక 6జి నెట్‌వర్క్ 5జి కంటే వెయ్యి రెట్ల వేగంతో పనిచేస్తుంది. టెలికం విభాగం విడుదల చేసిన 6జి డాక్యుమెంట్ ప్రకారం, 5జి నెట్‌వర్క్ సెకనుకు 10 గిగాబైట్స్ వేగంతో పనిచేస్తే 6జి సెకనుకు ఒక టెరాబైట్ వేగంతో పనిచేస్తుంది. ఫ్రీక్వెన్సీ బ్యాండ్ల పరంగా 5జి ఆపరేటర్లు 24 గిగాహెడ్జ్ నుంచి 66 గిగాహెడ్జ్ స్పెక్ట్రమ్ వేవ్‌లను ఉపయోగిస్తుంటారు. దీని వల్ల డేటా బదలీ వేగంగా జరుగుతుంది. 6జిలో మాత్రం స్పెక్ట్రమ్ వేవ్‌లు 30 గిగా హెడ్జ్‌ల నుంచి 300 గిగాహెడ్జ్‌లను దాటి టెరాహెడ్జ్‌ల వరకు ఉపయోగించవచ్చు. ప్రస్తుతం సెల్ఫ్ డ్రైవింగ్ కార్లు, స్మార్ట్ సిటీలు, రిమోట్ హెల్త్‌కేర్ వంటి సేవల్లో 5జి నెట్‌వర్క్ కీలకం కానుంది. 6జి ద్వారా ఈ సేవలు మరింత ఆధునిక సాంకేతికతతో వినియోగదారులకు అందుబాటులోకి వస్తాయని సాంకేతిక రంగ నిపుణులు చెబుతున్నారు. ఉదాహరణకు 6జి నెట్‌వర్క్ ద్వారా హెచ్‌డి క్వాలిటీ కలిగిన 100 సినిమాలను ఒక నిమిషంలో డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అంతేకాకుండా కారులో లేదా విమానంలో ప్రయాణిస్తూ, ఫోన్ ద్వారా వేర్వేరు సాంకేతికతలను ఉపయోగించుకునే వెసులుబాటు ఉంటుంది. దీని వల్ల ఎంత దూరంలో ఉన్న డివైజ్‌లనైనా ఫోన్‌తో కంట్రోల్ చేయడంతోపాటు, ఒకేసారి అధిక సంఖ్యలో వేర్వేరు గ్యాడ్జెట్‌లతో అనుసంధానం కావచ్చు. 6జి నెట్‌వర్క్ వాస్తవిక ప్రపంచానికి, డిజిటల్ వరల్డ్‌కు మధ్య ఉన్న దూరాన్ని చెరిపేస్తుందని టెక్ నిపుణులు చెబుతున్నారు.




# కృత్రిమ మేధతో ప్రత్యర్థులపై ఫోకస్

**ముంబై, ఆగస్టు 15:** దేశంలోని ప్రముఖ వ్యాపారవేత్తగా ఉన్న ముఖేష్ అంబానీ రిలయన్స్ గ్రూప్ కంపెనీల పగ్గాలు పిల్లలకు అప్పగించిన విషయం విదితమే. అప్పటి నుంచి వ్యాపారాలు మెరుపు వేగంతో విస్తరిస్తూ ప్రత్యర్థులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం విదితమే. ప్రధానంగా ఇషా అంబానీ ఫుల్ స్పీడ్‌లో బిజినెస్ గ్రో చేస్తున్నారు. కొన్ని సంవత్సరాల కొందట ముఖేష్ అంబానీ, ఇషా అంబానీ అజోర్టే అనే సొంత ప్రీమియం దుస్తుల బ్రాండ్‌ను ప్రారంభించారు. తాజాగా గురుగావ్‌లో తమ మొదటి రిటైల్ స్టోర్ ప్రారంభించారు. ఇది హెచ్‌అండ్‌ఎం, జరా, ఫరేవర్21 వంటి దుస్తులు, ఫాస్ట్ ఫ్యాషన్ బ్రాండ్‌లకు గట్టిపోటీని ఇస్తుంది. అయితే రిలయన్స్ ట్రెండ్స్‌కు చెందిన అజోర్టపైన పేర్కొన్న బ్రాండ్లకు భిన్నంగా ఉంటుంది. అయితే తమ కోట్ల విలువైన కంపెనీని ముందుకు నడిపించేందుకు ముఖేష్-ఇషాలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఫీచర్లను (ఏఐ) అజోర్టే గురుగావ్ స్టోర్‌లో అందుబాటులోకి తెచ్చారు. సాంప్రదాయ షాపింగ్ విధానానికి భిన్నంగా కస్టమర్లకు ప్రత్యేకమైన అనుభవాన్ని ఇది సృష్టించింది. అజోర్టే స్టోర్‌లో మొబైల్ చెక్ అవుట్ ఎంపిక, స్మార్ట్ ట్రయల్ రూమ్‌లు, సెల్ఫ్-చెకౌట్ కియోస్క్‌లు అందుబాటులో ఉన్నాయి. దీనికి తోడు స్టోర్‌లో ఫ్యాషన్ డిస్కవరీ స్టేషన్ వంటి అనేక టెక్-ఎనేబుల్ కూడా ఉంది. ఏఐ ఆధారంగా పనిచేసే ఇది మీ శరీర రకాన్ని బట్టి దుస్తులను కనుగొనడంలో సహాయపడుతుంది. అజోర్టే ప్రారంభం రిలయన్స్ రిటైల్ ఆదాయాన్ని మరింత పెంచింది. ఇది ప్రస్తుతం రూ.2.60 లక్షల కోట్లుగా ఉంది.

## వాణిజ్యం

# ప్రపంచానికి రష్యా సెంట్రల్ బ్యాంకు షాక్!

**కీవ్, ఆగస్టు 15:** ఇటీవల వరుసగా ప్రపంచంలోని అగ్రదేశాల సెంట్రల్ బ్యాంకులు వడ్డీరేట్ల విషయంలో సంచలన నిర్ణయాలు తీసుకుంటున్నాయి. తాజాగా రష్యా సెంట్రల్ బ్యాంకు కీలక వడ్డీరేట్లను అమాంతం పెంచేసింది. గతంలో 8.5శాతంగా ఉన్న వడ్డీరేట్లను మంగళవారం ఏకంగా 12 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించి పెద్ద ప్రకంపనను సృష్టించింది. అమెరికా ఫెడ్ దూకుడు తగ్గదంటూ ప్రకటించిన తర్వాత రేసులోకి చాలా దేశాలు ప్రవేశిస్తున్నాయి. అయితే రిస్క్ టూ ప్రైస్ స్టెబిలిటీ కోసమే తాము ఈ పెంపు నిర్ణయాన్ని తీసుకున్నామని రష్యా సెంట్రల్ బ్యాంకు వెల్లడించింది. ఈ క్రమంలో ఒక్కసారిగా కీలక వడ్డీరేట్లను 350 బేసిస్ పాయింట్లు పెంచడంపై ప్రపంచవ్యాప్తంగా ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది తప్పకుండా గ్లోబల్ మార్కెట్లను ప్రభావితం చేస్తుందని వారు అంటున్నారు. క్రెమ్లిన్ మందలింపు తర్వాత బ్యాంకు ఆఫ్ రష్యా అసాధారణ సమావేశాన్ని నిర్వహించింది. రష్యా కరెన్సీ రూబూల్ సోమవారం డాలర్‌తో పోలిస్తే మారకపు విలువ 100 దాటింది. ఈ క్రమంలో కరెన్సీ మరింతగా బలహీన పడకుండా ఆపేందుకు కఠినమైన ద్రవ్య విధాన చర్యలకు ఉపక్రమించి రేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. యుద్ధం వల్ల భారీగా సైనిక వ్యయాలు పెరగడం, రష్యా వాణిజ్య సమతుల్యతపై పాశ్చాత్య ఆంక్షల ప్రభావం, సోమవారం రూబుల్ మారకపు విలువ భారీగాపడిపోయిన నేపథ్యంలో ఈ అసాధారణ రేటు సమావేశం జరిగినట్లు వెల్లడైంది. దీనికి ముందు అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆర్థిక సలహాదారు మాగ్జిమ్ ఒరేష్కిన్ సెంట్రల్ బ్యాంకు బలహీనపడుతున్న రూబుల్‌పై దాని మృదువైన ద్రవ్య విధానాన్ని తప్పుబట్టారు. ఒరేష్కిన్ చెప్పిన కొన్ని గంటల తర్వాత డాలర్‌తో పోలిస్తే రూబుల్ 102 మార్కుకు చేరుకోవడంతో కఠిన చర్యలు వెలువడ్డాయి. చివరిసారిగా ఫిబ్రవరి 2022చివరలో అత్యవసర రేటు పెంపును రష్యా సెంట్రల్ బ్యాంకు చేపట్టింది. ప్రస్తుతం ఇండియా-రష్యాల మధ్యఉన్న స్నేహపూర్వక వాతావరణం కారణంగా రెండుదేశాలు రూపీ-రూబుల్ చెల్లింపు విధానాన్ని తమ వాణిజ్యంలో అవలంబిస్తున్నాయి. అయితే తాజా రేట్ల పెంపు ఈ చెల్లింపులను ప్రభావితంచేయవచ్చని, ఖర్చులను మరింతగా పెంచవచ్చని మార్కెట్ వర్గాల అంచనా.

# తగ్గిన వంట నూనె ధరలు

**ముంబై, ఆగస్టు 15:** దేశంలో వంట నూనె ధరలు తగ్గుతోన్నాయి. దిగుమతి పెరగడంతోనే ధరలు తగ్గినట్లు తెలుస్తోంది. అక్టోబర్‌తో ముగిసిన ప్రస్తుత చమురు సీజన్‌లోని మొదటి తొమ్మిది నెలల్లో భారతదేశ ఆహార చమురు దిగుమతులు 25.04 శాతం పెరిగాయి. సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఇఎ) నుంచి వచ్చిన డేటా ప్రకారం ప్రస్తుత సీజన్‌లో నవంబర్-జులై కాలంలో 121.22 లక్షల టన్నుల ఎడిబుల్ ఆయిల్ దిగుమతి అయింది. ప్రస్తుత చమురు సంవత్సరం మొదటి మూడు త్రైమాసికాలలో ఎడిబుల్ ఆయిల్స్ దిగుమతిని పరిశీలిస్తే. దిగుమతులు కనిపించడంతో ఆశ్చర్యం లేదని ఎస్ఇఎ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బివి మెహతా అన్నారు. 2022 జులై నెలలో నమోదైన 12.14 లక్షల టన్నుల దిగుమతులతో పోలిస్తే 46శాతం పెరిగినట్లు పేర్కొన్నారు. 2022-23లో తొలి తొమ్మిది నెలల సీజన్‌లో దిగుమతులు 23శాతం పెరిగి 122.54 లక్షల టన్నులుగా సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తెలిపింది. అయితే నూనెల్లో వంటకు వినియోగించేవే కాకుండా, వంటకు వినియోగించనవి కూడా ఉంటాయి. జులైలో వంట నూనెల దిగుమతులు 46శాతం పెరిగి 17.55 లక్షల టన్నులకు చేరాయి. గత యేడాది ఇదే నెలలో ఇవి 12.05 లక్షల టన్నుల మేర దిగుమతి అయినట్లు తెలుస్తోంది. దిగుమతి భారీగా పెరగడంతో ధరలు తగ్గాయి. ధరలు తగ్గడంతో డిమాండ్ కూడా పెరిగినట్లు సాల్వెంట్ ఎక్స్‌ట్రాక్టర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ప్రస్తుతం దేశంలో 45 రోజులకు సరిపడ వంట నూనె నిల్వలు ఉన్నట్లు వివరించింది. ఇండోనేషియా, మలేషియా ఉంచి భారత్‌కు భారీగా పామాయిల్ దిగుమతి అవుతోందని తెలిపింది. అర్జెంటీనా నుంచి సోయాబీన్ నూనె, రష్యా, ఉక్రెయిన్ నుంచి పొద్దుతిరుగుడు నూనె భారత్ ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No. 64861/96 , Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14